THE

# ANDHRA PRADFSH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Twenty third Day of the Eighth Session of the

Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 10th August, 1987.

The House met at Half-past Eight of the Clock

( Mr. Speaker in the Cha'r. )

### Oral Answers to Questions

### Commissionerate For Tenders And Contracts

191—

*7569-(A)-Q. – Sri P. Chandrasekhar :– Will the Minister for Major and Medium Irrigation be pleased to state ;

(a) whether there is any proposal to constitute Commissionerate of Tenders and Contracts; and

(b) if so, the f nctions thereof?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి ( పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి):-

(ఎ) అవునండి. రాష్ట్రస్థాయిలో టెండర్ల కమీషనరేటును ఏర్పాటు చేయడము ఉంది.

(బి) నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి రోడ్లు భవనాల, ప్రజారోగ్య పంచాయతీరాజ్ శాఖల టెండర్లను కమీషనరేటు నిర్వహిస్తుంది.

ఈ క్రింది కర్తవ్యాలను దీనికి అప్పగించడమయింది :-

(1) రూ. 30.00 లక్షలు, ఆ పైన విలువచేసే టెండర్లను పిలిచి వాటిని ఖరారు చేయడం.

(2) టెండరు కమిటీలు ఇపుడు పరిష్కరిస్తున్న అధికారంలో టెండర్లను ఖరారు చేయడం.

---

* An asterisk before the name indicates confirmation by the member

(8) సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించే నిమిత్తం ఇంజనీర్ల సంస్థ, బిల్డర్స్ అసోసియేషను మొదలయిన వృత్తిపరమయిన సంస్థలతో సన్నిహిత సంబంధం కలిగి వుండడం ద్వారా ప్రజాపనులు అమలు పరచడంలో సామర్థ్యాన్ని
8-30 a. m. పొదుపు చర్యలను మెరుగుపరచడానికి కార్యవిధానాన్ని తీర్చిదిద్దడం.

శ్రీ పి. చంద్రశేఖర్ :— 30 లక్షల రూపాయలకు మించిన విలువైన పనులకు సంబంధించి టెండర్లను ఖరారు చేయడానికి, టెండర్ల కమీషనరేట్‌ను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కమీషనరేట్ హైదరాబాదులో ఉంటుందా లేక ఎక్కడ 30 లక్షల రూపాయల విలువకు మించిన పనులు వుంటే అక్కడికి కమిషనరేట్ వెళ్లి టెండర్లు ఖరారుచేస్తారా? ఇకపోతే కొంత విలువమేరకు పనులను కాంట్రాక్టరుకు ఇవ్వడానికి సూపరింటెండింగ్ ఇంజనీర్సుకు, చీఫ్ ఇంజనీర్స్‌కు పవర్స్ వున్నాయి. అంతేకాకుండా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి- ఇట్లా వేరు వేరు డిపార్టుమెంట్స్‌కు వేరు వేరు ఇంజనీర్లు ఉన్నారు. కమిషనరేట్‌ను ఏర్పాటుచేస్తే వారికి, కమీషనరేట్‌కూ మధ్య ఏ విధమైన సమన్వయం ఉంటుంది? ఇకపోతే టెండర్స్ ఇచ్చాక కూడా రివైజ్డ్ ఎస్టిమేట్ వేస్తారు, అప్పుడు దానిపై నిర్ణయం క్రింది స్థాయిలో చేస్తారా లేక కమీషనరేట్ వాళ్ళు చేస్తారా — ఇవన్నీ క్లియర్‌గా చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— కమిషనరేట్ హైదరాబాద్‌లో ఉండడం జరుగుతుంది. అందులో ఇంజనీర్-ఇన్-చీఫ్ లేదా ఇరిగేషన్ డిపార్టుమెంట్ నుంచి చీఫ్ ఇంజనీరు ఉంటాడు ఆర్. అండ్ బి. నుంచి ఒక చీఫ్ ఇంజనీరు ఉంటాడు, చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్, పార్టు టైంగా ఒకరు ఉంటారు. అట్లాగే ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన టెండర్లు పరిశీలించడం జరుగుతుందో ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన చీఫ్ ఇంజనీరును స్పెషల్ ఇన్వయిటీగా ఈ మీటింగుకు పిలవడం జరుగుతుంది. దీనిలో చీఫ్ ఇంజనీర్స్ ఇద్దరు, ఒక సూపరింటెండెంటింగ్ ఇంజనీర్, ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, నలుగురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎనిమిది మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు- ఇక ఆఫీసు సూపరింటెండెంట్స్ ఇద్దరు, సీనియర్ అసిస్టెంట్స్ నలుగురు, టైపిస్టులు ఇద్దరు, స్టెనో టైపిస్టులు ముగ్గురు, అటెండర్స్ నలుగురు ఉంటారు. వీరంతా డైరెక్టుగా చీఫ్ సెక్రెటరీ క్రింద పనిచేయడం జరుగుతుంది. ఇక రివైజ్డ్ ఎస్టిమేట్స్ మొదలైనవి ఉంటాయని వారు చెప్పారు. ఎస్కలేషన్స్ లేకుండా చేయాలనే ఉద్దేశంతో టెండర్స్ కమీషనరేట్ ఏర్పాటుచేయడం జరిగింది. ఒక్కడే మెంబర్ ఉన్నట్లయితే లోపాలు జరుగుతాయనే ఉద్దేశంతో, కమిటీ ఉన్నట్లయితే వారియొక్క టెక్నికల్ ఎక్స్‌పీరియన్స్ తీసుకొని టెండర్స్‌ను సెటిల్ చేయడానికి వీలవుతుందనే ఉద్దేశంతో కమీషనరేట్‌ను ఏర్పాటుచేయడం జరిగింది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— కొందరు ఇంజనీర్స్ ఉంటారని మంత్రిగారు చెప్పారు. సమయానికి ఏ ఒక్క ఇంజనీర్ లేకపోయినా టెండర్స్ ఫైనలైజ్ చేస్తారా? ఎందుకంటే వివిధ శాఖల ఇంజనీర్లకు వారి వారి శాఖలకు సంబంధించిన పనులు ఉంటాయి. అందువల్ల వారు సపరేట్‌గా ఈ కమిషనరేట్‌లో పనిచేస్తారా

లేక టెండర్స్ ఫైనలైజ్ చేయవలసి వచ్చినప్పుడు ఫంక్షన్ చేస్తారా? ఇకపోతే టెండర్స్ సబ్మిషన్ లోకల్ ఆఫీసులలో చేయాలా లేక హైదరాబాదులో సబ్మిట్ చేయాలా అన్న వివరాలు చెప్పలేదు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఈ డిపార్టుమెంట్ డైరెక్టుగా చీఫ్ సెక్రటరీ క్రింద చేస్తుందని చెప్పాను, దాని కానిస్టిట్యూషన్ కూడా చెప్పాను. ఇక మూడు నెలల ముందు అడ్వాన్స్‌గా ఏ పనులైతే వస్తాయో వాటికి సంబంధించిన ఎస్టిమేట్స్, టెండర్ డాక్యుమెంట్స్—ఇవన్నీ క్రమబద్ధంగా వీరికి పంపించడం జరుగుతుంది. అది వచ్చిన తరువాత ఫలానా టైం షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమం చేయాలని నిర్ణయించడం జరుగుతుంది ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన పనులకు టెండర్స్ వస్తాయో ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన చీఫ్ ఇంజనీర్‌ను మాత్రం ఆ మీటింగ్‌కు పిలవడం జరుగుతుంది. కాని ఈ డిపార్టుమెంట్‌కు ఒక కానిస్టిట్యూషన్ ఉంది కాబట్టి ఈ డిపార్టుమెంట్ పనిచేస్తుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—మంత్రిగారి సమాధానం వల్ల నాకు అర్థమైంది ఏమిటంటే ఈ ప్రభుత్వంలో 30 లక్షల రూపాయల విలువకు మించిన ఏ పని చేపట్టినా లేక 30 లక్షల రూపాయలకు పైబడిన విలువగలిగిన ఏ వస్తువును ప్రభుత్వం ఎక్కడినుంచి కొనదలిచినా—దిస్ మస్ట్ గో టు దిస్ కమీషనరేట్—అనేది అర్థమవుతోంది

Sri K.E. Krishna Murthy :—Regaring sanction of works Rs. 30 lakhs and above works will go to this Commissionerate but not purchase it. Commissionerate is not concerned with the purchase.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— Here the mischief lies. ప్రభుత్వం 30 లక్షల రూపాయల విలువను మించిన వస్తువులను ఖరీదు చేయదలచినప్పుడు కమిషనరేట్‌కు సంబంధం లేదనడంలోనే జరుగుతున్న ఎన్నో కుంభకోణాలను దాచిపెట్టడానికి అవకాశం లభిస్తుంది. అందువల్ల వాటిని కూడా బయటపెట్టాలంటే వస్తువుల కొనుగోలుకు సంబంధించిన టెండర్లను ఖరారు చేసే బాధ్యతను కూడా ఈ కమిషనరేట్‌కు ఒప్పచెప్పే ప్రతిపాదన ఉందా? ఉదాహరణకు ఒక విషయం మీ దృష్టికి తెస్తాను. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా పేద విద్యార్థులకు బట్టలను పంపిణీ చేసే కార్యక్రమం క్రింద ప్రభుత్వం 60 లక్షల మీటర్ల పచ్చ బట్టను కొన్న మాట వాస్తవమా, కాదా? దీనిని టెక్స్‌టైల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా కొన్నారు. 60 లక్షల మీటర్ల గుడ్డ కొన్నారంటే అందుకు టెండర్స్ కాల్ ఫర్ చేయవలసింది. టెండర్స్ కాల్ ఫర్ చేసి అందులో లోయస్ట్ టెండర్‌ను యాక్సెప్టు చేయాలి. అది ఒక పద్ధతి. ఒకవేళ అలా చేయకపోతే When they purchase it from the companies, they must ask them to give the market rate. 60 లక్షల మీటర్ల గుడ్డ కొన్నప్పుడు మార్కెట్ రేటు కంటే కాస్త తక్కువ ధర ఉండాలని మనం ఎక్స్‌పెక్టు చేస్తాము. కాని ఇక్కడ నేను స్పెసిఫిక్‌గా చెపుతున్నాను. ఈ 60 లక్షల మీటర్ల పచ్చ బట్టను ఒక్కొక్క మీటరుకు మార్కెటు రేటుకంటే ఒక రూపాయి ఎక్కువ చెల్లించి కొనడం జరిగింది, అంటే 60 లక్షల రూపాయల కుంభకోణం జరిగింది. కాబట్టి ఇలాంటి

కేసులు జరిగినప్పుడు వాటిని కమిషనరేట్‌కు అప్పజెప్పడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది? This is not a small issue. కాబట్టి దీనికి సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— వారు వేసిన ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం కాదు, అయితే నేను ఒక్క విషయం మాత్రం చెప్పదలచుకొన్నాను. ఈనాడు జరుగుతున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మా ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం—అనాడు 'క్విట్ ఇండియా' అని విదేశీయులను ఏ విధంగా మన దేశాన్ని వదలిపెట్టి పొమ్మన్నామో—ఈనాడు క్విట్ కరప్షన్ అని పిలుపు ఇస్తున్నాం. ఇక వారు చెప్పినట్టుగా 30 లక్షల రూపాయలకు మించిన వస్తువులను, మిషనరీని కొనుగోలు చేయదలచుకొన్నట్లయితే ఆ బాధ్యతను కూడా కమిషనరేట్‌కు అప్పజెప్పాలన్నారు. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదు. కాని అలాంటి వ్యవహారాలు ఎక్కడైనా జరిగితే కమిషనరేట్‌లో పెట్టడానికి ఆలోచన చేస్తామని చెపుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అలాంటివి జరిగితే చర్య తీసుకొంటామన్నారు. ఏ విధమైన చర్య తీసుకొంటారు? ఎంక్వయిరీ చేస్తారా? కొంత వివులంగా చెపితే బాగుంటుంది,

మిస్టర్ స్పీకర్ :—30 లక్షల రూపాయలపై బడిన వస్తువులను కొనుగోలు చేయదలచుకొన్నప్పుడు ఆ బాధ్యతను కూడా కమిషనరేట్‌కు అప్పజెప్పాలని చెపితే ఆ విషయం ఆలోచిస్తామని మంత్రిగారు చెప్పారు. అంతేకాని ఎంక్వయిరీ విషయం చెప్పలేదే?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు క్విట్ కరప్షన్ అన్నారు It is very laudable. I salute the decision. It is quick corruption and not quit corrurption, How do you settle this ?

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పుతూ క్విట్ కరప్షన్ అని చెప్పడం జరిగింది. సంతోషమేగాని హౌసులో అనేక విషయాలు వస్తాయి. మీకు కూడా స్వయంగా ఇచ్చినటువంటి అనేక విషయాలు ఉన్నాయి. లోకాయుక్త రూఢీ చేసిన విషయాలు కూడా ఉన్నాయి—డిప్యూటీ డైరెక్టరు శ్రీ నాగేశ్వరరావు, వరంగల్లును సస్పెండు అయిన విషయం కూడా వచ్చింది. ఇంతవరకు యాక్షన్ లేదు. (లేరి డెవలప్‌మెంటుకు సంబంధించినది) రెండవది—దీని విషయంలో నేను అడిగే సప్లిమెంటరీ, ఏమిటంటే ఈ 30 లక్షల పని ఉన్న టెండర్స్ అన్ని కూడా కమీషనరేట్ ద్వారా మీరు చేస్తున్నామంటున్నారు. దీనికి మీరు ఏదైనా టెండరు కాల్‌ఫర్ చేసే ఫిక్సు టైమ్ చేస్తే పిలుస్తారా? టెండర్లకు సంబంధించి కమిటీ నిర్మాణం చేస్తే నెగోషియేషన్స్, అక్షన్, ఆ టెండరు పైనలైజేషన్ టైమ్ ఎక్స్‌టెండు చెయికుండా జరుగుతున్నది. ఇదివరకు లాగా టెండరు అవసరం అయితే 3 నెలలు, 6 నెలలు నెగోషియేషన్‌కు తీసుకునే పద్ధతి కాకుండా ఒక ఫిక్సు టైమ్ పెట్టి టెండరు కాల్‌ఫర్ చేసినాక ఆ టైమ్‌లో పూర్తి చేసే ఆలోచన ఈ కమీషనరేటు తీసుకుంటుందా లేదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, ఈ కమీషన్ రేట్ టరమ్స్‌లో క్లియర్ గా ఉంది. పంచాయతీరాజ్ రోడ్స్ అండ్ డెవలప్‌మెంటు, ఇరిగేషన్ తరువాత పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు వీటికి సంబంధించిన టెండర్సు అన్ని కూడా ఎడ్వాన్సుగా 3 నెలలకు ముందు ఈ పంపడం జరుగుతుంది. స్కీమ్ షెడ్యూలు పెట్టి ఫైనలైజ్ చేసి, ఆ కన్సర్డన్ డిపార్టుమెంటుకు వర్కు ఎగ్జిక్యూషన్ కొరకు పంపించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్ పేట) :—ఇప్పుడు, మన సమరసింహా రెడ్డిగారు అడిగిన దాంట్లో కేవలం పర్చేజ్ అనేటటువంటిది మీడిపార్టుమెంట్లే కాకుండా, అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించినటువంటి వాటిమీద కూడా ఎక్స్‌టెండు చేస్తారా? అన్ని డిపార్టుమెంట్లకు ఎక్స్‌టెండు చేస్తారా ? అదే రకంగా ఆల్‌రెడీ టెండర్స్ మిస్ ఎప్రొప్రియేషన్ జరిగినటువంటి వాటిలో "క్వైట్ కరప్షన్" అనే దాని క్రింద ఎంక్వయిరీ చేస్తార '

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, ఇది నూతనంగా కాన్‌స్టిట్యూట్ చేసింది కాబట్టి గతంతో సంబంధం లేకుండా మున్ముందు రాబోయే డిపార్టుమెంట్లకు సంబంధించి అని చెప్పాను. ఈ డిపార్టుమెంట్సులో జరిగే కార్యక్రమాలకు బాధ్యత తీసుకుంటుంది. వారు చెప్పిన ప్రతిపాదన కూడా పరిశీలిస్తామని ఇంతకు ముందే మనవి చేశాను.

## Missing of Cement while Transporting to Nagarjunasagar Canal Stores

192—

*7437–Q.—Sarvasri B. Bal Reddy (Karwan), V. Sreeramulu, N. Indrasena Reddy, Ch. Vidyasagar Rao (Metpalli), A. Narendra (Himayat nagar), V. Rambhupal Chowdary (Kurnool), P. Venkatapathi (Sathenapalli)' N. Raghava Reddy (Nakrekal), J. Venkaiah (Allur), B. Venkateswara Rao (Madhira), M. Omkar (Narasampet), P. Janardhan Reddy (Khairatabad), R. Damodar Reddy (Tungathurthi), Y. S. Rajasekhara Reddy (Pulivendula), R. Chenga Reddy (Nagari), Md. Jani (Guntur–I), A. Dharma Rao (Duggirala), J. Chittaranjan Das (Kalwakurthi), G. Pratap Reddy (Allagadda), K. Adenna (Santhanuthalapadu), M. Baga Reddy, D. K. Samarasimha Reddy, M. V. Mysoora Reddy (Kamalapuram), J. C. Diwakara Reddy (Tadipatri), D. Sreepada Rao (Manthani) and Smt. G. Kuthuhalamma (Vepanjari) :—Will the Minister for Major and Medium Irrigation be pleased to state ;

(a) whether it is a fact that 100 tonnes of cement intended for lining Nagarjunasagar Left Canal disappeared while it was being transported from Cement factory to Nagarjunasagar Canal Stores Division ;

(b) whether the Chief Engineer Sri Prabhakara Rao who investigated into the matter have confessed the same on 14-4-1987 to the press ; and

(c) if so, the action taken by the Government against the persons responsible for the same ?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి):—

(ఎ) అవునండీ, నాగార్జునసాగర ఎడమ కాల్వలకు చెందిన వివిధ గోదాములలో నిల్వచేయడానికిగాను ఉద్దేశించిన సిమెంటును రాశి సిమెంటు ఫ్యాక్టరీ నుంచి తరలిస్తున్నప్పుడు గోదాములకు చేరలేదు.

(బి) అవునండీ.

(సి) ప్రాథమిక విచారణ తరువాత, ఈ విషయంలో సవివరమైన విచారణ జరిపేటంతవరకు 28-4-1987 తేదినుండి ఈ క్రింది అధికార్లను, సస్పెన్షన్‌లో ఉంచడం జరిగింది.

(1) శ్రీ బి. వి. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

(2) శ్రీ మహమ్మద్ సిరాజుద్దీన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

(3) శ్రీ కె. వి. రమణరావు, అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

ఈ విషయంలో సవివరమైన విచారణ జరిపించవలసినదిగ, 21-4-87 తేదీన అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలును కోరడమైనది. తదుపరి వారి సలహా మేరకు ఈ విషయమును దర్యాప్తు చేసి విచారణచేయటకు సి. బి. సి. ఐ. డి. వారిని ఆదేశించవలసినదిగా డైరెక్టరు జనరలు ఆఫ్ పోలీసును 4-7-87 తేదీన కోరడమైనది. సి. బి. సి. ఐ. డి. వారి నివేదిక అందిన పిదప తగు చర్య తీసుకోబడును.

శ్రీ బి. బాల్ రెడ్డి :— అధ్యక్షా, నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగు పనిచేయడానికి ఉద్దేశించినటువంటి 100 టన్నుల సిమెంటు కుంభకోణం సిబి సిఐడి ఎంక్వయిరీ చేస్తున్న విషయం చెప్పారు. సిబిసిఐడి ఎంక్వయిరీ చేసినటువంటి అధికారులు 100 టన్నులలో 20 టన్నులు తెలిపి సిమెంటును కోదాడ ఎం ఎల్ ఏ గారు కోదాడ స్టోర్స్ డివిజన్ — జె ఇ, రామారావు ప్రోత్సహించి 20 టన్నుల సిమెంటును తన లంచం క్రిందనో, అవినీతి క్రిందనో తన యొక్క స్టార్ హోటల్ కట్టడానికి అక్కడ తరలించిన విషయం సిబిసిఐడి ప్రభుత్వానికి తెలిపిన విషయం వాస్తవమా కాదా? ఆ విషయం తెలుపాలి? తరువాత 1984లో సాగర్ ఎడమ కాలువ లైనింగు జరిగినప్పుడు అప్పుడు కూడా జె. ఇ. గా ఉన్న రామారావు సహాయంతో కాంట్రాక్టరు బాలయ్య దగ్గర నుంచి 50 టన్నుల సిమెంటు కూడా కోదాడ ఎం ఎల్ ఏగారు కొనుగోలుచేసిన విషయంవాస్తవమా? రామారావుగారికి నాన్ బెయిలబుల్ వారంట్ వచ్చినప్పుడు కోదాడ ఎంఎల్ఏగారు

ఈ రామారావుగారిని తన ఇంట్లోనే రక్షణ కల్పించిన విషయం కూడా వాస్తవమా? మరి, సిబిసిఐడి . . .

మిస్టర్ స్పీకర్ :— మీరు 100 టన్నుల సిమెంటుకు సంబంధించి అడగండి?

శ్రీ బి. బాల్ రెడ్డి :— నోటీసు ఉన్నది అధ్యక్షా. ఇది ప్రూవ్ చేయడానికి సిద్ధంగా వున్నాను. నోటీసు ... మీ ద్వారా పంపుతున్నాను. నోటీసు తీసుకోండి, చూసి ఏమి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ :— నోటీసు ఇస్తే ఇవ్వండి?

(శ్రీ బి. బాల్ రెడ్డిగారు నోటీసు కాపీని స్పీకర్ కు పంపారు)

మిస్టర్ స్పీకర్ :— మీరు అడిగే ప్రశ్నలో 1, 2, 3 (ఎబిసి) అని ఉన్నది. కొంత భాగం సిమెంటు 100 టన్నులు డెస్టినేషన్ చేరలేదు, మధ్యలో ఎవరో కాజేశారు అని ఉంది. దానికి ఒప్పుకోవడం జరిగింది. దానికి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పడం జరిగింది. ఇక ముందు ఉత్పన్నం అయ్యే దానికి సప్లిమెంటరీ అడగండి? .. మీరు ఏదో పేరు చెప్పారు. నేను ఇమ్మీడియేట్ గా నోటీసు సర్వ్ చేయాలి. మీ ద్వారా నోటీసు సర్వ్ చేయాలి. ఆల్ ఆఫ్ సడెన్ గా చేస్తే ఆన్సర్ ఇవ్వండి అంటే ఎట్లా? . . . .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— వారు కూడా రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టులో మెన్షన్ చేసిన విషయం వాస్తవమా కాదా అని అడుగుతున్నారు. రిపోర్టుతీయండి ..

శ్రీ బి. బాల్ రెడ్డి :— రిపోర్టు ఇచ్చిన విషయం వాస్తవమా కాదా అని అడుగుతున్నాను? 20 టన్నుల సిమెంటు కోదాడ ఎం.ఎల్.ఏ గారు ఉపయోగించుకున్న విషయం వాస్తవమా?

మిస్టర్ స్పీకర్ :— చూపవలసిన అవసరం లేదు, ప్రొటెక్టు చేయవలసిన అవసరం లేదు. దాని ఒక పద్ధతిలో పోదాము.

(ఇంటరప్షన్స్)

బాల్ రెడ్డిగారు మొదటి ప్రశ్నకు జవాబు రావడం జరిగింది. సిబిసిఐడి ఎంక్వయిరీ రిపోర్ట్సు కోరినారు ఎసెన్షియల్ కమోడిటీస్ మినిస్టరుగారు ఉన్నారు. వారిని అడగండి? ప్రతిది కూడా . . . . హి రిపోర్టెడ్ ది ఎస్ ఎన్ సైక్లోపీడియా . . . . ప్రశ్నకు సంబంధించి, ఖచ్చితంగా దానికి లోబడి అడగండి? రూల్సు అండ్ రెగ్యులేషన్ ఫాలో కావాలి, ఎవరిని కూడా ప్రొటెక్టు చేయడం లేదు. స్కాండల్ ను అవడం లేదు. యు టేక్ యువర్ ఓన్ టైమ్.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, నోటీసులు ఇవన్నీ అవసరం లేదు. డైరెక్టుగా మెంబరును అనడం లేదు. సిబిసిఐడి రిపోర్ట్సు ప్రకారం కొంత మందిని సస్పెండు చేశారు. ఆ రికార్డు మెయిన్ టయిన్ అవుతుంది. ఆ రికార్డులో

స్పష్టంగా ఈ ఎం. ఎల్. ఏ. గారి పేరు చెప్పారు. మీ రిపోర్టు ప్రకారం ఉన్నది. మేము నోటీసు ఇవ్వాల్సింది లేదు. అన్సర్ చెప్పారు కాని వేగ్‌గా ఉన్నది. స్పష్టమైన ఆన్సర్ ఇస్తే అన్నీ క్లియర్ అవుతాయి. అది కోర్టులో ఉంది అంటున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, మినిస్టరుగారు రిప్లయి చేస్తే సమస్య తేలిపోతుంది.

మిస్టర్ స్పీకర్ :— నేను మొదటే చెప్పాను. నేను అర్థం చేసుకున్నాను. ఇక్కడ ఏదో పేర్లు .... సప్లిమెంటరీకి సంబంధించిన అన్సర్ కావాలంటే అడగాలి. 100 టన్నుల సిమెంటు డిస్‌అప్పియర్ అయింది, దానికి ఏమి చర్య తీసుకుంటున్నారో చెప్పడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా. వారు చెప్పారు స్పష్టంగా— రిపోర్టు ఆల్‌రెడీ ప్రభుత్వానికి వచ్చింది. ఆ రిపోర్టులో ఈ సభలో ఉన్న ఎం. ఎల్. ఏ. గారి పేరు కూడా వచ్చింది.

8-50 a.m. ఆ రిపోర్టులో ఈ సభలో వున్న ఎం. ఎల్. ఏ. గారి పేరు ఏమయినా ప్రస్తావనకు వచ్చిందా? అది వాస్తవమా, కాదా? మీదృష్టికి ఈవిషయం వచ్చిందా?

మిస్టర్ స్పీకర్ :— ఎవరి పేర్లు రిపోర్టులో వున్నాయన్నదేనా మీ ప్రశ్న.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సభలో వున్న ఎం. ఎల్. ఏ. గారి పేరు ఆ రిపోర్టులో వున్నది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, 8-4-1987వ తారీకు నాడు కొన్ని పేపర్లలో వచ్చిన వార్తను బట్టి మేము 13-4-1987 నాడు సి. ఐ. (మేజర్)ను ఎంక్వయిరీకి పంపించడం జరిగింది. వారు ఎంక్వయిరీ చేసిన ప్రిలిమినరీ రిపోర్టులో ముగ్గురు అధికారులు 100 టన్నుల సిమెంట్‌ను గోడౌన్‌కు చేర్చలేదని వ్రాయడం జరిగింది. వారిని 23-4-87 నాడు సస్పెండ్ చేయడం జరిగింది. 21-4-87 నాడు సి. ఐ. (మేజర్) పంపిన రిపోర్టు ఆధారంగా వారిని సస్పెండ్ చేస్తూ, ఎ. సి. బి ఎంక్వయిరీ కోసం కూడా ఆర్డర్ వేయడం జరిగింది. ఎ. సి. బి. వారు కూడా ప్రిలిమినరీ రిపోర్టును కన్‌ఫర్మ్ చేస్తూ ఆయొక్క ముగ్గురు ఆఫీసర్లు బాధ్యులని రిపోర్టు యిచ్చిన తరువాత, వారే దీన్ని సి.బి.సి.ఐ.డి కి అప్పచెప్పవలసిందిగా రికమెండ్ చేయడం జరిగింది. వారు కోరిన దాన్ని బట్టి 18-5-1987 నాడు వారి నుండి లెటర్ రాగా, వెంటనే సి. బి. సి ఐ. డి. ఎంక్వయిరీ వేయవలసిందిగా డి. జి. పి. గారికి డిపార్ట్‌మెంట్ ద్వారా లెటర్ వ్రాయడం జరిగింది. 4-7-1987 తేదీన సి. బి. సి. ఐ. డి. వారిని నియమించడం జరిగింది. సి. బి. సి. ఐ. డి. వారి రిపోర్టు యింతవరకు అందలేదు. అందిన వెంటనే యాక్షన్ తీసుకుంటాము. వారు చెప్పినట్లు ఏ ఎం. ఎల్. ఏ. గారి పేరు కూడా రిపోర్టులో ప్రస్తావించబడలేదు. అసెంబ్లీ నాలుగు గోడల మధ్య ఏ విధంగా చెప్పినా ఫరవాలేదని వారు అనుకుంటే అందుకు బాధ్యత నాది కాదు.

శ్రీ బి. బాల్ రెడ్డి :— అధ్యక్షా, లోడింగ్ సిమెంట్‌ను రవాణా చేసిన లారీ డ్రయివర్ స్వయంగా పోలీసుకు రిపోర్టు యిచ్చిన విషయం వాస్తవమా? కోదాడ ఎం. ఎల్. ఏ యొక్క స్టార్ హోటల్‌కుగాను రెండు లారీల సిమెంట్ తగలించిన విషయం వాస్తవమా?

(ఇంటరప్షన్స్)

పోలీస్ రికార్డులో ఈ విషయం స్పష్టంగా మెన్షన్ చేయడం జరిగింది. ఎ. సి. బి. వారు ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలిపిన మాట వాస్తవమా? మంత్రిగారు ఎందుకు దాస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ విషయం స్పష్టంగా చెప్పమనండి. లారీ డ్రయివర్స్, డి. యస్. పి., సి. ఇ. (మేజర్) ఇన్‌స్పెక్షన్ చేస్తే, ఎక్కడయితే స్టార్ హోటల్ కడుతున్నారో అక్కడ రెండు లారీల సిమెంట్ వున్నదనే విషయం వాస్తవమా, కాదా? మంత్రిగారిని చెప్పమనండి, అధ్యక్షా

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:—అధ్యక్షా, నేను మరొకసారి మనవి చేస్తున్నాను. మా ప్రభుత్వం 'క్విట్ కరప్షన్' ప్రాతిపదిగా పని చేస్తున్నది.

(ఇంటరప్షన్స్)

ఎ. సి. బి. వారి రిపోర్టులో ఏ ఎం. ఎల్. ఏ. గారి పేరు కూడా ప్రస్తావించబడలేదు. ఏ రిపోర్టు చదివారో నాకు తెలియదు. మాకు వచ్చిన రిపోర్టులో ఏ ఎం. ఎల్. ఏ. పేరు కూడా ప్రస్తావించబడలేదు. ప్రిలిమినరీ రిపోర్టులో ముగ్గురు ఆఫీసర్ల పేర్లు పేర్కొనడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

కొందరు గౌరవ సభ్యులు :— రిపోర్టులను టేబుల్ మీద పెట్టమనండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— మాకు వచ్చిన సి. ఇ. (మేజర్) ఎంక్వయిరీ చేసిన ప్రిలిమినరీ రిపోర్టు, ఎ. సి. బి. కన్‌ఫర్మ్ చేసింది, ఈ రెండు రిపోర్టులను టేబుల్ పైన పెడతాను. సి. బి. సి. ఐ. డి. రిపోర్టు వచ్చిన తరువాత యిస్తాను.

శ్రీ బి. బాల్ రెడ్డి :— అధ్యక్షా, న్యాయ విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, న్యాయ విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఈ యొక్క 100 టన్నుల సిమెంట్ విషయమే కాకుండా, అంతకుముందే ఎడమ కాల్వ సిమెంట్ విషయంలో గందరగోళాలు జరుగుతున్నాయి. న్యాయవిచారణ ద్వారా వున్న వాస్తవాలన్ని బయటకు రాకపోవచ్చు. హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. న్యాయవిచారణ కాకుండా, హౌస్ కమిటీని వేయమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—అధ్యక్షా, మా నిర్ణయం మరొకసారి తెలియజేస్తున్నాను. 'క్విట్ కరప్షన్' ఉద్యమానికి మా ప్రభుత్వం పిలుపునిచ్చింది,

కనుక జ్యుడిషియల్ ఎంక్వయిరీకి అయినా, హౌస్ కమిటిని వేయడానికి అయినా, అంతకు మించి యింక ఏదయినా వేయమంటే వేయడానికి అయినా మేము సిద్ధంగా వున్నాము.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, హౌస్ కమిటీని వేస్తే చాలు.

శ్రీ యం. నాగారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు ఏది వేయమన్నా వేస్తామని అన్నారు. ఏది వేస్తున్నారు ?

మిస్టర్ స్పీకర్ :—హౌస్ కమిటీకి మంత్రిగారు అంగీకరించారు. నేను యిమీడియేట్‌గా హౌస్ కమిటీని వేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, హౌస్ కమిటీని వేయవద్దని అనడం లేదు. 100 టన్నుల సిమెంట్ ఏమయిందనీ దానికి ఇన్ని కమిటీలు అవసరమా? టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ వారు చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ :—హౌస్ కమిటీని వేయడం వల్ల అంతకుమించిన కుంభ కోణాలను కూడా వెలికి తీయడానికి అవకాశం వుంటుంది.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, 8వ సభ వేసిన హౌస్ కమిటీ రిపోర్టులు వచ్చాయా ? వాటి పైన చర్య తీసుకోవడం జరిగిందా ?

మిస్టర్ స్పీకర్ : రిపోర్టులు వచ్చాయి. చర్యలు తీసుకోవడం విషయంలో . . . .

(ఇంటరప్షన్స్)

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :—అధ్యక్షా, టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ చెప్పమనండి.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, 100 టన్నుల సిమెంట్ ఏమయిందంటే 'క్విట్ కరప్షన్' అంటున్నారు దానికి, దీనికి ఏమి సంబంధం వుంది ? విశాల విశ్వానికి సంబంధించిన నినాదానికి 100 టన్నుల సిమెంట్‌కు ముడి పెడతారు, ఎందుకు ?

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, హౌస్ కమిటీ వేసినందుకు సంతోషం. దానివల్ల వాస్తవాలు బయటకు వస్తాయి. రిపోర్టులోని అంశాలను వారు సభకు తెలియజేయవలసి వున్నది. 100 టన్నుల సిమెంట్ ఎలా గాయబ్ అయింది. దొరికింది ఎవరి దగ్గర దొరికింది, అసలు దొరికిందా ? లేదా ? వీటి గురించి మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—హౌస్‌కు ఒక ప్రొసీజర్, పద్ధతి వుంటుంది. నరేంద్రగారూ మీరు అడగడం జరిగింది. రిపోర్టును సభ ముందు పెట్టడానికి మంత్రిగారు సిద్ధంగా వున్నారు. హౌస్ కమిటీ కావాలి అని అడిగారు. హౌస్ కమిటీ వేయడం జరిగింది. అందువల్ల యిక ఫర్దర్‌గా క్వశ్చన్స్, ఆన్సర్స్ వద్దు. హౌస్ కమిటీ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సు, కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ [illegible] విషయం నేను చూసుకుంటాను.

శ్రీ మహమ్మద్ జాని :—అధ్యక్షా, లోకల్ పోలీస్ రిపోర్టు వున్నది. అది ఏమిటో తెలియాలి.

శ్రీ ఎ. నరేంద్ర :—అధ్యక్షా, సభ్యుడికి నోటీస్ యివ్వలేదని అన్నారు. సభ్యుడికి నోటీస్ యివ్వడానికి గాను మేము నోటీస్ తయారు చేశాము. సభలో వారిని చూసి నోటీస్ యివ్వడానికి వెళ్ళే వరకు.........

మిస్టర్ స్పీకర్ :—మీరు ముందుగానే అందుకు చెప్పి తీసుకోవాలి.

శ్రీ మహమ్మద్ జాని :—100 టన్నుల సిమెంటు ఎవరింటికి పోయింది? 9-00 a.m.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :—అధ్యక్షా,......

మిస్టర్ స్పీకర్ :—దయచేసి కూర్చోండి, No,no. I am not permitting anything further. I want to put to stop to it. I am taking all those things into consideration that has come before the House.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :—దీనికి వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ ఉంది. ఆ డిటెయిల్స్ అక్కరలేదా?

Mr. Speaker :—If you want me only to single out this question, I do not know what importance is there. There are other so many important questions also. I do not consider that this is the only important question. You are making a mountain out of a mole. What is hundred tonnes? You are making a mountain out of it.

శ్రీ మహమ్మద్ జాని :—దీనియొక్క ప్రాముఖ్యతను సభ దృష్టికి తెస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—అందుకనే హౌస్ కమిటీని వేయడం జరిగింది.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :—దీనికి వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ ఉన్నది. ఇది రూ. 75 కోట్ల పని. ఇందులో రూ. 50 కోట్లు వరల్డు బ్యాంక్ అసిస్టెన్స్ ఉంది.

Mr. Speaker :—We will take all the details.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :—ఈ విధంగా ఇచ్చిన వరల్డు బ్యాంక్ అసిస్టెన్స్‌ను దుర్వినియోగం చేస్తే వారు ఏ విధంగా ఇస్తారు? దీనిలో అపోజిషన్ మెంబర్స్‌ను ఎక్కువగా వేయాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—ఇలా అయితే వారు అడిగినప్పుడు మేము కూడా తేస్తాము.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :—హౌస్ కమిటీలో అపోజిషన్ మెంబర్స్‌ను ఎక్కువ వేస్తేనే దీనికి న్యాయం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :—మీరు సీట్స్ చాలా షిఫ్టు చేస్తున్నారు. To-day also you have shifted your seat. The point which you have mentioned, I will decide. You come to my chambers. I will decid it.

Raids by Excise Enforcement Wing

193—

*7698-Q.—Sarvasri P. Janardhan Reddy and J. Chittaranjan Das:—Will the Minister for Excise be pleased to state :

(a) whether any raids have been conducted from January to June 1987 in Twin Cities by the Excise Enforcement wing; and

(b) if so, the number of sale points covered, the quantity of liquor seized and the number of cases booked on account of the raids?

The Minister for Excise (Sri P. Ashoka Gajapathi Raju) :—

(a) Yes, Sir.

(b) (i) Number of sale points covered .. 8,589

(ii) Quantity of liquor seized .. 34,646 Litres

(iii) Number of cases booked .. 1,101.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ వారు కొన్ని షాప్స్ మీద రెయిడ్ చేసి ఆ షాపు వారిని పట్టుకెళ్ళి కొట్టి చంపడమే గాక వారిని ఎక్కడ వదిలేశారో తెలియడంలేదు. కొంతమంది అమాయకులను ఈ విధంగా చేయడం మీ దృష్టికి కూడా వచ్చింది. ఈ ఎక్సైజ్‌వారి యూని ఫారమ్స్ వేసుకొని సారా కంట్రాక్టర్స్ గుండాలు షాపుల మీద రెయిడ్ చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అది కాకుండా హైదరాబాదులో ఉన్న సారా కంట్రాక్టర్సు మోహన్ గౌడ్ మద్రాసుకు సంబంధం ఉన్న .........

మిస్టర్ స్పీకర్ :—మీరు ప్రశ్న చూడండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—కొందరిని తీసుకెళ్ళి కొట్టి చంపడం జరిగింది. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

Sri P. Ashoka Gajapathi Raju :—As far as I know, the Excise Department has been taking the assistance of the Police in conducting the raids. There is no case reported of any death during these raids.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—జరిగిన సంఘటనలు మీ దృష్టికి కూడా వచ్చాయి. ఇంతకు ముందు అసెంబ్లీలో కూడా లేవనెత్తడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—దీనికి క్లియర్ ఆన్సర్ వచ్చింది. ఫర్దర్‌గా డిటెయిల్స్ ఇస్తే ఆన్సర్ చేయమంటాను.

శ్రీ ఎ. నరేంద్ర :—ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ వారు దాడులు చేయడానికి ఏమైనా వార్న్స్ ఉన్నాయా ? ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ వారికి

కాకుండా వారు పోలీసు బలగముతో వెళ్ళి అమాయకులపైన దాడులు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? సిటీలో అనేకమంది అమాయకులపైన ఈ దాడులు జరిగాయి. ఈ నార్మ్సను ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు పాటించలేదని మనకు అనిపిస్తోంది. ఆ నార్మ్స ఏమిటో అవి మాకు అందచేస్తారా?

Sri P. Ashoka Gajapathi Raju :—The law of the land is being observed Anyone breaking the law of the lands is being dealt with. The Enforcement Department does this work. The identify some points. 9-10 a.m.

శ్రీ ఎ. నరేంద్ర :—నార్మ్స లేవు. అందుకే విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయి.

Sri P. Ashoka Gajapathi Raju :—First of all, those who are running illicit distillation do not apply for Government permission. It is an illegal activity. Naturally, raid take place.

Mr. Speaker:—What precautions do you take? What are the norms for conducting the raids ?

శ్రీ ఎ. నరేంద్ర :—లోకల్ పోలీసులను కూడా కావాలని చూస్తున్నారు.

Mr. Speaker :— Do you have anything? otherwise, you say no.

Sri P. Ashoka Gajapathi Raju:—The norms are there in the sense they are expected to be there.

శ్రీ ఎ. నరేంద్ర :—నార్మ్స లేవని అనుకోవాలా ఈ డిపార్ట్‌మెంట్‌లో? నార్మ్స లేకుండా, పద్ధతి లేకుండా దాడులు చేయడం ఎంతవరకూ సమంజసం? What are the norms? Are there no norms to Excise Department?

Mr. Speaker :—There norms are to take the assistance of the Police and identify the places and raid them.

శ్రీ ఎ. నరేంద్ర:— చిన్న ఉదాహరణ చెపుతాను. ఒక పిల్లవాడు 8 పాకెట్లు రిక్షాలో సీటు క్రింద పెట్టుకుని రోడ్డు మీద వెళుతుంటే వాడిని పట్టుకుని చితకబాదారు. 8,589 కేసులలో సగానికి పైగా కేవలం 7, 8 పాకెట్లు తీసుకు వెళ్ళేవారినే శిక్షించారు. నేను ఉదాహరణతో సహా చెప్పగలను నార్మ్స లేవు. ఇల్లిసిట్ లిక్కర్ తయారయ్యే చోట దాడులు చేస్తున్నారా? అసలు దాడులు జరిపే విధానం ఏమిటి? పోలీసులతో కాంట్రాక్టర్ల గుండాలను తీసుకు వెళ్ళి దాడులు చేస్తున్నారా? ఎక్కడ దొరికితే అక్కడ పట్టుకుంటామంటున్నారు. పట్టుకునే విధానం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:— పట్టుకోవడం అంటే చాలా తక్కువ కేసులుంటాయి. ఇల్లిసిట్ కాంట్రాక్టర్లే కేసులు......

శ్రీ ఎ. నరేంద్ర:— తమరు కన్విన్స్ అయినారా? ఎక్సైజ్ ద్వారా కోట్ల రూపాయలు ప్రభుత్వం సంపాదిస్తున్నది. దాని మీదే ప్రభుత్వం బ్రతుకుతోంది

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు: — అధ్యక్షా, సురేందర్‌గారడిగిన దానికి స్పష్టమైన ఆన్సర్ రాలేదు. కట్టా కట్టా గుండాలని పెట్టుకుంటూరు. ఏవిధంగా ప్రైవేట్ కంట్రాక్టర్లు ఒపెన్ చేస్తారంటే, వారు పోయి దాడి చేసిన తరువాత వారు ఎక్సైజ్ అధికారులు చెబుతారు. గత రెండు సంవత్సరాల క్రితం మీ నియోజకవర్గంలోనే ఒకరు [illegible] రామ్‌సింగ్ చనిపోయాడు. ఏ విధంగా చనిపోయాడన్నది ఇంతవరకూ తెలియదు. నార్మల్ అంటూ ఉండాలి కదా? విచక్షణారహితంగా కొట్టడం, చంపడం అంటే ఎట్లా?

Mr. Speaker: — He is prepared to answer your question. There are two things now. One is that the raids take place. It is the question of the Excise Department, idenifying the places, taking the assistance of the police and destroying the illicit distillation etc., as per law. What are laid down under Excise rules for them to do it? Now, you say that the contractors are taking law into their own hands. వారే చట్టం చేతులోకి తీసుకొని గుండాలని తీసుకొని, ఎక్సైజ్ అధికారులలాగా ప్రవర్తిస్తున్నారు. గత అసెంబ్లీ లో కూడా చర్చకు వచ్చింది. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? అంతే కదా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:— చనిపోయినవాడి పత్తా లేదు.

మిస్టర్ స్పీకర్ :- అది వేరే విషయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— వీరు పట్టుకుని దెబ్బలు కొట్టే హక్కు ఉందా? కేసులు పెట్టాలి. అంతే కాని ఎక్కడ పడితే అక్కడ కొట్టడం ఏమిటి? పెద్ద కంట్రాక్టర్ల యొక్క గుండాలు కూడా దెబ్బలు కొడుతున్నారు.

మిస్టర్ స్పీకర్: — దీనికి ఎక్సైజ్ శాఖ మీదే కాక హోం శాఖ మీద బాధ్యత ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— దీనికి కారణం ఎక్సైజ్ శాఖే. గుండాలను పెట్టి ఇళ్ల మీద దాడి చేయడం, కొట్టించడం జరుగుతుంది. దొంగ సారా అంతా వారి వద్దే ఉంటుంది.

Sri P. Ashoka Gajapathi Raju :— Since 1984, the Excise Department have been taking three Platoons of A. P. S. P. to assist them during the raids.

శ్రీ ఎ. నరేంద్ర:— క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేసి, ఆన్సర్ [illegible] రమ్మనండి.

Sri P. Ashoka Gajapathi Raju:— I am prepared to answer anything. Why should it be postponed?

శ్రీ మహమ్మద్ జానీ:— షాపింగ్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ని నడుపుతున్నారు. మీరు అడిగిన దానితో ఏకీభవిస్తున్నాము. దానికయినా సమాధానం ఇప్పించండి

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్:— నేను ఆన్సర్ చెప్పిస్తాను. ముగ్గురు, నలుగురు ఒకేసారి మాట్లాడితే ఎట్లా ?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్:— అధ్యక్షా, మంత్రిగారు "ఏ" ప్రశ్నకు రెయిడ్స్ జరిగాయా అంటే లేదన్నారు. ఈ అయిదు నెలల కాలంలోనే జంట నగరాలలోనే చాలా రెయిడ్స్ జరిగాయి. పోలీసు స్టేషన్లలో కొట్టిన సంఘటనలు చాలా ఉన్నాయి. వారు తప్పుదోవ పట్టిస్తున్నారు.

Sri P. Ashoka Gajapathi Raju:— Th Hon'b'e Member has been mislead.ng. I answered for 'A' y s Sir. If you permit me I will read the answer again. This is the fourth time I am reading the answer.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :— సరేనండి. దాడులు చేసిన తరువాత పోలీస్ స్టేషన్లలో కొట్టడానికి చట్టం ఉందా? ఉంటే చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :—రామాయణమంతా విని రాముడికి సీత ఏమవుతుంది అన్నట్లు అంటారడిగేది అదే ప్రశ్న. మీరు అదే. నేను సమాధానం చెప్పిస్తాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—మంత్రిగారు 8689 షాపుల మీద ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు రెయిడ్ చేశారన్నారు. అందులో గవర్నమెంట్ షాప్స్ ఎన్ని? ఇల్లీగల్ షాప్స్ ఎన్ని? ఇంతకు ముందు శాసన సభ్యులు చెప్పినట్లుగా ఏ నార్మ్స్ ప్రకారం ఈ దాడులు చేస్తున్నారు?

Sri P. Ashoka Gajapathi Raju :–These are all illegal sale points·

శ్రీ కె. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : — జంటనగరాలలో భారీ ఎత్తున గుడంబా వ్యాపారం జరుగుతోంది. విశాఖపట్నంతో పోలిస్తే హైదరాబాద్ పెద్దది. అయినా కూడా విశాఖపట్టణంలో ఎక్సైజ్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువగా వస్తున్నది. ఇక్కడ చాలా తక్కువ వస్తున్నది. దీనికి కారణం సంఘంలో పెద్ద మనుషులు, రాజకీయ నాయకులు పెద్దఎత్తున గుడుంబా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న విషయం తెలుసా ?

మిస్టర్ స్పీకర్ : —సమాధానం చెప్పవలసిన ప్రశ్న కాదు.

جناب اماں اللہ خان :- اصل واقعہ یہ ہے کہ جو لوگ لککر شاپ
مسٹر اسپیکر صاحب آپ کے حلقہ میں زیادہ

... ہوئیں یہ اب آپ اپنے حلقہ میں

شری محمد امان اللہ خان :- جو لوگ گورنمنٹ میں فیس داخل کر کے لائسنس حاصل کر کے گڑمبے خانے چلاتے ہیں وہ لوگ خانگی طور پر انفورسمنٹ بنالئے ہیں اس میں غنڈے لوگوں کو رکھ لئے ہیں وہ مار دھاڑ کرتے ہیں - نہیں تو وہ لوگ فیس کے پیسے بھی نہیں کما سکتے - اس لئے وہ لوگ خانگی طور پر انفورسمنٹ بنا لئے جس انھیں ڈریس بھی پہناتے ہیں میں حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ گورنمنٹ کی انفورسمنٹ کیا کر رہی ہے - کیوں وہ حرکت میں نہیں آئی -

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్) :— ఎక్సైజ్ కంట్రాక్టర్స్ ఎక్సైజ్ డిపార్టుమెంటు మీద ఆధారపడకుండా వందలమంది స్టాఫ్‌ని పెట్టుకొని జీపులలో పోయి దాడి చేయడం జరుగుతోంది. గత అసెంబ్లీ సమావేశములో ఒక వ్యక్తి చనిపోయాడని, ఆందోళన జరిగింది. ఆ నాడు పద్మనాభంగారు మంత్రిగా ఉన్నారు. ఇల్లెందులో జనత పార్టీ కార్యకర్తలు కంట్రాక్టరు మీద కరపత్రాలు వేస్తే జనతా పార్టీ నాయకులను నామరూపాలు లేకుండా చేస్తానని బెదిరించారు. కార్యకర్తలను దెబ్బలు కొడుతున్నారు. రాష్ట్రం మొత్తంలో యిటువంటివి జరుగుతున్నాయి. ఎక్సైజ్ కంట్రాక్టర్స్ చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం జరుగుతోంది. దీనిని నిలుపుదల చేస్తారా?

Sri P. Ashoka Gajapathi Raju:—This activity is basically illegal. Any Government is expected to enforce the law of the land. That is what we are exactly doing. If any specific case is brought to our notice, I will definitely look into it.

Mr. Speaker:—The Members are agitated about the contractors taking law into their own hands and dealing with the excise offences by themselves. That is all a simple question.

Sri P. Ashoka Gajapathi Raju:—As far as my information goes, on any information received by the Department, the Department acts. It may be a private citizen or anybody that gives the information.

Mr. Speaker:—The Contractor himself is taking law into his own hands and acting.

Sri P. Ashoka Gajapathi Raju:—Contractor is not expected to take law into his own hands. If there are any specific cases, we will definitely look into them.

Sri Mohd Amanulla Khan (Chandrayangutta) .—Each and everybody know that. Are you satisfied Sir? I think, you are not also satisfied.

మిస్టర్ స్పీకర్ :– సమస్యలను హైలైట్ చేయడం అసెంబ్లీ నిర్వహణ ఉద్దేశం. గవర్నమెంటుకు తెలియచేయడం, ఒక ఆన్సర్ వస్తే తృప్తి పడడం. ఇప్పటివరకు 8 ప్రశ్నలయినాయి. టైమ్ అయిపోయింది. వేరే ఇంపార్టెంట్ క్వశ్చన్స ఉన్నాయి. కంట్రాక్టర్స ఎట్రాసిటిస్ ప్రతివారికి తెలుసు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :—ఒక పాలసి నిర్ణయం తీసుకోవాలి. ప్రైవేటు కంట్రాక్టర్స వద్ద వున్న ఫోర్స చేత దాడులు జరిపించడాన్ని ఆపివేస్తామనే హామీ యివ్వాలి. ఎక్సైజ్ దాడులు అని వచ్చినపుడు అవి ప్రైవేటు వారి దాడులే. దీని విషయంలో హామీని యివ్వమనండి,

Sri P. Ashoka Gajapathi Raju :—In fact, Excise Department has been assisted in the State by three A.P.S.P. Platoons Sir.

మిస్టర్ స్పీకర్ :—డిపార్టుమెంటు చేసేదానికి విమర్శ కాదు. డిపార్టుమెంటు ఎట్లా రెయిడ్ చేస్తున్నారో విమర్శ కాదు.

The contractors themselves taking law into their own hands and conducting the raids without the knowledge of the Excise Department and the Police Department. That is why what they want is an assurance that illegal forces should not be encouraged and they must be stopped.

Sri P. Ashoka Gajapathi Raju :—These are two illegal forces fighting against each other, Sir. If they bring specific cases, we will deal with them.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పటికి 8 క్వశ్చన్స అయినాయి. ఆన్సర్ చేయించడానికి నేను కూడా ప్రయత్నం చేశాను. ఇక ఏమి చేయాలి.

శ్రీ ఎ. నరేంద్ర :—అట్లా జరగకుండా చూస్తామని హామీని యివ్వమనండి.

శ్రీ పి. వెంకటపతి :—మంత్రిగారికి తెలిసి చెప్పకపోతే వేరే విషయం. తెలిసినా చెప్పలేని పరిస్థితులున్నాయి అని భావించడానికి వారంగీకరిస్తే చాలు.

Sri P. Ashoka Gajapathi Raju :—Hon'ble Members have been attributing motives. Here again it starts. If anybody tries to attribute motives to everybody, it is not possible to function.

Mr. Speaker :—They are not attributing motives to the Government or anything. Certain facts are brought to the notice of the Government.

Sri P. Ashoka Gajapathi Raju :—The unfortunate thing is one illegal activity against another illegal activity. We are dealing the excise offences with the assistance of the police and conducted certain raids. Law takes its own course, Sir.

(Interruptions)

Mr. Speaker :—The answer has come specifically from Hon'ble Minister that it is a war between persons indulged in the [illegible] activities

and the other. It is a private war between illicit liquor dealers and the contractors and any specific matter which is being brought.

ఈ అక్రమాలను అరికట్టడానికి పోలీసు చర్య తీసుకోవాలి. ఎక్సైజ్ డిపార్టుమెంటు ఏమి చర్య తీసుకోనగలుగుతుంది.

Housing Scheme To Provident Fund Subscribers

194—

*4144- Q.—Sarvasri U. Ramachandra Raju (Vijayawada-West) and V. Narayana Rao (Sirpur):—Will the Minister for Labour and Printing be pleased to state :

(a) whether the Government have formulated a scheme to the Provident Fund Subscribers to construct houses under "Have your own house scheme";

(b) whether a copy of the said scheme in detail be placed on the Table of the House;

(c) the number of employees eligible under the said scheme; and

(d) the number of houses proposed to be constructed in the year 1986?

కార్మిక, ముద్రణ శాఖ మంత్రి (శ్రీ) పి. శివారెడ్డి :—

(ఎ) రాష్ట్రప్రభుత్వ పరిధిలో ప్రావిడెంటు ఫండ్ చందాదారులకు స్వంత యింటి పథకం క్రింద ఇండ్లను నిర్మించి యిచ్చే పథకం ఏమీ లేదు. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలలో వున్న ఉద్యోగులకు, పారిశ్రామిక కార్మికులకు తమ ప్రావిడెంట్ ఫండ్ పైకముతో ఇండ్లు నిర్మించి యివ్వాలని వుంది.

(బి) పథకం వివరాలు సభా సమక్షంలో ఉంచడమైనది.

(సి) హైదరాబాదు, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో కలిపి 60 వేల మంది కార్మికులు చందాదారులుగా వున్నారు. వారిలో సుమారు 6 వేల మంది కార్మికులు అర్హత గలవారని ప్రావిడెంటు ఫండ్ సంస్థ గుర్తించడం జరిగింది.

(డి) 1985-86,1986-87 సంవత్సరాలలో చెప్పుకోదగ్గ సంఖ్యలో కనీసం 520 మంది కార్మికులు కూడా గృహ నిర్మాణానికి ముందుకు రాలేదు. హైదరాబాదులోని ప్రాంతీయ ప్రావిడెంటు ఫండ్ కమీషనర్ వారిశ్రామిక సంస్థలకు లేఖ వ్రాసి ఈ పథకం గురించి 1987 జూన్‌లో ఒక పత్రికా ప్రకటన కూడా చేశారు. కార్మికులు తమ సంసిద్ధతను తెలుపవలసి వుంది. ఉద్యోగుల ప్రావిడెంటు సంస్థ పారిశ్రామిక కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది అయితే, పదవీ విరమణకు ముందు 10 సంవత్సరాలు, లేదా అంతకు పైబడి సర్వీసు ఉండి 1952 ఉద్యోగుల భవిష్యనిధి వివిధ నిబంధనల చట్టం వర్తించే వారికే ఉండాలి. వారి ప్రావిడెంటు ఫండు వున్న ఖాతాలో కనీసం

రూ. 15 వేల నుండి 20 వేల (రెండు వాటాలు) వరకు ఉండాలి. ఆ మొత్తంలో గృహనిర్మాణ సంస్థలు, గృహనిర్మాణ మండలాల ద్వారా ఇండ్లను నిర్మించడమవుతుంది. తాత్కాలిక పథకాల ప్రకారంగా ఆ ఇళ్లను విడివిడిగాను ఫ్లాట్లు గాను, నిర్మిస్తారు. ఒక పడక గది ఇల్లు/ఫ్లాటు రెండు పడక గదుల ఇండ్లు/ఫ్లాటుగా వాటిని నిర్మిస్తారు, ఒక పడక గది ఇల్లు/ఫ్లాటు విస్తీర్ణం దాదాపు 200 నుండి 220 చదరపు అడుగులు ఉంటుంది. ఒక గది ఇల్లు అంచనా ధర రూ. 35 వేల నుండి 40 వేలలోపు ఉంటుంది. రెండు గదుల ఇల్లు/ఫ్లాటు దాదాపు 75 వేల నుండి 80 వేల లోపు ఉంటుంది. అయితే వాటిధర వాస్తవ నిర్మాణ వ్యయంపై ఆధార పడి మారుతూ ఉంటుంది. ప్రాథమిక మొత్తం ప్రావిడెంటు ఫండులో నుండి చెల్లిస్తారు. మిగతా మొత్తము వారి యజమానుల ద్వారా కార్మికుల వేతనాలలో నుండి నెలసరి వాయిదాలలో వసూలు చేస్తారు.

ఈ ప్రాజెక్టును పోచారం గ్రామంలో వారు సేకరించిన భూమిలో నిర్మించి యివ్వటానికి హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి తన సంసిద్ధతను వ్యక్తపరిచింది. అయితే, కార్మికులు తమ సంసిద్ధతను తెలియజేయవలసి ఉంటుంది. అంటే కనీసం 500 ధరఖాస్తులు అందవలసి ఉంటుంది. పోచారం గ్రామం ఘట్‌కేసర్‌కు వెళ్ళే దారిలో ఉప్పల్ ప్రాంతం నుండి దాదాపు 10 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది.

ఇల్లు/ఫ్లాటు తీసుకోవాలనే ఆసక్తి ఉన్న కార్మికులు వారి యజమానుల ద్వారా ప్రాంతీయ ప్రావిడెంటు ఫండు కమీషనరుకు తను సంసిద్ధతను వ్యక్తపరచాలి. కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యం వారు కావాలనుకుంటే ప్రాంతీయ కమీషనరును సంప్రదించవచ్చు.

స్థలం, లేదా ఫ్లాటు కొనుగోలుకు లేదా ఇంటి నిర్మాణం కోసం ఇదివరకే అడ్వాన్సు తీసుకున్న ఉద్యోగస్థులు ఈ పథకంలో చేరేందుకు అర్హులు కారు.

శ్రీ యు. రామచంద్రరాజు :—రాష్ట్రములో వున్న వేల మంది ఉద్యోగులకు సంబంధించిన డబ్బు ఈ ప్రావిడెంటు ఫండ్ అమౌంట్, వారు కొంత భాగం డబ్బు పరిశ్రమ ఖాతాలో దాచుకునే అలవాటు వుంది. దాని ప్రకారం జంట నగరాలతోపాటు రాష్ట్రములో అనేక జిల్లాలలో వున్న పెద్ద సంస్థలలోని కార్మికులు యిళ్ళు కావాలని కోరుతున్నారు. దరఖాస్తులు పెట్టుకొన్నారు. మంత్రిగారు సభముందు ఒక వివరణ పత్రం పెట్టడం జరిగింది. అది తప్పుల తడకగా వుంది. 520 దరఖాస్తులు కూడా రాలేదన్నారు. రాష్ట్రములో మొత్తం ఎంతమంది దరఖాస్తులు పెట్టుకున్నారనే వివరణ లేదు. ఎంత మంది దరఖాస్తులు పెట్టుకొన్నారు? ఎంతమంది అర్హులో వివరాలు అందచేస్తారా?

శ్రీ పి. శివారెడ్డి :—రిపోర్టు లేకపోయినా నేను చెబుతాను, 60 వేల మంది చందాదారులు వున్నారు. వారిలో 6 వేల మందిని అర్హత గలవారుగా గుర్తించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ప్రావిడెంట్ ఫండ్ సంస్థ లేదు. కలెక్ట్‌చేసిన ఎమౌంట్ ప్రావిడెంట్ ఫండ్‌కు జమ అవుతుంది. వారి 9-30 ఉ.

డబ్బుతో కట్టించడానికి హౌసింగ్ బోర్డుకు రిఫర్ చేయడం జరిగింది. కనీసం 500 మంది కార్మికులు ముందుకు వస్తే కాలనీ ఏర్పాటు చేయటానికి వీలు వుంది.

గౌరవ సభ్యుడు :—5 వేల మంది సిద్ధంగా వున్నారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :—ప్రస్తుతం రిపోర్టు లేదు కాబట్టి ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాను

శ్రీ పి. శివారెడ్డి :— పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరం లేదు. నేను వివరంగా తెలిపాను....

(నో రిప్లయి)

Regulations of Deputation of Doctors to Foreign Countries

195—

*7141-Q- Sarvasri K. Yerran Naidu (Harischandrapuram) and G S.S. Sivaji (Sompet) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether any steps were taken so far to regulate the opportunities for Government Doctors to go to foreign countries; and

(b) if so, the particulars thereof ?

వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి (శ్రీ డి. వెంకటేశ్వరరావు) :—
(ఎ) అవునండి.

(బి) (1) పరిపాలన అవశ్యకతలను దృష్టిలో వుంచుకొని పరిమితంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను జారీ చేయటం జరుగుతున్నది.

(2) ఎవరేని డాక్టరు డబ్బుగడించడానికి విదేశాలకు వెళ్లదలిస్తే, ఆయన తన ఉద్యోగానికి రాజీనామా చేసి, వెళ్ళే స్వేచ్ఛ ఆయనకు ఉన్నది.

(3) ఒక డాక్టరు గైరుహాజరై అనుమతి లెకుండా విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్ళినట్లయితే సి.సి.ఎ నియమావళి క్రింద ఆయనపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

(4) డాక్టర్లు విదేశీ ఉద్యోగ విభాగంలో తమ పేర్లు నమోదు చేసుకొనేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొనే తేదీ నాటికి కనీసం 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి వున్నట్లయితే వారు నో అబ్జెక్షన్ సర్టిఫికెటు పొందడానికి అర్హులై వుంటారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— సర్వీసులోవున్న డాక్టర్లు విదేశాలకు వెళ్ళినందువల్ల మన ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనికి అంతరాయం కలుగుతున్నమాట వాస్తవమా? విదేశాలకు వెళ్ళినప్పుడు ఇక్కడ పనులకు ఆటంకం లేకుండా వుండటానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు ఏమీ చేయడం జరుగుతున్నది? మన

ప్రభుత్వ డాక్టర్లు ఎంత మంది విదేశాలకు వెళ్లారు ? ఎంతమంది తిరిగి వచ్చారు? నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకున్న తరువాత నిర్ణీత కాలంలో వారు తిరిగి వస్తున్నారా? వచ్చిన తరువాత ప్రభుత్వ సర్వీసులో చేరుతున్నారా లేక వేరే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్వంతంగా పెట్టుకుంటున్నారా?

శ్రీ డి. వెంకటేశ్వరరావు :— పది సంవత్సరాల వరకు గల నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కాలపరిమితి మూడు సంవత్సరాలు అయింది. దీనికి సంబంధించిన కేసుల విషయంలో 31–7–87 వరకూ డైరెక్టరేట్ క్రింద 161 కేసులు నమోదు చేయడం జరిగింది. వారిలో కొంతమంది అనాథరైజ్డ్, కొంతమంది వారికి ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ పిరియడ్‌ను ఎక్స్‌టెండ్ చేసి ఆ పరిధిలో వున్నవి వున్నాయి. కమీషనరేట్ క్రింద 4 మంది సివిల్ సర్జన్స్, 16 మంది అసిస్టెంట్ సివిల్ సర్జన్స్. యూనివర్శిటీ క్రింద 20 మంది, కమీషనరేట్ క్రింద 9 మంది ఈ విధంగా వుండటం జరిగింది. 1985లో 19 కేసులపై చర్య తీసుకోవడం జరిగింది. 86లో 20 కేసులపై, 87లో 4 కేసులపై చర్య తీసుకోవడం జరిగింది. దానికి ఒక ప్రొసీజర్ వుంది, మెమో సర్వ్ చేయాలి, రూల్స్ క్రింద ఎంక్వయిరి చేయాలి. రూల్స్‌కు భిన్నంగా ప్రవర్తిస్తే చర్య తీసుకోవాలి. రూల్స్ ప్రకారం వారిపై చర్య తీసుకోబడుతుంది. విదేశాలకు వెళ్ళినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిన అవసరం వుంది. ఖాళీలు వుంటే వెంటనే భర్తీ చేస్తామని మనవిచేస్తున్నాను.

## Conversion of 10 Bedded Hospitals Into 30 Bedded Hospital

196—

*7114 Q.-Sarvasri K. Vidyadhar Rao (Chintalapudi), T. Sitaram (Amadalavalasa) and G. Sambasiva Rao;—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that 10 bedded Hospitals have been upgraded into 30 bedded Hospitals;

(b) if so, the number of Hospitals converted into 30 bedded Hospitals and the stage at which they stand at present;

(c) the number of such Hospitals taken up in West Godavari District and completed and yet to be start functioning; and

(d) the reasons for not commissioning the completed hospitals and when they are likely to start functioning?

(డా. డి. వెంకటేశ్వరరావు):—

(ఎ) (బి) (సి) (డి) వివరణ సభా సమక్షంలో ఉంచడమయింది.

నగరంలోని దబీర్‌పూరా 8 పడకల ఆసుపత్రిని, మెదక్ జిల్లా జహీరాబాద్ లోని 20 పడకల ఆసుపత్రిని 1986–87 సంవత్సరంలో 30 పడకల ఆసుపత్రుల స్థాయికి పెంచడమయింది. అవి ప్రభుత్వ భవనాలలో వున్నాయి. అదే

సంవత్సరంలో నగరంలోని వార్కాస్‌లో గల మరొక ఔషధశాలను 30 పడకల ఆసుపత్రిని స్థాయి పెంచడమయింది. ఈ ఆసుపత్రిని హైదరాబాదు నగరపాలక సంస్థ సమకూర్చిన అద్దె భవనంలో నడుస్తున్నది.

పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లి గూడెంలో గల 10 పడకల ఆసుపత్రిని, పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతల పూడిలోని 8 పడకల అసుపత్రిని 1987–88 సంవత్సరంలో 30 పడకలు గల ఆసుపత్రులు స్థాయి హెచ్చించడం జరిగింది. వార్డులను నిర్మించి, అదనపు సిబ్బంది మొదలైన వాటిని మంజూరు చేసిన తరువాత ఈ ఆసుపత్రుల స్థాయిని పెంచడమయింది. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరక్టరు, పరికరాలు మందులు, ఆహారం మొదలైన వాటికి కావలసిన నిధులను ఈ మధ్యనే విడుదల చేశారు. అవసరమయిన సిబ్బందిని నియమించడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టరు చర్య తీసుకుంటున్నారు.

ఇందువల్ల 1987 సెప్టెంబరు చివరి నాటికి అదనపు పడకలను ప్రారంభించ డానికి వీలవుతుంది.

శ్రీకాకుళం జిల్లా సోంపేటలో ప్రస్తుతమున్న 8 పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచడానికి గాను వార్డుల నిర్మాణం పూర్తయింది. కృష్ణాజిల్లాలోని ఉయ్యూరులో మెస్సర్సు కె.సి.పి. లిమిటెడ్ వారు 30 పడకల ఆసుపత్రికి భవనాన్ని నిర్మించారు. సిబ్బంది, మొదలయిన వాటి మంజూరు విషయం ఈ సంవత్సరంలో పరిశీలించటమవుతుంది.

(1) అనంతపురం జిల్లా ఉరవకొండలోని 8 పడకల ఆసుపత్రిని (2) ఆదిలాబాదు జిల్లా ఉట్నూరులోని 10 పడకల ఆసుపత్రిని (3) ఖమ్మం జిల్లా కొత్తగూడెంలోని 6 పడకల ఆసుపత్రిని (4) ప్రకాశం జిల్లా కందుకూరు లోని 12 పడకల ఆసుపత్రిని (5) మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి లోని 24 పడకల ఆసుపత్రిని (6) మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలోని 10 పడకల ఆసుపత్రిని (7) రంగారెడ్డి జిల్లా చేవేళ్ల లోని 6 పడకల ఆసుపత్రిని (8) వరంగల్లు జిల్లా ఏటూరు నాగారంలోని ఔషధశాలను (9) ప్రకాశం జిల్లా మార్కాపురం లోని 8 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రుల స్థాయికి పెంచడానికి అవసరమైన వార్డుల నిర్మాణం పని కొనసాగుతున్నది. నిర్మాణం పని పూర్తయిన వెంటనే సిబ్బంది పరికరాలు మొదలైన వాటిని మంజూరు చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది.

85 ఆసుపత్రులను అభివృద్ధి పరచడానికి గాను రూ. 473 లక్షల అంచనా మొత్తాన్ని 28–3–87 తేది ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ (సి2) శాఖ ఎం.ఎస్. నెం. 283 జి.ఓ.లో ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆసుపత్రులన్నీ 30 పడకల స్థాయి లోనే వున్నాయి. వీటిని 30 పడకల ఆసుపత్రుల స్థాయికి పెంచే దృష్టితో ఈ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. వాటిలో 53 ఆసుపత్రుల భవనాల నిర్మాణం పని ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తిచేయాలని మిగిలిన 32 ఆసుపత్రుల భవన. నిర్మాణాల. పని 1989, మార్చి చివరినాటికి పూర్తి చేయాలని ఉద్దేశించడమయింది. ఈ పనుల జాబితాను వరుసగా 1వ అనుబంధం 2వ అనుబంధంలో ఇవ్వడమయింది. ఈ నిర్మాణం పని పూర్తయిన వెంటనే అదనపు సిబ్బంది, పరికరాలు, మొదలైన

వాటి మంజూరు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ 85 ఆసుపత్రుల స్థాయిని పెంచినందున 1504 పడకలు ఏర్పడతాయి.

పశ్చిమ గోదావరికి సంబంధించినంత వరకు పైన పేర్కొన్న జి.ఓ.లో ఈ పనులను ఇప్పటివరకు మంజూరు చేయటం జరిగింది.

(1) భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 14 పడకల వార్డు నిర్మాణం (1987-88).

(2) పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 22 పడకల వార్డు, ఆపరేషను థియేటరు నిర్మాణం (1937–88, 1938-89).

డా. డి. వేంకటేశ్వరరావు,
వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి.

ANNEXURE-I

UPGRADATION OF TALUK HOSPITALS AND TALUK DISPENSARIES TO 30 BEDS HOSPITALS—TO BE COMPLETED BY MARCH, 1988

| *Sl. No.* | *Name of the Hospital* | *Proposal* | *Estimates Rs. in lakhs* | *Remarks* |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| *I.* | *Srikakulam.* | | | |
| 1. | Govt. Dispensary, Pondur (10) | Construction of 20 beds ward | 4.00 | |
| *II.* | *Vizianagaram.* | | | |
| 2. | Govt. Hospital, S.Kota (10) | 20 beds ward | 4.00 | |
| 3. | Govt. Hospital, Bobbili (15) | 15 beds ward | 3.00 | |
| 4. | Govt. Hospital, Chipurupalli (10) | 20 beds ward | 4.00 | |
| *III.* | *Visakhapatnam.* | | | |
| 5. | Govt. Hospital, Chodavaram (24) | 6 beds ward | 1.20 | |
| 6. | Govt. Hospital, Bheemunipatnam (16) | 14 beds ward | 2.80 | |

| (1) | (2) | (3) | (4) | (5) |
| --- | --- | --- | --- | --- |
| *IV.* | *East Godavari.* | | | |
| 7. | Govt. Hospital, Pithapuram (18) | 12 beds ward | 2.40 | |
| 8. | Govt. Hospital, Prathipadu (10) | 20 beds ward | 4.00 | |
| V. | *West Godavari.* | | | |
| 9. | Govt. Hospital, Bhimavaram (16) | 14 beds ward | 2.80 | |
| *VI.* | *Krishna.* | | | |
| 10. | Govt. Hospital, Gannavaram (10) | 20 beds ward | 4.00 | |
| 11. | Govt. Hospital, Jaggaiahpeta (14) | 16 beds ward | 3.20 | |
| *VII.* | *Guntur.* | | | |
| 12. | Govt. Hospital, Gurzala (20) | 10 beds ward | 2.00 | |
| *VIII.* | *Prakasham* | | | |
| 13. | Govt. Hospital, Darsi (10) | 20 beds ward | 4.00 | |
| *IX.* | *Nellore* | | | |
| 14. | Govt. Hospital, Udayagiri (12) | 18 beds ward | 3.60 | |
| 15. | Govt. Hospital, Atmakur (10) | 20 beds ward | 4.00 | |
| 16. | Govt. Hospital, Kovvur(10) | 20 beds ward | 4.00 | |
| 17. | Govt. Hospital, Sulurpet(10) | 20 beds ward | 4.00 | |
| 18. | Govt. Hospital, Rapur (20) | 10 beds ward | 2.00 | |
| 19. | Govt. Hospital, Vakadu (10) | 20 beds ward | 4.00 | |
| X. | *Chittoor.* | | | |
| 20. | Govt. Hospital, Bangarupalem (15) | 15 beds ward | 3.00 | |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| XI. | *Cuddapah* : | | |
| 21. | Govt. Hospital, Jammalamadugu (20) | 10 beds ward | 2.00 |
| 22. | Govt. Hospital, Kamalapuram (15) | 15 beds ward | 3.00 |
| 23. | Govt. Hospital, Sidhout (15) | 15 beds ward | 3.00 |
| 24. | Govt. Hospital, Lahkireddipalle (10) | 20 beds ward | 4.00 |
| *XII.* | *Ananthapur*: | | |
| 25. | Govt. Hospital, Madakesira (18) | 12 beds ward | 2.40 |
| *XIII.* | Kurnool : | | |
| 26. | Govt. Dispensary, Atmakur (10) | 20 beds ward | 4.00 |
| 27. | Govt. Hospital, Alur (10) | 20 beds ward | 4.00 |
| 28. | Govt. Hospital, Koilkuntla (16) | 14 beds ward | 2.80 |
| XIV. | *Mahboobnagar*: | | |
| 29. | Govt. Hospital, Nagarkurnool (22) | 8 beds ward | 1.60 |
| 30. | Govt. Hospital, Kolhapur (12) | 18 beds ward | 3.60 |
| 31. | Govt. Hospital, Shadnagar (12) | 18 beds ward | 3.60 |
| 32. | Govt. Hospital, Maktal (16) | 14 beds ward | 2.80 |
| 33. | Govt. Hospital, Kodangal (18) | 12 beds ward | 2.40 |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| *XV. Medak*: | | | | |
| 35. | Govt. Hospital Ramayampet (10) | 20 beds ward | 4.00 | |
| *XVI. Nizamabad*: | | | | |
| 36. | Govt. Hospita', Armoor(20) | 10 beds ward | 2.00 | |
| *XVII. Adilabad* : | | | | |
| 37. | Govt. Hospita', Mudhol (20) | 10 beds ward | 2.00 | |
| 38. | Govt. Hospita', Chinnur (20) | 10 beds ward | 2.00 | |
| 39. | Govt. Hospital, Sirpur (10) | 20 beds ward | 4.00 | |
| *XVIII. Kareemnagar*: | | | | |
| 40. | Govt. Hospital, Sultanabad (16) | 14 beds ward | 2.80 | |
శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— నేను క్లుప్తంగా చెబుతాను. ఈ ఫ్యాక్టరీ సంతృప్తికరంగా పని చేయనందున 1981-82లో చాలా తక్కువ మొత్తం అంటే రూ. 29,000.00 లు లాభం రావడం తప్ప—ఈ ఫ్యాక్టరీకి ఎల్లప్పుడూ నష్టాలు వస్తున్నాయి, ఈ ఫ్యాక్టరీ 1985, ఏప్రిలు నుండి లాకౌటులో వుంది. వివిధ కార్మిక సంఘాలు, ఇతరుల నుండి విన్నపాలు అందిన మీదట, శాసనసభలో చర్చ జరిగిన మీదట, ఎంప్లాయీస్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు రాష్ట్రప్రభుత్వం కృషిచేసింది. ఈ కంపెనీ మేనేజింగు డైరెక్టర్‌గా పనిచేసేందుకు ఒక ఐ. ఏ. యస్. అధికారిని వేయడం జరిగింది. స్టేటుగవర్నమెంటు నాలుగున్నర కోట్ల రూపాయలు లోను యివ్వడానికి అనుమతి యిచ్చారు. కమ్మర్షియల్ బ్యాంకుల నుంచి 5 5 కోట్ల రూపాయలు లోను తీసుకోవలసి ఉంది అన్నారు. నేషనల్ బ్యాంకుల లోను యివ్వాలంటే ఐ. ఆర్. డి. బి. కాని, ఐ. డి. బి. ఐ. కాని వైబుల్ సర్టిఫికెట్ యివ్వవలసి వుంటుంది. కంపెనీ తిరిగి ప్రారంభించడానికి సంబంధించి సమగ్రమైన అధ్యయనం చేయడానికి కోయంబత్తూరులోని సౌత్ ఇండియా టెక్స్‌టైల్ రీసెర్చి అసోసియేషన్ (సిట్రా) ను రిపోర్టు యివ్వమని అడగడం జరిగింది. వారి రిపోర్టులో 11 కోట్ల రూపాయల టర్నోవరు వలన నష్టాలు వస్తున్నాయి కాబట్టి 33 కోట్ల రూపాయలకు పెంచాలి అని, ఆ విధంగా పెంచితే 40 లక్షల రూపాయల వరకే లాభము వస్తుందనియు, వర్కర్సు ఎక్కువగా ఉన్నారని వారిని తగ్గించాలని, మొత్తం ఏడు రోజులూ, రోజుకు మూడు షిప్టులు చొప్పున యూనిటును పని చేయించడం మొదలైన విషయాలను సిట్రా సూచించింది ; అప్పుడే లాభాలు రావడానికి వీలు ఉంటుందని ఆ రిపోర్టులో సూచించింది. కాని యార్నులో మార్పు వచ్చింది కాబట్టి డిమాండు లేదని కూడా చెప్పారు. 33 కోట్ల రూపాయలు టర్నోవరు ఉండి బట్టలు తయారు చేసినా అవి అమ్ముడు పోతాయని నమ్మకం లేదని కాబట్టి ఫ్యాక్టరీ నడవడం అనేది వైబుల్ కాదని కూడా ఆ రిపోర్టులో చెప్పడం జరిగింది. ఐ.డి.బి.ఐ; ఐ.ఆర్.బి.ఐ. వైబుల్ సర్టిఫికెట్స్ యివ్వలేదు. అందువలన బ్యాంకుల వారు లోన్సు యివ్వడానికి ముందుకు రాలేదు. 10 కోట్ల నుంచి 22 కోట్ల రూపాయలు కావాలి అని అన్నారు. 9-7-1987 వ తేదీన వైబుల్ కాదని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశమై లిక్విడేట్ చేయాలని, వాలంటరీ వైండ్ అఫ్ చేయాలని నిర్ణయము చేస్తూ 21-9-1987 వ తేదీన షేరుహోల్డర్సుకు ఎక్స్‌ట్రార్డనరీ మీటింగు అని కన్‌వే చేశారు. క్రెడిటార్సు మీటింగు శ్రీ మోహనరావు అధ్యక్షతన నియమించి ఏర్పాటు చేశారు. యింతలో ఎంప్లాయీస్ పక్షను కమిటీ ఫార్మ్ అయి రిట్ పిటీషను నెం. 8604/87 హైకోర్టులో వేయడం జరిగింది. హైకోర్టు దాని మీద ఇంజక్షను ఆర్డరు యివ్వడం జరిగింది. యిది డిస్పైడు అయ్యేలోపల అక్కడున్నటువంటి మెటీరియల్ షిఫ్టు చేయకూడదని, లిక్విడేషను మీటింగు జరుపకూడదని హైకోర్టు ఇంజక్షను ఆర్డరు యిచ్చింది కాబట్టి ప్రభుత్వం పరంగా ఏ నిర్ణయం చేయకూడదని కాబట్టి కోర్టులో ఈ విషయం ఉంది కాబట్టి

సబ్ జుడిస్ కనుక యిక్కడ చర్చించకూడదని కాబట్టి హైకోర్టులో ఈ కేసు డిస్పోజు అయ్యేంతవరకు దీనిని యిక్కడ చర్చించకూడదు.

శ్రీ యం. బాగారెడ్డి :— మంత్రిగారు ఒక మాటతో సబ్ జుడిస్ అంటూ చెప్పడం అంత న్యాయం కాదు. లా మాకు కూడా అంతో యింతో తెలుసు. అధ్యక్షా, రాష్ట్రములో యిది ఎంతో ప్రాముఖ్యమైన ఇండస్ట్రీ. మేము 24 అక్టోబరు నాడు ముఖ్యమంత్రిగారు అపొజిషను లీడర్సు అందరిని సమావేశపరిచి స్ట్రా రిపోర్టు చూడమని మాకు చెప్పడం జరిగింది. నవంబరు 3వ తేదీన నేను, రాఘవరెడ్డిగారు, రాజేశ్వర రావు గారు, విద్యాసాగరరావు గారు కూడా వెళ్ళి రిపోర్టు చూడడం జరిగింది. అక్కడ రిపోర్టు చూసిన తరువాత అందరితో మాట్లాడిన తరువాత మంత్రిగారు రిపోర్టు చదివాను డిమాండు లేదని ఏ విషయం అయితే చెబుతున్నారో అది శుద్ధ అబద్ధమని అప్పుడున్నటువంటి సెకను వారు, వర్కర్సు గాని, మేనేజిమెంటు వారు గాని చెప్పినటువంటి విషయం. 26-11-1984 లే ఆఫ్ జరిగితే 26-4-1985 వ తేదీ నాడు లాకౌట్ జరిగితే ఈ రెండు కూడా ఇల్లీగల్ అని డిక్లేరు చేయడం జరిగింది. లేఆఫ్, లాకౌట్ డిక్లేరు చేయబడింది. ప్రభుత్వము దీనిని టేక్ ఓవర్ చేసుకుంది. ఎన్ని షేర్సు ఉన్నాయి, ప్రభుత్వ షేర్సు ఎన్ని, నిజాం ట్రస్టు షేర్సు ఎన్ని, యితరులవి ఎన్ని షేర్సు ఉన్నాయనేది సమస్య కాదు. యిది టేక్ ఓవరు చేసిన ఇండస్ట్రీ. అక్కడ నుంచి వర్కర్సు వచ్చి అన్ని పార్టీలను కలిస్తే 21-11-1985 వ తేదీ నాడు ముఖ్యమంత్రి గారిని కలిసే కార్మికులకు జీతభత్యాలకు నష్టము రాని విధంగా చేస్తామని, మిల్లును తొందరగా తెరిపించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఫోటో కూడా తీయడం జరిగింది. మంత్రిగారు అప్పుడున్నటువంటి వారు కూడా రెండవసారి ప్రామిస్ చేయడం జరిగింది. ఒకటవ తేదీ మే నెల నాడు పేపర్సులో మే డే కానుకగా ఈ ఫ్యాక్టరీని తెరిపించడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన విధంగా—ఆల్కహాల్ పైన, సారాయి పైన ఆధారపడి ఉంది. దీనిని యింతకు పూర్వము ప్రభుత్వము సరఫరా చేసినది. స్ట్రా రిపోర్టులో 17,000 లీటర్లు నుంచి 22,000 లీటర్లు కావాలని చెప్పారు. అంత అవసరం లేదు, 13,000 లీటర్సు అవసరం ఉంటుంది. ఈ ప్రభుత్వము యిప్పుడు సారాయి పైన వచ్చే ఆదాయం పైన పైన బ్రతుకవలసిన పరిస్థితి వచ్చింది. ఈ ఆదాయం రాకపోతే 800, 900 కోట్ల రూపాయలు దాకా ప్రభుత్వానికి నష్టము వస్తుంది. ఆల్కహాల్ సప్లయి ఆగినందువలన ఈ ఫ్యాక్టరీ మూతపడింది. మేము ఆ ఫ్యాక్టరీ పోయి చూసి వచ్చినాము. సగము బట్ట మెషిన్ మీద అట్లాగనే ఉంది. మెషిన్సు మంచి కండీషన్సులో ఉన్నాయి. ఏసియాలో కెల్లా అన్నింటి టెక్స్‌టైల్ మిల్స్ కంటె చాలా ఉన్నతమైన ఉచ్చమైన టెక్స్‌టైల్ మిల్లు అని టెక్నీషియన్లు చెప్పారు. కావలసినంత డిమాండు ఉందని చెబుతున్నారు. మంత్రిగారు ఆ విధంగా ఉంటే చాలా విచారంగా వుంది. లిక్విడేట్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలు

తున్నారు. నడిపించే అవకాశాలున్నాయి, నడిపించవలసిన అవసరం ప్రభుత్వ మునకు ఎంతైనా ఉంది. ఇది ఎట్లా వుందంటే 'అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు' అనే సామెతగా వుంది. ఇపుడు
10-30 a.m. ముఖ్యమంత్రిగారు వుంటే ఏదో ఒక విషయం తేలిపోయేది. అక్కడున్న ఆట్టనయినా అమ్మడుచేసి, వారికి జీతభత్యాలు వచ్చే ఏర్పాట్లు చేస్తే బాగుంటుం దని వర్కర్సు హైకోర్టుకు పోతే ఇపుడు చెప్పినట్లుగా, ఇది అమ్మకూడదు, ఇమ్మూవబుల్ ప్రాపర్టీ లిఫ్ట్ చేయకూడదు అని స్టే తెచ్చి మరల రినోవేట్ చేయ కూడదని అన్నారు. ఇది 4 వేల కుటుంబాల జీవితాలతో సంబంధించిన వ్యవస్థ. యింకో 20 వేల మంది కుటుంబాలు — కుటుంబానికి నలుగురు సభ్యుల చొప్పున వున్న—మొత్తం 25 వేల మందికి గత 4—5 సంవత్సరాల నుండి జీతభత్యాలు లేవు. ముఖ్యమంత్రిగారు దయచేసి ఒక నెల జీతం యిచ్చారు. కొన్నాళ్లుగా చెప్పుతూ వుంటే ఏమీ లాభము కనబడలేదు. ఈ ఫ్యాక్టరీని నడిపించాలో డిపార్టుమెంటుకు దృఢమైన సంకల్పం వుంటే, దానికి కావలసిన వేస్ ఎండ్ మీన్స్ వున్నాయి. నావలలింది ఏమిటంటే, ముందు ప్రభుత్వానికి దీన్ని నడిపించాలనే నిర్ణయం కావాలి. కేంద్ర ప్రభుత్వము 1987లో సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ ఆక్టు ఒకదానిని పాస్ చేసింది. ఆ ఆక్ట్ ప్రకారం ఒక బోర్డును ఏర్పాటు చేస్తున్నారు. ఆ ఆక్టులోని సెక్షన్ 4 ప్రకారం బోర్డును నియమించారు. ఆక్టులోని పేజీ 10 ప్రకారం, ప్రభుత్వము ఇటువంటి సిక్ మిల్లులను బోర్డుకు రెఫర్ చేస్తే, వారు తీసుకోవడం జరుగుతుంది. ఇది ప్రభుత్వానికి తెలియజేయవలసిన అవసరం కూడా లేదు. 'ఎందు కంటే జూన్ 1987లోనే ఈ ఆక్టు వచ్చింది. వారు రెడ్డీగావున్నారు. మీ కోర్టులో కాల్ పెట్టుకొని, మంత్రిగారు 'తీసుకోలేదు' అని అంటే ఈ ప్రభుత్వానిది తప్పని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఆ నిర్ణయం తరువాత జరుగుతుంది. ముందు మీ ప్రపోజల్ పెట్టండి.

శ్రీ ఎం. నాగారెడ్డి :— ఏపోజిషన్ లీడరు అక్కడకు పోయినప్పుడు కృత నిశ్చయంతో. చిత్తశుద్ధితో ఈ ఫ్యాక్టరీని ఏ విధంగా నడిపించాలని అక్కడ వాళ్ళతో మాట్లాడటం జరిగింది. మాట్లాడిన తరువాత ఏ విధంగా నడిపించాలో వారు ప్రభుత్వానికి ఒక రిపోర్టును యివ్వడం జరిగింది. ఆ రిపోర్టుకు రిప్లయిలేదు. పరిశీలనా లేదు. దానితో ఏమి తప్పులున్నాయో కూడా తెలియదు. ఇపుడు ప్రభుత్వము 4 1/2 కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పడంజరిగింది. దానిని మీరు యివ్వడానికి తయారుగా వుంటే, నేను చెప్పిన ఈ యాక్టు క్రింద ప్రభుత్వం ప్రపోజల్ పెడితే, మేమందరం ప్రయత్నంచేస్తాము. లాభం వుంది దీనివల్ల లాభము పడవలసింది ఆఫీసర్లకూ వుంది, ప్రభుత్వానికి వుంది. ఇది ప్రభుత్వ విషయమే కాకుండా, 24—25 వేల కార్మికులకు సంబంధించిన విషయం. ముఖ్యమంత్రిగారు వుంటే ఇప్పుడే నిర్ణయం తీసుకొనే వారు. కేంద్ర ప్రభుత్వములోని బోర్డుకు దీన్ని

రెఫర్ చేయాలని కోరుతున్నాను. రెఫర్ చేయకుండా, లిక్విడేట్ అని అంటే 'అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదు' అనే ధోరణిలో ప్రభుత్వముంటే, ఈ రాష్ట్రములో పరిశ్రమలు నడపడం కష్టమని....

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు లేరు. వారు లేనప్పుడు, ఎంత చెప్పినా అరణ్య రోదనే అవుతుంది. కనుక ముఖ్యమంత్రిగారిని పిలిపించే ఏర్పాట్లు చేయండి. ఎందుకనగా ఇది లాంగ్ పెండింగ్ ఇష్యూ కాబట్టి, దయచేసి పిలిపించండి.

మిస్టర్ స్పీకర్ :— వారు మాట్లాడేటప్పుడు ఇంటరప్టు చేయకూడదు. సమస్య పరిష్కారము కావాలనే, ఎన్నోసారులు దీన్ని అడ్మిట్ చేశాము. రిపీట్ చేయవద్దు. మధ్యలో ఇంటరప్ట్ చేయవద్దు. ఇంకా 3-4గురు మాట్లాడడానికి వున్నారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇందులో ఎన్నో లోపాలున్నందువల్ల లాస్ వచ్చి వుండవచ్చు. ఈ పరిశ్రమవల్ల......

మిస్టర్ స్పీకర్ :— విద్యాసాగరరావు గారు, శ్రీరాములు గారు చర్చించడం జరిగింది. సజెషన్స్ కావాలి. దీని విషయంలో ప్రభుత్వ దృష్టికి ఏమి తెస్తున్నారు? అది చెప్పండి. ప్రపోజల్ ఏమి పెడుతున్నారు? Your suggestions or proposals would be taken into consideration, by the Government

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఒకటి చిత్తశుద్ధితో ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారు. ప్రభుత్వము దానికి వేరే విధంగా, ఈ పరిశ్రమకు డిమాండు లేదని, ఇది లాభములో నడవదని సృష్టిస్తే, ఆ వాదన నిరాధారమైన వాదనయని, మాకు అక్కడ చెప్పారు. దీనికి వే అవుట్ చూడడానికి మంత్రిగారు నిర్ణయం తీసుకొనే పరిస్థితిలో వున్నారో లేదో తెలియదు. ముఖ్యమంత్రిగారు వుంటే నిర్ణయం తీసుకొనే వారు.

మిస్టర్ స్పీకర్ :— మీ ప్రపోజల్ అందరికీ సంబంధం వుంది. The Chief Minister has delegated alseady that subject to this Minister and any suggestion or proposal given by you would be taken into conderation by the Government.

శ్రీ ఎ. నరేంద్ర :—ఇది మేజర్ ఇష్యూ, సమాధానము మాత్రమే చెప్పారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :—1987లో కేంద్ర ప్రభుత్వము ఆమోదించిన సిక్ ఇండస్ట్రీస్ కంపెనీస్ యాక్టులోని సెక్షన్ 15 ప్రకారం, స్టేట్ గవర్నమెంటు ఈ సిక్ ఇండస్ట్రీని కేంద్రములోని బోర్డుకు రెఫర్ చేయవలసి వుంటుంది. ఇది కోర్టు స్టేలో వుంది, మేము రెఫర్ చేయము అని అనకుండా, కోర్టు స్టే కాపీ నా

దగ్గర కూడా వుంది. అందులో క్రిస్టల్ క్లియర్‌గా వుంది. మిస్-ఇంటర్‌ప్రింట్ చేసి, తీసుకొనలేమని చెప్పవద్దు. నాలుగున్నర కోట్ల రూపాయలు కమిట్ చేశాము, మేము ఈ సహాయంచేశాము, ఈ పరిశ్రమను తీసుకోండి అని చెబితే, చాలు. అక్కడున్న కార్మికులు 3-4 సంవత్సరాల నుండి జీతాలులేక, అష్ట కష్టాలు పడుతున్నారు. ఆ కష్టాల నుండి బయట పడడానికి మార్గం ఇదొక్కటే. కనుక, మంత్రిగారు దీన్ని బోర్డుకు రెఫర్ చేయాలని కోరుతున్నాను.

10-40 a. m. శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :—అధ్యక్షా, అక్కడ ఎసిటేటు యార్న్ ఫాబ్రిక్సుకి ఇంతకుముందు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు 125 పర్సంటు ఎక్సయిజు డ్యూటీ వేసే వారు. ఇప్పుడు దీనిని 20 పెర్సంటు తగ్గించేశారు, కాబట్టి ఇతర దేశాల నుంచి ఇది కూడా ఇంపోర్టు అవుతూ ఉంది; ఈ ఎసిటేటు ఫాబ్రిక్స్. వాళ్ళు ఇండియాలో అమ్మే రేటు ఇక్కడ మన ప్రొడక్షనుకి కావడం లేదు, కాబట్టి ఈ ఎసిటేటు యారన్‌కి డిమాండు పడిపోయింది; మన ఇండియాలో, లోకల్‌గా మనం మాన్యుఫేక్చర్ చేస్తే వాళ్ళకన్న కూడా మన ప్రొడక్షన్ కాస్టుకి అమ్మిన కూడా ఇంకా ఎక్కువ రేటు ఉంది కాబట్టి కొనేవాళ్లు లెకుండా పోయారు; ఇది ఫస్టు పాయింటు. రెండవది ఇక్కడ లాకౌట్ ఇల్లీగల్ అని చెప్పి అన్నారు. హైకోర్టు వాళ్ళు కూడా స్టే ఇవ్వడం జరిగింది. దీనిమీద హైకోర్టు జూన్ 85 లో స్టే కూడా ఇచ్చారు. లాకౌట్ ఇల్లీగల్ కాదు అని చెప్పి అని. దాని తరువాత 85 లోనే మనం ఈ ఫ్యాక్టరీని లాకౌట్ చేశాము కాబట్టి, ఇప్పుడు మన నాగారెడ్డిగారు చెప్పిన ఫక్టు రావడం జరిగింది. ఇప్పుడు లేటెస్టుగా వచ్చింది అది. కాబట్టి దానికి రిఫరు చేసినా కూడా అది కూడా ఏమీ చేయలేని పరిస్థితి కూడా ఉంది కాబట్టి దీనిని బోర్డు ఆఫ్ డైరెక్టర్సు వారు నిర్ణయించుకోవచ్చు, దీనిని లిక్విడేట్ చేయాలని చెప్పి బోర్డు ఆఫ్ డైరెక్టర్సు వారు 9-7-87 నాడు వారు నిర్ణయించుకున్నారు. ప్రభుత్వం డైరెక్షన్ కూడా ఇందులో కూడా ఏమీ లేదు. ఫ్యాక్టరీలో ఉండే పరిస్థితులను బట్టి, ఆ మెషినరీ అంతా ఓల్డు మెషినరీ అయిపోయింది కాబట్టి దానితో వర్కు చేస్తున్న కూడా లాభాలు రావు అనే ఉద్దేశంతోనే-దాదాపు 15 కోట్లు లైబిలిటీస్ ఉన్నాయి, దీనికి అప్పులు ఉన్నాయి. అందువల్ల ఈ అప్పులు పెరగడమేగాని లాభాలు రావు అని సిట్రా వాళ్ళు కూడా రిపోర్టు ఇచ్చారు. దాని తరువాత ఎసిటేటు యారన్‌కి డిమాండు కూడా పడిపోయింది. ఈ పరిస్థితులలో దీనిని అటు ఎంప్లాయీస్ దృష్టిలో గాని లేదు ఇటు కంపెనీ దృష్టిలో గాని ప్రభుత్వం దృష్టిలో గాని ఇంతకన్న మించి ఏమీ కాదు చేయలేము అనే పరిస్థితిలో విధిలేని పరిస్థితిలోనే ఆ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు వాళ్ళు లిక్విడేషన్‌కి మీటింగు కాల్‌ఫర్ చేశారు, ఈ లోపలనే హైకోర్టుకు పోయి స్టే హైకోర్టులో పెండింగు ఉంది కాబట్టి హైకోర్టు ఏమి డిసైడు చేస్తుందో దానిని మేము పరిశీలించవలసిన అవసరం ఉంది కాబట్టి దాని తరువాతనే

ఎలా నిర్ణయం చేయాలి ఏమి నిర్ణయం చేయాలి అనినా విలు వడుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఇప్పుడు ఒకటే సింపిల్ క్వశ్చన్. బాగారెడ్డిగారు మీరు రిఫర్ చేయండి అని చెబుతున్నారు. రిఫర్ చేయండి. మీరు డిటేల్సులోనికి పోనవసరం లేదు. అల్టిమేటుగా గవర్నమెంటాఫ్ ఇండియా ఏమి డెసిషన్ తీసుకుంటుందో. మనమే ఎందుకు కన్‌క్లూజన్‌కి రావాలి? బాల్ సెంట్రల్ గవర్నమెంటులో ఉండనివ్వండి. మన బాధ్యత తప్పుతుంది కదా సిక్ ఇండస్ట్రీస్ ఏక్టు ప్రకారం సెంట్రల్ గవర్నమెంటు సిద్ధముగా ఉంది తీసుకోడానికి, తీసుకోనివ్వండి, ఆ కష్టనష్టాలు ఆ అమ్మడు, సేల్సు అన్ని వారే ఎగ్జామిన్ చేస్తారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఆ ఏక్టు వచ్చిన తరువాత ఆ ఏక్టును పరిశీలించిన తరువాతనే, బోర్డు ఆఫ్ డైరెక్టర్సుకి ఇచ్చినా కూడా. . . . .

మిస్టర్ స్పీకర్ :— సెంట్రల్ గవర్నమెంటు దగ్గర చాల డబ్బు ఉంది. వాళ్లు ఎంతైనా డబ్బు ఖర్చు పెట్టుకోవచ్చు. అపోజిషన్ లీడరుగారు చెప్పినప్పుడు మీరు మేము కూడా ప్రయత్నం చేస్తాము మీరు రిఫరు చేయండి అని అంటున్నారు. రిఫర్ చేస్తే నష్టము ఏమి ఉంది?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అది చదివే వారికి ఇచ్చినా కూడా ఎటువంటి లాభము ఉండదని చెప్పి ఆ అభిప్రాయానికి రావడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— నేను దీనికి ప్రెసిడెంటును. నేను మొకటి సిగ్నేదరిని నేను మనవి చేస్తాను. ఇప్పుడు ఇన్ని సంవత్సరాల తరువాత చివరికి ఎన్నో ప్రకటనలు చేసి కార్మికుల కంఠము మీద కత్తి ఒక్కసారిగా వేసేయడం జరిగింది. మరి మేము కార్మికుల కోసము బ్రతుకుతాము. దీనబాంధవులము, వారికోసమే నేను వేషము కట్టాము అని అనుకుంటున్న ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే ప్రకటించారు. ఏమి అని అంటే దీనిని రిహాబిలిటేట్ చేసేటటువంటి స్కీము మేము చేపట్టబోతున్నాము. సభలో రికార్డు ఉంది. ఆ రికార్డును తమరు తెప్పించి చూడవచ్చు. ముఖ్యమంత్రిగారు ఒక రాష్ట్రానికి ముఖ్యులు అయినటువంటి వారు ఇంత గౌరవనీయము అయినటువంటి సభలో చెప్పిన మాటకు విలువ లేని దుస్థితి ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో వస్తే ఇక దీనికి దేనికి అంతు అని అడుగుతున్నాను. ఆ రోజు అన్నారు, కార్మికులకు 75 పర్సంట్ మొదటి సంవత్సరంలో ఇచ్చే విధంగా మేము చేస్తాము వాళ్ళకు అన్యాయం జరగనివ్వము. ఎక్కడికి పోయిందండి ఆ డైలాగు? రెండవ సంవత్సరము 50 శాతము ఇస్తాము. మూడవ సంవత్సరములో ఇరువది అయిదు శాతం ఇస్తాము మూడు సంవత్సరాలలో ఆ ఇండస్ట్రీని రిహాబిలిటేట్ చేస్తాము అని చెప్పేసి గొప్పగా ప్రకటించుకున్నారు. పత్రికలలో పెద్ద పెద్ద అక్షరాలతో వచ్చేటట్లు అంతక్రితమే మే 1, 86న అప్పుడు విద్యాశాఖ మంత్రిగారు అప్పుడు ఆనాడు వారు కార్మిక మంత్రిగారు. ఆ రోజున

అనేక సమావేశాలు తీసుకోవడం జరిగింది. అసలు కనివిని ఎరుగనటువంటి వింత నేను మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా. ఏ ప్రభుత్వం కూడా చేపట్టనటువంటి ఇండస్ట్రీలో యాజమాన్యంగా వారు ప్రవర్తిస్తే లేబర్ యూనియన్‌తో సంబంధాలను మంచి చేసుకోడానికి ప్రయత్నం చేస్తాయిగాని ఒక అంగీకారానికి వచ్చి ఈ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా చరిత్రలో కార్మికులకు అన్యాయం తలపెట్టింది అనడానికి ఉదాహరణ మంచిగా నాదగ్గర ఉంది. ఈ మేనేజిమెంటు ఎవరండి? ప్రభుత్వం మేనేజిమెంటుని ఏర్పాటు చేసింది. వారు యం. డి.గా హరినారాయణ గారిని పెట్టింది. సెప్టెంబరు 8వలో మంచిచెడులు తెలుసుకొని మీరు ఒక విధమైనటువంటి అంగీకారానికి రండి ఇండస్ట్రీని తెరవండి అన్నారు. జూన్ జులై వచ్చేనాటికి ఆయనను అక్కడ నుండి మార్చేశారు. ఆయన మేలోనే వెళ్ళిపోయారు. ఈ మధ్యన ఆయన లేబరు మినిష్టరుగారి సహాయంతో—ఆ రోజున అన్ని విషయాలు కూడా చర్చలు జరిపి కూలంకషంగా మాట్లాడి ఒక ఏగ్రిమెంటు డ్రాఫ్టు కూడా చేసుకోవడం జరిగింది యూనియన్‌తో, ఆ డ్రాఫ్టుకి కూడా విలువ ఇవ్వనటువంటి ప్రభుత్వం మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం ప్రభుత్వం కార్మికులకు చేస్తున్నటువంటి సేవ అని మనవి చేస్తున్నాను. దానిని ఖాతరు చేయనటు అంటి పరిస్థితి ఈ ప్రభుత్వానికి వచ్చింది. ఒకవేళ దీంట్లో నాకు ఏమి అనిపిస్తుంది అంటే ఇవి అన్ని రాజకీయ ఎత్తుగడలు ఏదో రాజకీయంగా నన్ను దెబ్బతీయాలి అనేటటువంటి ఒక కుట్ర కుతంత్రం ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి పెత్తందార్లు కొంతమంది చేస్తున్నట్టుగా నాకు అనిపిస్తుంది. అందుచేత ఒకవేళ అలాంటిది ఉన్నట్లయితే నాకు కావలసింది కార్మికుల క్షేమమే అధ్యక్షా. కార్మికుల బాగు నేను తొలగిపోతే మీకు చేస్తారని అంటే నేను ఈ రోజున అధ్యక్ష పదవికి రాజీనామా ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాను కాని ఒక షరతు. వెంటనే ఆ కంపెనీ తెరచే నిర్ణయాన్ని మీరు ప్రకటించాలి. అధ్యక్షా, నాకు పదవి ముఖ్యము కాదు. కార్మికుల జీవనము సరి అయిన పద్ధతిలో ఉండాలి అనేది. అధ్యక్షా, మనం పత్రికటించినటువంటి ఫుల్ పేజి ఎడ్వర్ టైజుమెంటుకు కొన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి.—

మిస్టర్ స్పీకర్ :— ఎడ్వర్‌టైజ్‌మెంట్లు గురించి పదే పదే ఎందుకు చెబుతారు ?

శ్రీ ఎ. నరేంద్ర:— ఎడ్వర్‌టైజ్‌మెంట్ల పేర ఖర్చు పెట్టడానికి వచ్చింది. ఫుల్ పేజీ ఎన్.టి. రామారావుగారు అన్నగారి బొమ్మ ప్రక్కన కార్మికులకు ఉపశమనం; వారి జీవితానికి సుఖాంతం చేస్తాను అని చెప్పి ఒక ఎడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చారు. ప్రారంభం అట. ఏమిటండీ ప్రారంభం ? నాకు ఇంత వరకు అర్థము కాలేదు. ఈ రోజు సబ్ జుడీస్ అని చెబుతున్నారు. సబ్ జుడీస్ ఏమిటి ? ఇప్పుడు కోర్టుకు పోయినటువంటి సంఘటన వెండి అమ్ముకుని కార్మికులకు ఇవ్వలేదు. కంపెనీలో ఉన్నటువంటి వెండిని అంతా అమ్మితే 12 లక్షల

రూపాయలు వచ్చింది. నేను తాత్కాలికంగా ఏర్పాటు చేయబడినటువంటి మేనేజింగు డైరెక్టరుగారి దగ్గరకు పోయినాను. ఆయన ఇప్పుడు ఇంకో బాధ్యత తీసుకున్నారు. సర్ సిల్కుకి ఉన్నారో లేదో నాకు తెలియదు. ఆయన ఇప్పుడు సింగరేణి కోలరీస్‌కి పోయినారు. అయితే ఆయనగారు నాకు చెప్పినమాట ఈ 12 లక్షల రూపాయలు కార్మికులకు పంచుతాము. ఏదో కొంత వాళ్లకు సంపకం చేసేందుకు ప్రయత్నం చేస్తాము అన్నారు. మోసం చేయడం ధోకా చేయడం దేనికి అని అడుగుతున్నాను. ఈ 12 లక్షల రూపాయలు వారికి ఇవ్వకుండా అఫిషియల్సుకి ఎవరికి జీతాలు రాలేదో వారికి ఇచ్చారు. వారు కూడా ఆకలితో ఉన్నారు. ఒప్పుకుంటాను. అంతకంటే చాల రోజులనుంచి సంవత్సరాలనుంచి వీరు ఆకలితో ఉంటున్నారు. వీరికి ఇవ్వలేదు. మరి అన్యాయం జరుగుతుందని కోర్టుకు పోయి ఈ కంపెనీలో ఉన్నటువంటి ఏ సామాగ్రిని అమ్మకుండా స్టే ఇవ్వాలి అన్నారు. కోర్టు దాని కోసం స్టే ఇచ్చింది. ఆ స్టే కాపీ కూడా నా దగ్గర ఉంది. కాని ఆ విషయం ఈ ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయానికి ఎక్కడ అడ్డు వస్తుంది తమరే పరిశీలించవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. మరి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఏవిధమైనటువంటి జవాబు చెబుతుంది ఇక్కడ? బాగారెడ్డిగారు చెప్పారు. అసలు దీనిని గురించి మాట్లాడడానికి వెంగళరావుగారు నన్ను కూడా పిలిచారు అధ్యక్షా. నేను కేంద్ర ప్రభుత్వానికి 10.50 a.m యీ సర్ సిల్క్ ఫ్యాక్టరికి సంబంధించిన దాని లాభనష్టాలతో ఉన్న పేపర్సుతో ఫైలు పంపడం జరిగింది. వారు ఆ పేపర్లన్నీ పరిశీలిస్తున్నామన్నారు. నిన్న కాక మొన్న మొదటి పేజీలో పేపర్లో చదివిన ప్రకారం వెంగళరావుగారు ఒక స్టేటుమెంటు యిచ్చారు. అందులో వారేమన్నారంటే యింతవరకూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి యీ సర్ సిల్క్ ఫ్యాక్టరి తెరవడం విషయంలో ఒక్క రిప్రజెంటేషన్ కూడా పంపలేదన్నారు. అట్లాగ రిప్రజెంటేషన్ పంపితే దానిమీద ఆలోచన చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాబట్టి ఎందుకు యీ రాష్ట్ర ప్రభుత్వం సిక్ ఇండస్ట్రీస్ యాక్టు క్రింద యీ ఫ్యాక్టరిని తీసుకోమని వ్రాయలేదు. ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారు యిదే సభలో ఆ ఫ్యాక్టరీ వర్కర్సు జీతాల కొరకు మొదటి సంవత్సరం 75 శాతం, రెండవ సంవత్సరం 50 శాతం, మూడవ సంవత్సరం 25 శాతం చొప్పున డబ్బు రిలీజ్ చేస్తామన్నారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెప్పింది మరచిపోయి యీరోజున యీ సర్ సిల్క్ ఫ్యాక్టరిని లిక్విడేషన్ చేయడానికి దాని బోర్డు ఆఫ్ డైరెక్టర్సు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ విధంగా చేయడానికి బోర్డు ఆఫ్ డైరెక్టర్సుతో మెజారిటీ ఉండాలని యీ ప్రభుత్వం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సును ఎక్కువ చేసుకున్నది. వారికి ఆ విధమైన నిర్ణయం తీసుకోమని చెప్పారా లేదా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— ఒక ప్రశ్నకు యింత టైము కేటాయించడం జరుగుతుంది. అయినా ఎక్కువ టైమునే యివ్వడం జరిగింది. తొందరగా సభ్యులు పూర్తిచేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. నరేంద్ర:— ఆ సర్‌సిల్క్ ఫ్యాక్టరీలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సంఖ్య ఎక్కువ చేశారు. అట్లా ఎందుకు చేశారో నేది బయటకు రావాలి.

మిస్టర్ స్పీకర్:—ప్రభుత్వానికి బాధ్యత లేదంటారా ?

శ్రీ ఎ. నరేంద్ర:- ఈ విషయంలో ఎందువల్లనో ప్రభుత్వానికి మొండిపట్టుదల ఉంది. ఫ్యాక్టరీని తెరవడానికి నిర్ణయం తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. మెషనరీ బాగూలేదని అంటున్నారు. కాని అక్కడ ఉన్న మెషనరీ 40 సంవత్సరాలు ఎడ్వాన్సు టెక్నాలజీతో అక్కడ కెమికల్ యూనిట్ ఉన్నదన్నారు. దేశంలో ఎక్కడ కెమికల్ యూనిట్ కావాలన్నా అక్కడ ఉన్న టెక్నీషియన్స్‌తో చేయించుకుంటున్నారు. దాని గుడ్‌విల్ మాత్రం ఫ్యాక్టరీకి వస్తున్నది. అంత అడ్వాన్సుతో ఉన్న కెమికల్ యూనిట్‌ను భూస్థాపితం చేస్తున్నారు. ఇపుడు బాగారెడ్డిగారు సరైన ప్రతిపాదన చేసారు. సిక్ ఇండస్ట్రీ యాక్టు క్రింద వచ్చిన బోర్డును యిక్కడ ఫ్యాక్టరీని పరిశీలించమని వ్రాయండి. అంతేగాని తొందర తొందరగా లిక్విడేట్ చేసే ఆలోచనకు స్వస్తి చెప్పండి. అక్కడ కార్మికులందరికీ అవసరమైన డబ్బును 4.80 లక్షల రూపాయలను యివ్వడానికి 1986 ఏప్రిల్‌లో కాబినెట్ డెసిషన్ కూడా ఉంది. అందులో 60, 70 లక్షలు యిస్తామన్నారు కాని 14, 15 లక్షలు మాత్రం యిచ్చి మిగతా డబ్బు టాక్సులకు, ఎలక్ట్రిసిటీకి కట్టడం జరిగింది కాని కార్మికులు మాత్రం ఆకలితో బాధలు పడుతున్నారు. కాబట్టి 8 నెలల జీతం సంపడా ఎడ్వాన్సు చెల్లించి కేంద్రప్రభుత్వానికి యీ సిక్ ఇండస్ట్రీని తెరవడానికి వ్రాయాలి. ఇది కోర్టులో ఉందని అడ్డంపెట్టుకొని ఫ్యాక్టరీ తెరవకపోతే యిది కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అవుతుంది కాబట్టి అలా కాకుండా మంచి నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— ఇపుడు సర్‌సిల్క్ ఇండస్ట్రీ పునరుద్ధరణ సమస్య ఏ దశకు వచ్చిందంటే రాజకీయాలతో ముడిపెట్టకుండా యీ రాష్ట్రి పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేయడం విషయంలో ఒక ప్రశ్నగా తయారు అయింది. మంత్రిగారు యిది వరకూ చెప్పారు; ఇపూడూ చెబుతున్నారు. ఆ పరిశ్రమలో టెక్నాలజీ అవుట్ మోడెట్ మరియు ఉత్పత్తులకు మార్కెటు లేదు అంటున్నారు. కాని మేము ఎంక్వయిరీ చేసిన తరువాత ఆనాటి లేబరు మినిస్టరు సమక్షంలో చర్చించిన మీదట అది ఆధునిక పరిశ్రమలలో ఒకటని దాని ముడి సరుకుకు మార్కెటు దొరుకుతున్నదని. కాని బిర్లాలు కావాలని ముడిసరుకు కొనుగోలులో, అమ్మేటపుడు కావాలని నష్టాలు కాగితాలమీద చూపించారు. కాని అక్కడ బ్రహ్మాండమైన లాభాలు వచ్చాయి. ఈ దగాచేసిన గుత్త

పెట్టుబడిదారుల మాటలు నమ్మి సిట్రా రిపోర్టును అడ్డం పెట్టుకొని యీ ప్రభుత్వం కూడా పదేపదే పాత పాటనే పాడుతున్నారు. అదే ఆశ్చర్యకరంగా ఉంది. ఇటువంటి పరిస్థితులలో గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులు వెలిబుచ్చినట్లు కేంద్ర చట్టంలో ఒక అవకాశం ఉన్నపుడు దీనిని కేంద్రప్రభుత్వానికి రిఫర్ చేయండి. దాని బాగోగులు మంచి చెడ్డలు మరల లాభసాటిగా ఉంటుందా లేదా అనేది వారు ఎంక్వయిరి చేసుకుంటారు లాభసాటిగా ఉండదని కేంద్ర ప్రభుత్వంవారు కూడా భావించినపుడు అదే నిర్ణయానికి వస్తే మేము ఏమీ చేయలేము. లేక వారు యీ ఫ్యాక్టరీని పునరుద్ధరనను దలచుకుంటే మన రాష్ట్రానికి పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆ అవకాశాన్ని ఎక్స్‌టెండ్ చేయండి. వారు కూడా చేయకపోతే లిక్విడేషన్ అయిపోతుంది. ఇపుడు కోర్టులో దీనిమీద స్టే ఉందని ప్రభుత్వం అంటున్నపుడు దీనిని శాసనసభలో చర్చించవద్దని కాదు, ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు తీసుకోవద్దని కాదు. ఇక్కడ సబ్ జుడిస్ అనేది అర్థరహితం అవుతుంది. కనుక వెంటనే దీనిని కేంద్రానికి రిఫర్ చేయండి. లేకపోతే ఏమైనా రాజకీయాలు అడ్డం వస్తే దీనిమీద ఒక హౌస్ కమిటీని అన్ని పక్షాలతో కూడుకున్నది వేస్తే దాని మీద, వారు ఒకరు కాదు ముగ్గురు శాస్త్రజ్ఞులను నైపుణ్యముగలవారిని సంప్రదించి సమగ్రమైన ఎంక్వయిరీ చేసి రెండు మూడు మాసాలలో ఒక సమగ్రమైన రిపోర్టు హౌస్ కమిటీవారు పెడితే ఆ రిపోర్టు ఆధారంగా కొత్తగా నిర్ణయం తీసుకోవచ్చును. అంతేకాని సిట్రా రిపోర్టు పట్టుకొని పాత పాట పాడడం వాగ్దానభంగాలు చేయడం యీ రాష్ట్ర ప్రభుత్వానికి పారిశ్రామిక అభివృద్ధిపట్ల ఒక సదుద్దేశం ఉన్నట్లుగా అనిపించుకోవడంలేదు. ఇతర మిత్రులు చెప్పినట్లుగా రాజకీయాలు యితర పట్టింపులు అడ్డం వస్తున్నట్లుగా స్పష్టంగా కనబడుతున్నది. ముఖ్యంగా నేను చెప్పేది ఏమిటంటే యీ సర్‌సిల్క్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రప్రభుత్వానికి రిఫర్ చేయాలి. లేదా ఒక శాసనసభ హౌస్ కమిటీని వేసి టెక్నోక్రాట్ సలహాలు పొందె అవకాశాన్ని కల్పించి రెండుమూడు మాసాలలో రిపోర్టు తీసుకొని ప్రభుత్వ మేనేజిమెంటు ద్వారా యీ ఫ్యాక్టరీని నడిపించాలని మరొకసారి మనవిచేస్తున్నాను. దయచేసి ఆలోచించండి. ఇప్పుడే సమాధానం చెప్పి చేతులు కడుక్కోకుండా అవసరమైతే ముఖ్యమంత్రిగారు వచ్చాక విచారించి నిర్ణయం చేయండి అని మనవిచేస్తున్నాను. 11-00 a.m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నాకు అర్థం కాని విషయం ఒక్కటి ఉంది. మేముకూడా అక్కడికి వెళ్ళి చూసిరావటం జరిగింది. ఆధునిక టెక్నాలజీ తీసికొని అమ్మే అవకాశాలు ఉన్నాయి. రా మెటీరియల్‌కు సంబంధించిన ఇబ్బంది కూడా ఏమీలేదని అక్కడివారు చెప్పారు. నిపుణులుకూడా సలహాలు ఇచ్చారు. అయినా లిక్విడేషన్ తప్ప మరొక మార్గం లేదని ప్రభుత్వం చెపుతున్నది. అక్కడి 8,500 మంది వర్కర్స్, వాళ్లపై ఆధారపడి బ్రతుకుతున్న సుమారు 20 వేల

మందికి అన్యాయం చేస్తున్నారన్న బద్నాంను తెలుగుదేశం ఎందుకు మోస్తుందో అర్థంకావడం లేదు. మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నట్లు వ్యవహరించకండి. మీరు కేంద్రానికి రిఫర్ చేయండి, అక్కడ మేము ప్రయత్నం చేస్తామని జానారెడ్డిగారు చెప్పారు కదా. ఆ తప్పు వాళ్ల మీదనే ఉండనియ్యండి జానారెడ్డిగారు ప్రయత్నం చేసినా జరగలేదని చెప్పడానికి మీకు అవకాశం ఉంటుంది. రాజకీయంగా కూడా మీరు ఆలోచించలేని పరిస్థితి ఎందుకు? అందువల్ల పంతం పట్టును వదలిపెట్టి సిక్ ఇండస్ట్రీ బోర్డుకు రిఫర్ చేయండి. కోర్టు ఏమీ అడ్డం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:— సిక్ ఇండస్ట్రీస్ బోర్డుకు రెఫర్ చేసినా అది లాంగ్ ప్రాసెస్-వాళ్లు రావాలి. వేరిఫై చేయాలి. అందుకు చాలా టైం పడుతుంది. ఇక లయబిలిటీస్ చూస్తే సంవత్సరం. సంవత్సరం పెరిగిపోతున్నాయి. జీతాలు లేక ఎంప్లాయీస్‌కు కూడా ఇబ్బందికరంగా ఉంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే ఇటీవలే అంటే 9–7–87వ తేదీనాడు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌మీట్ అయ్యి దీనిని లిక్విడేట్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

( అంతరాయము )

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—లిక్విడేషన్ గురించి చెపుతున్నారు. కాని మేము ఇచ్చిన ప్రతిపాదనపై మీ మైండ్ అప్లయిచేసి ఏమైనా చేస్తారా ? బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అంటే అంత పెద్దబోర్డా అది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 20 వేల మందికి అన్యాయం చేసారన్న పేరు తెచ్చుకొంటాం కాని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌ను మాత్రం మేము వదలిపెట్టమని అన్నట్టుగా ఉంది.

శ్రీ ఎ. నరేంద్ర :— బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ప్రభుత్వంకంటే సుపీరియర్ బాడీ కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఎవరో పుజెన్ హెడెడ్‌నెస్‌తో ఇచ్చిన వాటిని పట్టుకొని వ్రేలాడడం న్యాయం కాదు. దీనికి ఏమైనా మోక్షం కల్పించండి. అందుకు అవకాశాలు ఉన్నాయి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇక్కడ ఇంకో డౌట్ ఉంది. వర్క్ చేస్తూ ఉండి సిక్ ఇండస్ట్రీ అయితే వాళ్ళు టేకప్ చేస్తారు. ఇది లాకౌట్ అయి రెండు సంవత్సరాలు అయిపోయింది. ఈ ఆక్టు రాకముందే లాకౌట్ చేయడం జరిగింది. ఆక్టు 1987 జనవరిలో వచ్చింది. కాబట్టి దీనిని వారు టేకప్ చేస్తారా లేదా అన్నది కూడా అనుమానాస్పదం. పనిచేస్తుంటే వాళ్ళు తీసుకొనే పాసిబిలిటీ ఉంది. కాని దీనిగురించి క్లియర్ కట్‌గా ఆక్టులో లేదు కాబట్టి ఆ డౌట్ ఉంది

కాబట్టి దానిని కూడా పరిగణనలోకి తీసుకొని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఈ నిర్ణయానికి రావడం జరిగింది. అన్ని విషయాలు వారు క్షుణ్ణంగా పరిశీలించారు.

(అంతరాయము)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మా ప్రతిపాదనను త్రోసివేస్తామని చెప్పమనండి—లెట్ హిమ్ డిక్లెర్. బాగారెడ్డిగారు చేసిన ప్రతిపాదన మాకు అంగీకారయోగ్యంగా లేదు, రాజేశ్వరరావుగారి ప్రతిపాదన మాకు అక్కరలేదని చెప్పమనండి బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చెప్పారు అంటే వాళ్ళు సుప్రీం కోర్టు జడ్జెసా? అది ప్రభుత్వం తరఫున నిర్వహించబడేది కాబట్టి ప్రభుత్వం తరఫున ఒక ప్రకటన చేయండి, ఈ అంసెంబ్లిలో మా ప్రతిపాదనను త్రోసిపార వెయ్యండి.

శ్రీ యం. బాగారెడ్డి :— ఇది ఖురాన్ కాదు, బైబిల్ గాదు, భగవద్గీత కాదు, లేక అమెరికన్ కానిస్టిట్యూషన్ కాదు. దీనిని ఛేంజ్ చేసే అవకాశం ఉంటుంది. మీకు అంగీకారయోగ్యం కాకపోతే ఆ విషయం చెప్పండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— బాగారెడ్డిగారు చెప్పింది కూడా ఎమెండ్ చేసుకొంటున్నాం, కాకపోతే నష్టాలు వస్తున్నాయి కాబట్టి ఏమీ చేయలేకుండా పోతున్నామని చెప్పాను కాని వేరే కాదు.

(అంతరాయము)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—హౌస్ కమిటీని డిమాండ్ చేస్తున్నాను. నష్టాలు లేవు. హౌస్ కమిటీని వేయండి, నష్టాలు లేవు, మేను చూపిస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర:— ఒక సబ్మిషన్. మీకు ఈ ఫైలు మొత్తం ఇస్తాను, మీరు పరిశీలించండి. దీనిలో నష్టాలు లేవు. లేబర్ కమీషనర్ గా వున్న వ్యక్తి ఇచ్చిన 19 పేజీల రిపోర్టు నాదగ్గర ఉంది. ఏ విధంగా అండర్ డీలింగ్స్ చేసి ఈ ఇండస్ట్రీకి నష్టం కల్పించారో ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసర్ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టు ఇది ఆ ఇండస్ట్రీకి వ్యతిరేకంగా కొంత మంది బిర్లా ఏజెంట్స్ అధికారుల రూపంలో మన సెక్రెటేరియట్ లో కూర్చుని ఉన్నారు. ఇది నిర్వివాదమైన విషయం. వాళ్లు మేనేజ్ చేసి, వాళ్ళు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ మీదనే ప్రభుత్వం ఏక్ట్ చేస్తున్నది తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం మూడు సంవత్సరాలనుంచి ఆగింది, ఇప్పుడు సమయం లేదని అంటున్నది, ఇది బోర్డువారు పరిశీలిస్తారో లేదో అనుమానాస్పదంగా ఉంది, అక్కడలో క్లియర్ కట్ గా లేదని అంటున్నారు. అందు వల్ల హౌజ్ కమిటీని వేసి ఒక రెండు, మూడు నెలల టైం ఇచ్చినట్లయితే ఎంక్వయిరీ చేస్తే నష్టాలు వస్తున్నాయా, లాభాలు వస్తున్నాయా తెలుస్తుంది. అది చేయరు. ఇది మేము తీసుకొన్న నిర్ణయం, దానిమీదనే నిలబడతామనే మొండి వాదన కార్మికులకు అన్యాయం జరిగేదిగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :— గవర్నమెంట్‌తో కమిట్‌మెంట్ తీసుకోదలచుకొంటే అలా కాదు, యూ అప్పీల్ టు ది గవర్నమెంట్. ఇటు బిగపడితే, ఇటు బిగపడితే ఎట్లా?

శ్రీ ఎ. నరేంద్ర :— నేను ఏమన్నాను? ప్రభుత్వం ఆ రోజునుంచి మొండి వాదన చేస్తున్నది. అది వాస్తవం కాదా? అది వదలిపెట్టి ఇప్పుడైనా ఆలోచన చేయమంటున్నాం మస్కా కొట్టుకొంటూ తిరగాలా? ఈ విషయాలను బయటపెట్టవలసిన అవసరం ఉంది, లాలూచీపడి బ్రతకాలంటే కష్టం. మీరు అప్పీలు చేయమన్నారు. 8 1/2 సంవత్సరాలనుంచి అప్పీలు చేస్తున్నాం.

శ్రీ యం. ఓంకార్ :—హౌస్ కమిటీ వేయడానికి అభ్యంతరం ఏమిటి? దానికి సూటిగా సమాధానం చెప్పండి?

శ్రీ కె. ముద్దుకృష్ణమనాయుడు :—ఎక్స్‌పర్ట్ కమిటీవారు ఇచ్చిన సలహాను పాటించాం. ఇప్పటికి ఎక్యుములేట్ అయిన లాసెస్ దాదాపు 4 కోట్ల 25 లక్షల రూపాయలు లాసెస్ లేవని గౌరవసభ్యులు చెప్పారు. ఒక గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి ఒక నిర్ణయం తీసుకొని ఈ సమావేశాలు పూర్తయ్యే లోపలే తెలియజేస్తాము. హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వానికి వ్రాయమని బాగారెడ్డిగారు, నరేంద్రగారు చెప్పారు. ఈ అక్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి వ్రాయడానికి వీలవుతుందో లేదో ముఖ్యమంత్రిగారితో కన్సల్ట్ చేసి సమావేశాలు పూర్తి అయ్యే లోపల ఒక నిర్ణయానికి వచ్చి ప్రకటన చేస్తాం.

Sri Ch. Vidyasagar Rao :—They can not taken any decision, when the Chief Minister is not in the House. Better, we listen to Honourable Chief Minister.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—అందువల్ల పోస్టుపోన్ చేయండి.

Mr. Speaker :—By the end of session the Minister is going to report back to the House, as to what decision the Government contemplates to take.

1-10 a.m. శ్రీ ఎ. నరేంద్ర :—వారు అనేదానికి ఏమాత్రం అభ్యంతరం లేదు. కాని ఒకటి పరిశీలించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇంత పెద్ద సభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అసెంబ్లీ అయ్యే లోపల చెప్పుతారని స్పష్టంగా హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారే చెప్పలేకపోయారు; అటువుల మంత్రి ఏమి చెప్పతారు అయ్యా, లాభనష్టాలను కూడా వెరిఫై చేయడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :—ముఖ్యమంత్రిగారు చెప్పలేదండి....

(ఇంటరప్షన్)

ఆ కంపెనీని రీ ఓపెన్ చేయాల్సిన పని లేదు.

మిస్టర్ స్పీకర్ :—రెండు పాయింట్స్ ఉన్నాయి—సెంట్రల్ గవర్నమెంట్ కు రెఫర్ చేయడమా, చేయవద్దా అనే నిర్ణయం తీసుకోవడం, రెండవది—హౌస్ కమిటీని ఏర్పాటు చేయాలా వద్దా? అనేది. నాలుగు రోజుల లోపల మంత్రిగారు ఈ సభకు వివరాలు చెప్తారు కాబట్టి........

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—తమరు చెప్పినట్లుగా సుదీర్ఘ చర్చ తరువాత సుఖాంతం కావడానికి ఆశారేఖ కనిపిస్తున్నది. అయితే, నేను మళ్ళీ ఒకసారి రిపీట్ చేస్తున్నాను. తమరు చెప్పింది—నాలుగు రోజులలోపల అయితే, కేంద్రప్రభుత్వానికి రెఫర్ చేయడమా? లేదా, హౌస్ కమిటీని ఏర్పాటు చేసి పరిశీలించడమా? రెండింటిలో ఏదో ఒకటి తేలాలి? మొత్తం లేకుండా చేసే ప్రమాదం ఉండకూడదు. వీటిలో, ఆల్టర్ నేటివ్ గా ప్రభుత్వం నిర్ణయం చేసి ప్రకటించాలి.

Mr. Speaker :—The Minister has already said, he would get reply in four days; you may wait.

శ్రీ ఎం. నాగారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు రెండు ఆల్టర్ నేటివ్ లలో నుంచి ఏదైనా ఒకటి చెప్పాలి.... అటువంటి ఎస్యూరెన్సు రావాలి కదా?..

Mr. Speaker :—I deem it as if he (the Minister) has given an Assurance.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—అది ఇప్పటికే చాలా రోజుల నుంచి జరుగుతుంది. కాస్త చెప్పండి సార్....

మిస్టర్ స్పీకర్ :—గవర్నమెంటు డిమాండ్సు కావాలి. కాలింగ్ ఎటెన్షన్స్ పోస్టుపోన్ చేసి దాని ప్రకారం చేస్తుంది....

*MR. Speaker* :— The remaining three Calling Attentions are postponed.

## PAPERS LAID ON THE TABLE

Mr. Speaker :—All the Papers are deemed to have been laid on the Table of the House.

1. *Commission of Enquiry Report* :

A copy of the Commission of Inquiry Report on the death of Sri Macherla Anjaiah, while in police custody at Thungathurthi on 6-9-1986 and to the incidents that followed on 6-9-1986 and 7-9-1986 together with the memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commission of Inquiry Act, 1952.

2. *Commission of Enquiry Report :*

A copy of the Commission of Enquiry Report on the death of Sri M. Shekar Reddy son of M. Narayan Reddy, Bondalapally, in police custody at Nagarkurnool Police Station on 10-12-1986 together with the memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of Commission of Enquiry Act, 1952.

3. *A.P. (Agricultural produce & Livestock) Market Rules,* 1969.

A copy of the amendments to the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Rules, 1969 issued in G.O.Ms.No.379 F & A (Agri-IV) Dated 15-7-1987, as required under sub-section (5) of section 33 of the Andhra Pradesh (Agricultural Produce and Livestock Markets Act, 1966.

4. *Commission of Inquiry Report :*

A copy of the Commission of Inquiry Report on the death of two minor girls at Garla Bayyaram, Khammam District on 27-1-1986, together with the memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of the Commission of Inquiry Act, 1952.

5. *Andhra Pradesh State Electricity Board :*

A copy of the Annual Accounts (1984-85) of Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon, as required under sub-section 3 (a) of section 69 of the Electricity (Supply) Act,1948.

*Mr. Speaker* :— Now, the House is adjourned for tea.

The House adjourned at 11-13 a.m.

THE HOUSE RE-ASSEMBLED AT 11-30 A.M.

(Smt. Y. Seetha Devi in the Chair).

## PRESENTATION OF DEMANDS FOR EXCESS GRANTS FOR 1976-77, 77-78 and 1978-79

Minister for Finance (Sri P. Mahendranath) :—Sir, I beg to present the Demands for Excess Grants for the years 1976-77, 1977-78 and 1978-79.

*Chairman* :— Demands for Excess Grants presented.

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH GENERAL SALES TAX (FOURTH AMENDMENT) BILL, 1987.

Minister for Commercial Taxes (Sri K. Kala Venkata Rao) :—

Sir, I beg to move, "that leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987.

*Chairman* : Motion moved.

The Question is :—

That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

### Annual Financial Statement (Budget for 1987-88)

### Demands For Grants

**Civil Supplies Administration, Agriculture-Co-Operation-Forests Animal Husbandry and Dairy Development and Fisheries. (Discussion-Contd).**

**Chairman:—Now, Shri A. Dharma Rao will initiate the discussion.**

శ్రీ ఎ. ధర్మారావు:— అధ్యక్షా, వ్యవసాయ డిమాండ్ కు సంబంధించి, మొత్తం 6 డిమాండ్స్ మన ముందు వున్నాయి. వ్యవసాయం ఈ దేశంలో ప్రధాన జీవనాధారం. 80 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వుంటున్నారనేది నిర్వివాదాంశం. అదే విధంగా రాష్ట్రప్రభుత్వ ఆదాయానికి కూడా వ్యవసాయమే ప్రధాన ఆధారం అనేది మనందరికి తెలుసు. ప్రభుత్వం కూడా అంగీకరిస్తూనే వున్నది. రాష్ట్ర ఆదాయంలో 47 శాతం వ్యవసాయానికి సంబంధించి ఈనాడు ప్రభుత్వానికి వస్తూ వుంది. ఇంత ప్రాధాన్యతగల వస్తువు కావడం వల్ల ఈ వ్యవసాయరంగానికి యివ్వవలసినంత ప్రాధాన్యత, ప్రోత్సాహాలను గత ప్రభుత్వాలు యిస్తూ, చిత్తశుద్ధితో, నిజాయితీతో, ఆసక్తితో పనిచేసి, ఈ దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఎంతో గణనీయంగా గత కొన్ని దశాబ్దాల నుండి అభివృద్ధి చేశాయి. గత కొన్ని దశాబ్దాలుగా చేసినట్టి అభివృద్ధి గర్వించదగిన అభివృద్ధి అని మనవి చేస్తున్నాను. ఇది నా అభిప్రాయమే కాదు. డిమాండ్‌తో పాటుగా వ్యవసాయమంత్రిగారు సప్లయ్ చేసిన నోట్‌లో వారు కూడా ఆ వాస్తవాన్ని ప్రస్తావించారు, అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలను

తెలియజేస్తున్నాను. "You will be happy to learn that our State has made rapid strides in agricultural production during the last few decades." గత కొద్ది దశాబ్దాల నుంచి చాలా గర్వించదగిన, గణనీయమైనటువంటి వేగవంతమైనటువంటి అభివృద్ధిని ఈ రాష్ట్రంలో వ్యవసాయరంగంలో సాధించడం జరిగిందని ప్రభుత్వం చెప్పడం జరిగింది. వాస్తవం చెప్పినందుకు చాలా సంతోషం. ఒకసారి వ్యవసాయ రంగాన్ని మనం పరిశీలించినట్లయితే 1956-57 సంవత్సరంలో ఈ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు 50 లక్షల టన్నులు మాత్రమే వుండగా, 1983-84 సంవత్సరం నాటికి - తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి—ఈ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి 118 లక్షల టనుల స్థాయికి చేరుకుంది. 30 సంవత్సరాల తక్కువ కాలంలోనే రెట్టింపు కంటె ఎక్కువగా వ్యవసాయోత్పత్తులను ఈ రాష్ట్రంలో పెంచుకోగలిగాము. అది గణనీయమైన అభివృద్ధి అనడంలో సందేహం లేదని నా అభిప్రాయం. వాగ్దానాలతోను, మంత్రాలతోను, స్లోగన్సుతోను జరిగిన అభివృద్ధి కాదు అది. దానికి కావలసిన అన్ని చర్యలను తీసుకోబట్టే ఆ అభివృద్ధి జరిగిందనేది నా అభిప్రాయం. ప్రధానంగా భగవంతుడు యిచ్చిన నీరు మనకు లభ్యం అవుతున్నది కాబట్టి ఇరిగేషను ప్రాజెక్టులను గతంలో కంటే ఎక్కువగా పెంపొందించుకొని, వాటి ద్వారా యిరిగేషన్ ఏరియాను పెంపొందించుకొన బట్టి అది ప్రధానంగా సాధ్యమయిందని నేను భావిస్తూ వున్నాను. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందే తుంగభద్ర ప్రాజెక్టు, ఆ తరువాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం, వంశధార, యింకా అనేక మీడియం ప్రాజెక్టులు, మైనర్ యిరిగేషన్ పథకాలు, అలాగే గ్రౌండ్ వాటర్‌ను ఉపయోగించే కార్యక్రమాలు మొదలైనవి చేపట్టడంవలన ఈ అభివృద్ధి సాధ్యం అయిందనేది మనం గమనించాలి. ఇది ఒకనాటితో పోయే అభివృద్ధి కాదు. ఒకనాటికి మాత్రమే ఉపయోగపడేది కాదు. శాశ్వతంగా ఉపయోగపడే అభివృద్ధిని మనం సాధించగలిగాము. వీటన్నిటికి తోడు గ్రౌండు వాటర్ వున్నచోట, డ్రయ్ ఏరియాలలో, నీటిపారుదలకు అవకాశం లేని చోట గ్రౌండ్ వాటర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి గాను మనం ఎలక్ట్రిసిటీ జనరేషన్‌ను మన్నా ఇంప్రూవ్ చేసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు 400 మెగావాట్లు వున్న ఎలక్ట్రిసిటీ జనరేషన ఈనాడు 3,500 మెగావాట్లకు పెంచుకోగలిగాము. ఎలక్ట్రిసిటీని ఎక్కువగా ఉత్పత్తిచేసుకోబట్టే వ్యవసాయానికి చాలినంతగా మనం కరెంట్‌ను యివ్వగలుగుతున్నాము. గ్రౌండ్ వాటర్‌ను కూడా మనం ఉపయోగించుకోగలుగుతున్నాము. మారు మూల గ్రామాలకు కూడా ఎలక్ట్రిసిటీని సప్లయ్ చేసి వ్యవసాయాన్ని వృద్ధి చేసుకోగలిగామని నేను భావిస్తున్నాను. సైన్సు అండ్ టెక్నాలజీ విషయం తీసుకుంటే, వ్యవసాయ రంగంలో, ప్రపంచంలోని ఏ దేశానికి తగ్గిపోకుండా గత 30 సంవత్సరాలుగా టెక్నాలజీని వ్యవసాయంలో బాగా అభివృద్ధి చేయగలిగామని తెలుసుకుంటూ వున్నాము, దానిలో సీడ్ డెవలప్‌మెంట్ ఒకటి. ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్,

ఎగ్రికల్చరల్ యింప్లిమెంట్స్ యాంత్రిక వస్తువులను కూడా మనం ఆధునాతనమైనవి కనిపెట్టడం కోసం మన టెక్నాలజీ డెవలప్ అయిందని చెప్పడానికి సంతోషంగా వుంది. వీటిని సిస్టమేటిక్‌గా డెవలప్ చేయడమే కాకుండా, దీనికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పర్మినెంట్ బేస్ పైన మనం నెలకొల్పుకున్నాము. ప్రక్కటి పెటిగ్ ఫార్మ్‌లో యిన్‌స్టిట్యూషన్స్ అన్నీ డెవలప్ చేసి నడుపుకోగలిగిన పరిస్థితిలో వున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి అన్ని విధాలా వ్యవసాయరంగం తీర్చిదిద్ది వున్నదని చెప్పడంలో సందేహం లేదని నేను భావిస్తున్నాను. అగ్రికల్చరల్ యూనివర్శిటీ ఏర్పాటు చేసుకొన్నాము దానికి అనుబంధమునా కాలేజీలు ఏర్పాటు చేసుకొన్నాము. యూనివర్శిటీలో రీసెర్చి సైడ్ ట్రెయినింగు కూడా ఒకటి ఏర్పాటు చేసుకొన్నాము. అలాగే సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొన్నాము. అలాగే క్రొత్తరకమైన, మేలు రకమైన హైబ్రీడ్ విత్తనాలు కనుగొనడానికి సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొన్నాము, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ క్రొత్తరకమైన పనిముట్లు యాంత్రిక వ్యవసాయానికి అనుకూలముగా అది డెవలప్ చేసుకొన్నాను, ఏనిమల్ హజ్‌బెండరీ–అధునాతనమైన పద్ధతిలో క్రాస్ బ్రీడింగ్, ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ మరి వాటికి జబ్బులు రాకుండా రీసెర్చి కూడా డెవలప్ చేస్తుకొన్నాము. డయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకొన్నాము. వీటికితోడు హార్టికల్చర్, సెరికల్చర్ డెవలప్ చేసుకొన్నామని మనము గర్వముగా చెప్పుకోవచ్చని నేను మనవి చేస్తున్నాను. వీటితోపాటు ఆగ్రో బేస్‌డ్ ఇండస్ట్రీస్ కొద్దోగొప్పో మన రాష్ట్రములో ఏర్పాటు చేసకొన్నాము ఆగ్రో బేస్‌డ్ ఇండస్ట్రీస్‌లో ముఖ్యముగా షుగర్ ఇండస్ట్రీస్ ప్రధానముగా చెప్పుకోవాలి. ఆ తరువాత కాటన్ టెక్స్‌టయిల్స్. కాని మనకు అవసరం అయినంతగా అది డెవలప్ కాలేదని నా అభిప్రాయం. డెవలప్ చేసుకోడానికి స్కోప్ చాలా ఉంది. అవసరం కూడా చాలా ఉందని నేను భావిస్తున్నాను మరి రైతులకు ఇన్ని డెవలప్ చేసినప్పటికి రైతులు మరి ఎంతో కష్టపడి శ్రద్ధతో పండించే విజ్ఞత కలిగిన రైతులు మన రాష్ట్రములో ఉన్నారు. కాని వారికి తగిన మార్కెట్ ఏర్పాట్లలో లోటు కనపడుతూ ఉండడం చేత మార్కెటింగ్ కమిటీలను గత 10, 15 సంవత్సరాల నుంచి ఏర్పాటు చేసకోవడం జరిగింది. మరి ఇన్ని రకాలుగా తీర్చిదిద్దినటువంటి వ్యవసాయ శాఖలో దురదృష్టవశాత్తు గత 3, 4 సంవత్సరాల నుంచి ఒక్క అడుగు ముందుకు వేయక పోగా ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండి మనం తిరోగమనములో పోతున్నాము అని తెలుసుకోవడం చాలా బాధాకరమైన విషయమని నేను మనవి చేస్తున్నాను దీనికి ఇంతకు ముందు వ్యవసాయశాఖా మంత్రిగా ఉన్న రాజగోపాలరెడ్డిగారో, ఇప్పటి వ్యవసాయశాఖా మంత్రి వసంత నాగేశ్వరరావుగారో బాధ్యులని నేను అనడం లేదు. ఆ మినిష్టర్‌గారికయినా, ఈ మినిష్టర్‌గారికయినా వ్యవసాయం పట్ల, వ్యవసాయదారులపట్ల శ్రద్ధ, ఆసక్తి ఉంది, ఉత్సాహవంతులు కూడా. కాని, గవర్నమెంట్ పోలసీలు మాత్రం

తిరోగమన పద్ధతిలో ఉన్నాయని నా దృఢమైన నమ్మకం. దీనికి మనము స్టాటిస్టిక్స్ ఒకసారి కొద్దిగా పరిశీలించినట్లయితే ఎలా తిరోగమనములో ఉన్నామో అర్థమవుతుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తొలి సంవత్సరములో అంటే 1983-84 సంవత్సరములో ఈ రాష్ట్రములో వ్యవసాయోత్పత్తులు 118 లక్షల టన్నులు కాగా, గత మూడు సంవత్సరాలనుంచి వరుసగా అవి తగ్గుదలతో ఉంది తప్ప పెరిగే స్థితికి పోలేదు. వరుసగా 103 లక్షల టన్నులు, 96 లక్షల టన్నులు, 93 లక్షల టన్నులు చూస్తే తిరోగమన స్థితిలో తప్ప పురోగమన స్థితిలో లేదని మనం తెలుసుకోవడం చాలా బాధాకరమైన విషయమని చెప్పి మనవి చేస్తున్నాను. మరి దీనికి ఏవో కరువుకాటకాలు, వరదలు కారణమని చెప్పవచ్చు. కరువు కాటకాలు ఇంత పెద్ద రాష్ట్రములో ఏదో భాగములో, అలాగే వరదలు వస్తూనే ఉంటాయి. కాని వాటిని అన్నిటిని అధిగమించడానికి కావలసినటువంటి శక్తి సామర్థ్యాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మన స్టేట్‌లో ఉన్నది. దానిని సక్రమంగా సద్వినియోగం చేసుకోకపోవడమే ఈ తిరోగమనానికి కారణమని నేను మనవి చేస్తున్నాను. ఒకవైపున పురోగమించవలసిన దశలో తిరోగమనం చేస్తూ ఉండగా, రెండోవైపున ఏదైనా దీనికి అనుగుణ్యంగా రైతులకు వెసులుబాటు కలిగిస్తున్నామా, మేలు కలగిస్తున్నామా అని చూస్తే రైతులకు వెసులుబాటు కలిగించకపోగా మరింత పన్నులు, ఇబ్బందులు, కష్టాలు మాత్రమే ఇటీవల కాలములో ఎక్కువ చేశామని చెప్పక తప్పదు. ఇరిగేషన్ సెస్ గతములో రూ. 60 సింగిల్ క్రాప్‌కి ఉన్న దానిని రు. 120 చేశారు. రూ. 120 ఉన్న డబుల్ క్రాప్‌కి ఎకరానికి రు. 240 చేశారు. ఒకేసారి డబుల్ చేశారు. ఇది చాలదని డ్రెయినేజ్ సెస్ ఎకరానికి రు. 20, రు. 25. ఇవి కాకుండా గతములో 1 శాతం ఉన్న మార్కెట్ సెస్ రెండు శాతం చేశారు అంటే డబుల్ చేసేసారు. మొత్తం మీద గుర్రం గుడ్డిదైనా దానా మాత్రం రెట్టింపు అయింది ఈ మూడు సంవత్సరాలలో. ఒక విధంగా రైతుల బాధలు, ఇబ్బందులు గమనించకుండా టాక్సులు ఒకవైపున, మార్కెట్ లేక మధ్య దళారీలు వేరొకవైపున ఈనాడు ఇటు ప్రభుత్వముతో, అటు దళారీలతో రైతులు నలువుదోపిడికి గురవుతున్నారని చెప్పకతప్పదు. వీటికి తోడు సేల్స్ టాక్స్ ఇంక్రీజ్ చేశారు. ఇన్‌డైరెక్ట్‌గా దాని ఇంపాక్ట్ రైతులమీద తప్ప మరొకరిమీద కాదు. డబుల్ చేసిన ఇరిగేషన్ సెస్ ప్రభుత్వ ఖజానానికి వాడుకోరాదు. దానితో మళ్లీ ఇరిగేషన్ సిస్టమ్‌ను బాగుగ మెయింటెయిన్ చేయడానికి తప్పనిసరిగా మూడోవంతు ఖర్చు పెట్టాలి. ఎకరానికి రూ. 60 వస్తూఉంటే గతములో ఎకరానికి రూ. 20 మెయిన్‌టెనెన్స్‌కు ఆయా డెల్టాలకు రిలీజ్ చేయడం జరిగింది. ఇప్పుడు అది రెట్టింపు అయినా కూడా రూ. 20 అట్లానే తప్ప మెయిన్‌టెనెన్స్ గ్రాంట్ మాత్రం ఒక్క పైసా కూడా పెంచలేదు. దీనిని డబుల్ చేయాలి. అట్లు చేయనందువలన రైతులకు జరగవలసిన వసతులు జరగడంలేదు. కాలువలు సరిగ ఉండవు. నీళ్ళు ఉండవు, ఉన్నా నీరు సకాలములో అందదు. మరి రిపేర్స్ లేక నానా ఇబ్బంది పడుతున్నా టాక్స్ మాత్రం

డబుల్ అయింది. పేటికి అన్నిటికి ఒకటే మందు చెబుతారు. రైతులకు ఎంత కష్టమైనా భరించక తప్పదు. కిలో రెండు రూపాయల చొప్పున బియ్యం ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ఆదుకొంటున్నామని అంటారు. ఇది ఎవరి ఖర్చు మీద అని ఆలోచిస్తే మేము కిలో రెండు రూపాయలకు ఇచ్చే దానికి వ్యతిరేకించడం లేదు. ఈ బరువు భారం రైతుల మీదే. రైతులను దోపిడి చేసి ఈ కిలో రెండు రూపాయల బియ్యం ప్రభుత్వం ఇస్తున్నదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము వారి కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి కాకుండా ఇస్తోంది. — మనం గమనించినట్లయితే కిలో రెండు రూపాయల కోసం కొంత ప్రొక్యూర్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నేచురల్ కలామిటీస్ మీట్ అవడానికి వారు కొంత ప్రొక్యూర్ చేస్తున్నారు. ఆ ప్రొక్యూర్ చేసేది 15 లక్షల టన్నులు అయితే కేంద్ర ప్రభుత్వం అందులో 10 లక్షల టన్నులు మనకు ఇస్తున్నారు. ఇదిగాక 11 లక్షల టన్నులు ఇక్కడ ప్రొక్యూర్ చేస్తున్నారు. పేద వారికి రెండు రూపాయల కిలో బియ్యం ఇస్తున్నారు. మరి మార్కెట్లో బియ్యం ధర రకంగా ఉంది. మీరు ఇచ్చే కిలో రెండు రూపాయల బియ్యం వారికి అవసరమైన బియ్యంలో శివ వంతు లేవు. మరి వారు మిగతా రెండు వంతులు ఓపెన్ మార్కెట్లో కొనుక్కోవాలంటే కిలో రూ. 4 మించి ఉంది గాని అంతకు తక్కువ లేదు. వారి వారికి మీరు కిలో రెండు రూపాయల బియ్యం ఎందరికి ఇస్తున్నారు? జనాభాలో శివ వంతు మందికి మించి ఇవ్వడం లేదు. దీని గురించి గొప్పలు మాత్రం చెప్పుకుంటున్నారు. రైతులకు బస్తా ఒకటికి రూ. 120 మించి రావడం లేదు. అంతకన్నా ఎక్కువ రైతులకు ముట్టచెప్పడంలేదు. పైగా మిల్లు ఆడించే ఖర్చు పట్టించే దానికి తవుడు, చిట్టు ద్వారా వస్తాయి. ప్రభుత్వానికి ఖర్చు దీని వల్ల రూ. 180 కోట్లు అవుతోందని చెపుతున్నారు. బయట కొనుక్కోవాలంటే కిలోకు రు. 4 అవుతున్నాయి. రైతుకు వేటికి మాత్రం రెండు రూపాయల కన్నా ఎక్కువ ముట్టడం లేదు. మన ధాన్యంలో మిగులు రాష్ట్రం యావన్మందికి కిలో రెండు రూ. చొప్పున యిచ్చే పరిస్థితి వుంది. ఈనాడు ఉన్నటువంటి అస్తవ్యస్త పాలసీ వల్ల, ప్రక్క రాష్ట్రాలకు అనుమతి అవకాశం ఇవ్వకపోవడం వల్ల రైస్ మిల్లర్స్ ద్వారానే అవకాశం ఇచ్చి నడిపించడం, ధాన్య బియ్యం వ్యాపారమువలన ఈ రకమైన ప్రభుత్వ అవకతవక విధానాల వల్ల కన్స్యూమర్స్‌కి విపరీతమైన ధరలు, ప్రభుత్వ ఖజానాకు 180 కోట్లు భరించవలసిన అవసరం పండించే రైతులకు నష్టం అవసరం ఏర్పడింది. అటు కేంద్రం ఇచ్చే సబ్సిడీ బియ్యం యిస్తుండగానే యిలా వున్నదని మనము గమనించాలి. ఈ విధానంను ప్రభుత్వం ఆలోచించి సరిదిద్దుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మరి క్రాపింగ్ వేటరన్ చూసినట్లయితే రైతులు కష్టపడి పనిచేసే వారు ఉన్నారు. మరి తెలివితేటలుగా చేసే వారు ఉన్నారు. కాని క్రాపింగ్ వేటరన్ విషయములో ముందుగా అంచనా వేసే శక్తి రైతాంగానికి ఉండదు. ఈ సంవత్సరం ప్రత్తి ధర బాగా ఉంటే వచ్చే సంవత్సరం అందరూ ప్రత్తి వేస్తారు. పసుపు ధర బాగా ఉంటే, పసుపు వేస్తారు. అది మానవ సహజం. దీనికి సిస్టమేటిక్‌గా చేసే

దానికి ఎంత డిమాండ్ ఉంది, దానికి ఎంత సరిపోతుంది అని వేటకన్ పెట్ చేసే,
గైడ్ చేసే పరిస్థితులలో గవర్నమెంట్ లేదు దీనికి గవర్నమెంట్ ప్రత్యేక
శ్రద్ధ వహించాలి అని మనవి చేస్తున్నాను. ఆయిల్ సీడ్స్ కనుక చూసినట్లయితే
మన రాష్ట్రములో వీటిని పెంచడానికి అవకాశం ఎక్కువగా ఉంది. దీని కోసం
ఎంత సబ్సిడీ ఇచ్చినా ప్రభుత్వానికి దండగ లేదు.
11-50 a.m. అటు కేంద్రం కాని ఇటు రాష్ట్రం కాని నామమాత్రంగా సబ్సిడీ ఇచ్చి, ఆయిల్
సీడ్స్‌కి ప్రిఫరెన్స్ ఇవ్వాలని అనడమే కానీ ఇవ్వవలసిన మోతాదులో సబ్సిడీ
ఇచ్చి ఆయిల్ సీడ్స్‌ని అభివృద్ధి చేసే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయంలో
మరింత సబ్సిడీ ఇచ్చి శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఇక పల్సెస్ విషయం
ఆయిల్ సీడ్స్ అంత కాకపోయినా రిక్వయిర్ మెంట్ కంటే తక్కువగా ఉంది.
విదేశాలనుంచి దిగుమతి చేసుకునే ఆస్కారం ఉంది. వాటికి కొంత వినియోగించి,
ఖర్చు చేస్తే రైతాంగానికే కాక ప్రభుత్వానికి కూడా ఉపయోగమే.

ఇక షుగర్ కేన్ విషయం: ఈ నాడు స్టేబుల్ మార్కెట్ దేశం మొత్తం మీద దీనికే ఉన్నట్లు కనిపిస్తున్నది. షుగర్ కేన్ ధర రైతులకు గిట్టుబాటు కాకుండానే ఉంది. ఎందుకు అంటే కేంద్రం మద్దతు ధర తక్కువగా ఉంది అంటారు. మద్దతు ధర అంటే కనీస ధర. కనీస ధర తప్ప అంతకంటే ఎక్కువ ఇవ్వద్దు అని కేంద్ర ప్రభుత్వం అనడం లేదు. అంతకన్నా తక్కువ ఇస్తే ప్రాసిక్యూట్ చేస్తామని, శిక్షిస్తామని అంటున్నారు. తప్పనిసరిగా అంత ఇవ్వాలని తప్ప ఎక్కువ ఇవ్వకూడదని కాదు. హెచ్చుగా ధర ఇవ్వడానికి కావలసిన పరిస్థితులను ఫ్యాక్టరీలకు కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది మన రాష్ట్రంలో 18 కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలున్నాయి. ప్రయివేట్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి. వాటిని పూర్తిగా వినియోగించుకొని, మరి కొన్ని ఫ్యాక్టరీలు అదనంగా తెచ్చుకొనవలసిన అవసరం ఉంది. అందుకు అనుకూలంగా, వసతిగా, వీలుగా ఇది కనిపిస్తుంది కనుక ప్రభుత్వం శ్రద్ధవహించాలని మనవి చేస్తున్నాను. వాస్తవంగా షుగర్ ఇండస్ట్రీస్ వలనే ప్రభుత్వ బ్రతుకుతెరువు ఉందని చెబితే ఆశ్చర్యం కాదు అబ్కారీ మీద వచ్చే డబ్బు షుగర్ ఇండస్ట్రీదే. దాని నుంచి వచ్చే మొలాసిస్ టన్ను రూ. 60 నామమాత్రంగా తీసుకుని, ఈ నాడు రూ. 660 కోట్ల నుంచి 800 కోట్ల వరకూ అబ్కారీ మీద సంపాదించడానికి ప్రభుత్వానికి అవకాశం కలుగుతుంది. కనుక ఈ షుగర్ ఇండస్ట్రీలను అభివృద్ధి చేయడానికి చూడాలని మనవి చేస్తున్నాను. అటువంటి శ్రద్ధ ఆసక్తి కనిపించడం లేదు. కేన్ ఇన్సెంటివ్ ఇస్తామన్నారు. ఇవ్వలేదు. సబ్సిడీ అంటే ఊరికే ఇచ్చినట్లుంది. టన్ను రూ. 2,000 అమ్ముతున్న మొలాసిస్, రూ. 60 కి కంపల్సరీగా తీసుకుంటున్నారు. టన్నుకి రూ. 30 సబ్సిడీ యిస్తామని ఇవ్వడం లేదు. కేన్ డెవలప్ మెంట్ ఇన్సెంటివ్ క్రింద రూ. 15 ఇస్తామన్నారు, అది లేదు. షుగర్ కేన్ రైతులను ఇబ్బంది పెడుతున్నారు. కొంత షుగర్ ఇండస్ట్రీలోను, కొంత కోఆపరేటివ్ డిపార్ట్ మెంట్ లోను, కొంత ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులోను పెట్టి, మొత్తం మీద

షుగరు రైతుల మీద ఎవరికి శ్రద్ధ లేకుండా పోయింది. ఎవరి ఇంటెన్సివ్ సర్వే అయ్యేటు, కాంప్రెహెన్సివ్ స్టెప్ తీసుకోవడం లేదు. జంపెన షుగర్ ఫ్యాక్టరీ విషయం చెప్పాలి దానికి మంచి పొటెన్షియాలిటీ ఉంది. కృష్ణా వెస్టరన్ జిల్లాలో ఈ ఫ్యాక్టరీ వుంది ఈస్టరెన్ జిల్లాలో వుయ్యూరులో ఫ్యాక్టరీ డెల్టాలో చల్లపల్లి, హనుమాన్ జంక్షన్‌ల ఫ్యాక్టరీలు ఉన్నాయి కానీ ఇక్కడ ఒదొకటే వుయ్యూరులో ఫ్యాక్టరీ అంత కాలానికి చక్కని పొటెన్షియాలిటీ ఉంది. మంచి రైతులున్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకుంటే బాగుంటుంది. కాని పార్టీ ప్రయోజనాలకు యీ ఫ్యాక్టరీని వాడుకుంటున్నారని చెప్పక తప్పదు. కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు టైం అయిపోయిన తరువాత ఎన్నికలు జరపాలి. కానీ కారణమేమో కానీ జరపలేదు. కలెక్టరుని ఛైర్మన్‌గా పెట్టారు. 1981 ఎసెంబ్లీ ఎలక్షన్లు వచ్చేసరికి కలెక్టరును తప్పించి పార్టీ వ్యక్తిని ఛైర్మనుగా వేశారు. ఎందుకు వేయాలి? ఆ ఎన్నికలకు రెండు, మూడు నియోజక వర్గాలకు గాను దీనిని పార్టీ ఆఫీసుగా చేసుకున్నారు. దాంతో మూలపడింది. ఒక సంవత్సరం తరువాత మళ్లీ ప్రజల ఎజిటేషన్, రైతుల ఆందోళన వల్ల పార్టీ వ్యక్తిని తప్పించి చివరకు కలెక్టరును ఛైర్మనుగా వేశారు. ఎం.డి. చక్కగా పని చేసేవారు. ఆయన మా పార్టీ వారు కాదు మేము వేయమంటే వేయలేదు. మా ప్రభుత్వం తప్పుకున్న తరువాత ఈ ప్రభుత్వం వేసిన ఎం.డి. ఒక సంవత్సరం కాకుండానే అతడిని మార్చారు. సరే ఫరవాలేదు. ఇంకొకరిని వేయవచ్చును కదా? ఇప్పటికి ఒక సంవత్సరం పైగా ఆ షుగర్ ఫ్యాక్టరీలో ఎం.డి. లేకుండా చేశారు. అంతే కాక ఎక్కడో ఉన్న వ్యక్తిని ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా పనిగట్టుకుని తీసుకొని రావడం ఏమిటి? కరప్షన్ ఎలిగేషన్ మీద మార్చిన వ్యక్తినే తిరిగి అక్కడికే తీసుకొనిరావటం భావ్యమా? మంత్రిగారు ఇందుకు గంభీరంగా చెప్పబోతారు.

వాస్తవంగా ఇది మంత్రిగారికి తెలియకుండా, ముఖ్యమంత్రిగారు ఆర్డర్ వేశారు. ఒక ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏమిటి, సి.ఎం. గారు అక్కడ గల ఎం.డి.ని ట్రాన్స్‌ఫర్ చేసి ఎక్కడో గల ఎ.ఓ.ను తిరిగి తేవటం ఏమిటి, ఎం.డి.గా ఫుల్ ఛార్జి వేయడం, ఒక సంవత్సరం నుంచి ఎం.డి. లేకుండా చేయడం ఏమిటి? ఈ సంవత్సరం నుంచి అతను చేస్తున్న అవినీతి పెచ్చరిల్లినది, కేంద్రప్రభుత్వం కేన్ డెవలప్‌మెంట్ క్రింద రూ. 80 లక్షల, 88 వేలు ఇటీవల మార్చిలో రిలీజ్ చేసింది. ఏ విధంగా దానిని వాడాలో, ఎందుకు ఖర్చు చేయాలో నిర్దేశించి ఉంది. 1000 ఫిల్టర్ పాయింట్స్, బోరింగ్స్ వేయాలని ఉంది. ఏ ఏ గ్రామాలకు, ఏ ఏ రైతులకు ఇవ్వాలనేది అప్లికేషన్స్‌లో పంపడం జరిగింది. ఆ రైతులకి ఆ గ్రామానికి ఇవ్వకుండా ఏవో ఎరువులు కొన్నామని, విత్తనాలకి ఇచ్చామని రూ. 80 లక్షలు అవలీలగా ఏ పని చేస్తే ఎక్కువ మిగులుతుందో, ఎక్కువ కరప్షన్‌కి అవకాశం ఉందో అలాచేశారు చేయాల్సిన పనులు చేయకుండా, శాశ్వత ప్రాతిపదిక మీద కేన్ డెవలప్‌మెంట్‌కి అవసరమైన ఫిల్టర్ పాయింట్స్ వేయకుండా స్వాహా చేశారు. నేను మూడు సార్లు ముఖ్యమంత్రి గారికి సంబంధిత మంత్రిగారికి వ్రాశాను. నేనే కాదు. వేలాది మంది రైతులు ముఖ్యమంత్రిగారికి

విన్నపాలు చేశారు. ఎం.డి.ని వేయమని, ఎం.డి. లకు రాష్ట్రంలో కరువున్నట్లు గత సంవత్సరం నుంచి వేయకుండా కరప్టెడ్, లోయర్ కాడర్, ఇన్‌కాంపిటెంట్ వ్యక్తిని పనిగట్టుకుని తెచ్చి వేశారు అంటే ఆయన వల్ల పార్టీకి కొంత ప్రయోజనం వున్నట్లుంది అర్థం అవుతుంది. మొన్నటి కోఆపరేటివ్ ఎన్నికలలో మళ్లీ ఆ షుగర్ ఫ్యాక్టరీని పార్టీ ఆఫీసుగా చేసినారు. ఇక ఎట్లా రైతులకు నమ్మకం కుదురుతుంది? ఎట్లా సుగర్ ఫ్యాక్టరీలు డెవలప్ అవుతాయి? ప్రభుత్వం అటువంటి సంకుచిత భావంతో, పార్టీ స్వార్థంతో కాక, ఆదాయం వచ్చే షేర్ ఇండస్ట్రీస్‌ని దెబ్బతీయకుండా, అగ్రో ఇండస్ట్రీస్‌ని ప్రోత్సహించడానికి కృషి చేయాలి. అటువంటి తప్పులను స్వార్థప్రయోజనాల కోసం చేస్తున్నారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. చెరకు పండించే రైతులు గురజాల, నంద్యాల జంపెన మొదలైన నాలుగయిదు ఫ్యాక్టరీలకు షేర్ కాపిటల్ కోసం బ్యాంకుల నుంచి డబ్బు అప్పు తీసుకున్నారు. కానీ ఆ తరువాత ఫ్యాక్టరీలు, అనుకున్న ప్రకారం, షెడ్యూల్ ప్రకారం రాకుండా నాలుగయిదు సంవత్సరాలు లేట్ అయింది, దానికి కారణం ప్రభుత్వానికి తెలుసు. మొదట ఇన్‌సెంటివ్స్ డిక్లేర్ చేశారు. ఓపెన్ మార్కెట్‌లో ఫ్రీ ఫ్రం లెవీ టాక్స్ షుగర్ అమ్ముకోవచ్చని, కేంద్రం ఇచ్చినది, డికంట్రోల్ చేయడంతో ఈ ఇన్‌సెంటివ్స్ పోవడంతో, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ అప్పు ఇవ్వకపోవడంతో అనుకున్న సమయానికి ఫ్యాక్టరీ నిర్మాణంకాక నాలుగయిదు సంవత్సరాలు డిలే అయింది. తరువాత కేంద్రంలో తిరిగి ప్రభుత్వం వచ్చిన తరువాత 1980-81 లో జనతా ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ వచ్చిన తరువాత తిరిగి ఇన్‌సెంటివ్స్ డిక్లేర్ చేసిన తర్వాత ఫ్యాక్టరీల నిర్మాణం మొదలైంది. డిలే అయినందువల్ల దాంతో అవకాశం బ్యాంకు నుంచి తీసుకున్న

12-00noon. షేర్ కాపిటల్ డబ్బు ఫ్యాక్టరీలకు వెళ్ళకుండా, రైతులువద్ద చెల్లించే పరిస్థితి వచ్చింది. రూ. 900 అప్పు తీసుకున్న ఒక రైతుకు రూ. 2,700 చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది, ఆయన ప్రయోజనం పొందినది లేదు. ఉపయోగం పొందినది లేదు. 5 సంవత్సరాలు లేట్ అవడానికి ఆయన కారకుడు కాదు. కేంద్ర ప్రభుత్వం కారణం, ఆయన కారణం కాదు. రైతులకు యీ వడ్డీలు మోయలేని భారమయిపోయింది. గతములో స్పీకర్ గారి అధ్యక్షతన ముఖ్యమంత్రిగారి సమక్షములో ఒక సెమినార్ జరిగింది దానిలో తీర్మానం కూడా ఆమోదించారు. రైతులపైన ఈ వడ్డీ భారం తొలగించటానికి ప్రభుత్వమే సబ్‌స్టిట్యూట్ చేయాలని తీర్మానంచేశారు. షుగర్ మినిస్టర్ గారి అధ్యక్షతన ఏర్పడిన ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ ప్రభుత్వానికి ఒక రిపోర్టు యిచ్చింది. లోన్స్‌నుంచి రైతులను విముక్తి చేయాలి. ప్రభుత్వమే సబ్‌స్టిట్యూట్ చేసి బ్యాంకులకు అడ్జస్ట్ చేయడానికి ప్రయత్నం చేయాలి. రైతులపైన ఈ భారాన్ని మోపడానికి వీలులేదని ప్రభుత్వం అప్పుడప్పుడు తీసివేస్తారని వాగ్దానాలు చేసింది. ఈనాటివరకు లోన్స్‌ని రద్దు చేయలేదు. రైతులను బ్యాంక్స్‌వారు హెరాస్ చేస్తున్నారు. ప్రభుత్వం యిప్పుడైనా సీరియస్‌నెస్‌ని గమనించి ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదికను ఆమోదించి,

లోన్స్‌ను చిన్న రైతులకు ఇమ్మన్నా ఇవ్వలేకపోయాం. డ్రాట్ మరియు ఫ్లడ్స్ రావడంవల్ల వరుసగా 3, 4 సంవత్సరాలుగా నష్టం వచ్చింది కాబట్టి మేము ఏమీ చేయలేకపోయామని కుంటిసాకు చెప్పవచ్చు. డ్రాట్ వచ్చినప్పుడు ప్రభుత్వ యాటిట్యూడ్ ఏమిటని చెప్పదల్చుకున్నాను. బిచ్చగాడు బట్ట పరచి కాసులు పరచుకు కూర్చుంటే దానిని చూసేవారు కాసులు వేస్తారు. పట్టి బట్ట పరచుకు కూర్చుంటే కాసులు వేయరు అని వారు రెడ్డిగారు చెప్పినట్లు, డ్రాట్ వచ్చినా, వరదలు వచ్చినా దాని సీరియస్‌నెస్ రాష్ట్రప్రభుత్వం గుర్తించి కేంద్రం మన రిపోర్ట్‌ను విశ్వసించడానికి ముందు మనం కొంత ఖర్చు పెట్టి ఇక్కడున్న సీరియస్‌నెస్‌ని వారి దృష్టికి తీసుకురావాలి. ముందు మనం ఖర్చు పెట్టకుండా కాగితము మీద ముందు 30 కోట్లు కావాలని, తరువాత 600 కోట్లు కావాలని వ్రాస్తూ వుంటే దీని సీరియస్‌నెస్‌ని వారు ఫీల్ కారు. డ్రాట్ వచ్చినపుడు, వరదలు వచ్చినప్పుడు ముందు మనం కంటిన్‌జెన్సీ ఫండ్‌నుంచి తగు మోతాదులో ఖర్చు పెట్టి, అడిగితే దాని సీరియస్‌నెస్ వారు అర్థము చేసుకొంటారు. కాగితము మీద వ్రాయడం, వారు ఇచ్చినంతకు ఖర్చు పెట్టడం పద్ధతి కాదు. రాష్ట్ర ప్రభుత్వం తన కర్తవ్యాన్ని ఎట్లా నిర్వహిస్తున్నదీ ఆలోచిస్తే ఎంత అధ్వాన్నంగా వున్నదీ తెలుస్తుంది. గోదావరి వరదలలో ప్రధానంగా దెబ్బతిన్నది రైతులే. వారికి ఖర్చు పెట్టినది 28 కోట్లు దానిలో పశ్చిమ గోదావరి జిల్లాలోనే 2 కోట్లు ఫ్రాడ్ అయినట్లు పత్రికలలో చూశాము. రైతులకు ఎంత ముట్టినదో చెప్పలేము. మా జిల్లాకు వరద రిలీఫ్ క్రింద గత సంవత్సరం 2 కోట్లు ఇచ్చారు. కేవలం పంటలు దెబ్బతిన్నాయని గమనించి ఇచ్చారు. 25 లక్షలు రైతులకు, 2 కోట్ల 25 లక్షలు రోడ్స్, బిల్డింగ్స్‌కి ఇచ్చారు. అంటే ఇతర ఖర్చులకు వాడుకున్నారు. రైతులకు నామమాత్రంగానే ముట్టింది. రైతులు దెబ్బ తిన్నపుడు వచ్చిన సహాయం రైతులకు అందేటట్లు చూడాలి. కమర్షియల్ క్రాప్స్ ఫ్రూట్స్, వెజిటెబుల్స్, అగ్రో-బేస్ట్ పరిశ్రమలను డెవలప్ చేయడానికి చాలా అవకాశాలున్నాయి. దానిపైన తగినంత రీసెర్చి, కృషి జరగడం లేదు. అగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్‌ని డెవలప్ చేసి ఫ్రూట్స్, వెజిటబుల్స్‌ని విదేశాలకు ఎగుమతి చేయడానికి అవకాశం వుంది. వాటిని ఎగుమతి చేయవలసిన అవసరం వుంది. దానిపైన శ్రద్ధ వహించాలి. సెంట్రల్ గవర్నమెంటు స్పాన్సర్డు స్కీములకు టెక్నాలజీ డెవలప్‌మెంటుకు వారిచ్చే సహాయం వుంది. సెంట్రల్ స్పాన్సర్డు స్కీమ్సు క్రింద గత సంవత్సరం కేంద్రం 997 లక్షలు ఆఫర్ చేస్తే దానిలో 896 లక్షలు మాత్రమే వాడుకున్నాం. మిగతా డబ్బును మనం వాడుకోలేదు. దానివల్ల వారు ఈ సంవత్సరం ఇచ్చే మొత్తము తగ్గించారు. 775 లక్షలు ఇవ్వడం జరిగింది. వీటిని సెంట్రల్ స్పాన్సర్డు స్కీములనడం కంటె నేషనల్ స్కీములనవచ్చునని భావిస్తున్నట్లు వుంది. నేషనల్ స్కీములు అంటే వాటిపైన మన అదుపు ఉండదు. జాతీయ స్కీములవుతాయి. కాబట్టి సెంట్రల్ స్పాన్సర్డు స్కీములు అంటేనే బాగుంటుంది. వాటర్ షెడ్ డెవలప్‌మెంటు, డ్రై ఫార్మింగ్ డెవలప్‌మెంటు మీద ఎక్కువ ఖర్చు పెట్టవలసిన అవసరం వుంది. ఫెర్టిలైజర్సు

విత్తనాలు, పెస్టిసైడ్స్‌లో కల్తీ అనేది రైతులను బాధిస్తున్నది. ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధ చూపిస్తున్నారు. లాబ్స్‌కి కూడ పేస్టు పట్టినట్లు కన్పిస్తోంది. 6 మాసాలైనా వారి నుంచి ఒపీనియన్ రాదు. వస్తే అడల్టరేట్ అయి వస్తుంది. దానిపైన ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. ఇన్స్యూరెన్స్‌కి సంబంధించి చెప్పవలసి

2-20 p. m. వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వ స్టేటానిలో ఎక్కువగా వుంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసి విలేజిని యూనిట్‌గా తీసుకొని క్రాప్ ఫెయిల్యూరా లేక సక్సెసా అనేది నిర్ణయించాలి. మండలం యూనిట్‌గా తీసుకొంటే రైతులకు గిట్టుబాటుగా ఉండదు. విలేజిని యూనిట్‌గా తీసుకొని రైతులకు అప్లయి అయ్యేవిధంగా చూడాలి. వెటర్నరీ సైడ్, ఎగ్రికల్చరల్ సైడ్ బాగా అభివృద్ధి చెందటానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఎక్కువగా వుండే గుంటూరు ప్రాంతంలో మరో ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక, ఎలక్ట్రిసిటీకి సంబంధించి నేషనల్ రూరల్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ నాబాడ్ నుండి డబ్బు సహాయం అందుతున్నది. వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోటానికి ప్రభుత్వం కృషి చేయాలి. ఐ. ఆర్. డి. పి క్రింద వచ్చే మొత్తాన్ని ఎంతవరకు సద్వినియోగం చేసుకుంటున్నామని చూసేడి ఆర్.డి.ఎ. కు ఎలాట్ అవుతున్న ఫండ్స్ చూస్తే While releasing Rs. 270 lakhs, the Government of India stipulated that the next ins'alment would be released only on the submission of the audited statement of expenditure for 84-85 and the estimated expenditure of 1985-86. Since it is not furnished, the Government of India released second and third instalments of Rs. 275 lakhs and Rs. 135.62 lakhs in October 1984 and December 1984 and did not release Rs. 233.98 lakhs for want of receipt of the about particulars from the State Govenment.

శ్రీ వసంత నాగేశ్వరరావు (వ్యవసాయశాఖమంత్రి) :— రూరల్ డెవలప్‌మెంట్ డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడండి. దానికి కూడా నేనే సమాధానం చెబుతాను.

శ్రీ ఎ. ధర్మారావు :— ఈ సంవత్సరానికి సంబంధించినంతవరకూ ఐ. ఆర్. డి. పి నుంచి డి. ఆర్. డి ఎ. క్రింద ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌గా కేంద్ర ప్రభుత్వం 1086 లక్షలు రిలీజ్ చేసింది. దానితో సమానమైన డబ్బును రాష్ట్ర ప్రభుత్వం కూడా రిలీజ్ చేయవలసివుంది.

"Therefore, the Government should accord sanction to release a sum of Rs. 543.464 lakhs to the 22 districts rural development agencies as 50% of the first instalment of the State share during 1987 88. కేంద్ర ప్రభుత్వం తమ ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రూ. 1086 లక్షలు రిలీజ్ చేస్తే దానికి ఈక్వల్ ఎమౌంట్ కలపవలసిన రాష్ట్ర ప్రభుత్వం ముందు సగం మాత్రమే కలిపి మిగిలిన సగం తరువాత కలుపుతాం అని అన్నారు. అక్రా వర్క్స్ డిలే చేస్తున్నారు, ఎగ్జిక్యూట్ కాకుండా చూస్తున్నారు. యాక్సిడెంట్ అయినప్పుడు

అన్ని రకాల వారికీ సెక్యూరిటి వుంది కాని రైతులకూ, రైతు కూలీలకు మాత్రం లేదు. ఇటీవల కేంద్రం 6 వేల రూపాయల లోపు ఆదాయం వున్న వారికి ఇతరత్రా ఇన్‌స్యూరెన్స్‌లు లేకపోతే మూడు వేల రూపాయలు ఇస్తామనే స్కీము ప్రవేశ పెట్టింది. రైతులకు కూడా పొలాలలో పాములు కరచి, ఇతరత్రా కూడా ప్రమాదాలు కలిగి వారు చనిపోతూవుంటారు. డిస్క్రిమినేషన్ లేకుండా వారికి కూడా ఎక్స్‌గ్రేషియాగా పదివేల రూపాయలు ఇప్పించి రైతులకు మేలు చేయాలని మనవి చేస్తున్నాను.

కేంద్రం ధరలు తక్కువ నిర్ణయిస్తుందనే నేరం ఒకటి మోపబడుతున్నది. కేంద్రం సంవత్సరానికి మూడు వేల కోట్ల రూపాయల ఎరువులను సబ్సిడిగా ఇవ్వడం వల్ల మనం సరసమైన ధరలకు సమృద్ధిగా ఎరువులను అందచేయగల్గుతున్నాము. లేకపోతే ఈ ధరలకు ఎరువులు లభ్యం కావు. కోపరేటివ్ లోన్స్‌కు వడ్డీ వేవ్ చేశామని చెప్పారు. ఎన్నికలు అయిన తరువాత వసూలు చేస్తున్నారు. దేవీలాల్ గారి సూత్రం వీరికి నచ్చినట్లు వుంది. వారి మాదిరిగ రైతుల అప్పులను రద్దు చేసి ఒక మేజరు రిలీఫ్ యివ్వండి.

శ్రీ ఎన్. యతిరాజారావు :—మేము మాఫీ చేశాము. చేసిన తరువాత చేయలేదని చెబితే ఎలా ?

శ్రీ ఎ. ధర్మారావు :—వడ్డీ సహకార ఎన్నికల వరకు మాఫీ చేశారు. 190 కోట్లు వసూలు చేస్తున్నారు. 12 కోట్లు ఖర్చు పెడుతున్నారు.

ఇక, మార్కెటింగ్ విషయానికి వస్తే కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మా ప్రభుత్వం వున్నప్పుడు ఏర్పాటు చేసినవే అనుకోండి, వాటి వల్ల రైతులకు ప్రయోజనం లేదు. వాటిని సవరించవలసిన అవసరం వుంది. అవసరం వున్న కమోడిటిని, అవసరం లేని కమోడిటిని కూడా నోటిఫై చేస్తున్నారు. కమోడిటికి ఎంత సేల్ వున్నదో చూసి నోటిఫై చేయాలి. ప్రతి దానికీ మార్కెట్ సెస్ వసూలు చేస్తున్నారు. వ్యవసాయ ధరల కమీషన్‌లో మనకు రిప్రజెంటేషన్ లేదన్నారు. వుంటే మంచిదే కాని ఒక మనిషి లేనంత మాత్రాన జరిగేది ఏమీ లేదు. మార్కెటింగ్‌కు సంబంధించి వున్న రైస్ ఫెడ్, కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ కేవలం కంటి నీరు తుడుపుకు తప్ప మరొక ప్రయోజనంగా వుండటం లేదు. కమిటీలను ఆదుకోటానికి ఎగ్రికల్చరల్ మార్కెటింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే తప్ప లేకపోతే రైతాంగానికి ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను.

ఇక, యానిమల్ హస్బెండరీకి సంబంధించినంతవరకూ కొంతవరకూ అది బాగానే పనిచేస్తున్నది. ఇటీవల అసిస్టెంట్ సర్జన్స్‌ను ఒక జిల్లా నుండి వేరొక జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేయడం మొదలు పెట్టారు. దానికి రెలెటెడ్ ఇంటరెస్టు ఏమి వుంటుందో తెలియదు. కనుక పశువుల డాక్టర్లను వేరే జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేయవలసిన అవసరం లేదు, వారు తెలుగు పశువులకే వైద్యం చేసారమకోవడం తప్ప కనుక

వారిని అనవసరంగా ఇతర జిల్లాలకు పంపి ఇబ్బంది పెట్టటం మంచిది కాదు డెయిరీ డెవలప్‌మెంట్ విషయం చూస్తే ప్రొక్యూర్‌మెంటు ప్రైయిస్‌కె, తిరిగి కన్స్యూమర్‌కు అందించటానికి లీటర్‌కు రెండు రూపాయలు తేడా వుంటున్నది. దానిని తగ్గించటానికి ప్రయత్నం చేయాలి. సివిల్ సప్లయిస్ డిమాండ్ వ్యవసాయ డిమాండుకు నాలుగు రేట్లు ఎక్కువగా వుంది. 180 కోట్లు సబ్సిడి క్రింద ఇస్తున్నారు. బాగానే వుంది, మిగిలిందంతా ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద పోతున్నది, అరకాసు పనికి ముక్కాలు బాడుగ అన్నట్లుగా వుంది, ఎస్టాబ్లిష్‌మెంట్‌కు ఇంత ఖర్చు ఎందుకు అవుతున్నదో పరిశీలించాలి. రైస్‌కు సంబంధించినంతవరకూ రైతుకు గిట్టుబాటు ధర లాభసం లేదు, కన్స్యూమర్ ఎక్కువ ధరకు కొంటున్నాడు, కొద్ది భాగం మాత్రమే రెండు రూపాయలకు కిలో క్రింద ఇస్తున్నారు. ఇంతకంటే ఉపయోగకరంగా చేయాలంటే రైస్ ట్రేడ్‌ను జాతీయం చేసి ప్రభుత్వం టేకోవర్ చేయాలి. ప్రతి మండల లెవెల్‌లో ఫుడ్ కమటీలు అని వేశారు. అక్కడ కూడా చిన్న మనస్తత్వం కన్పిస్తున్నది. పార్టీకి ఒకరిని వేశారు. శాసనసభ్యులు, మండల అధ్యక్షులు వున్నారు, ప్రతిచోట మీవారే ఎక్కువమంది వున్నారు, ఇద్దరు యువకులు, ఒక మహిళ అన్నారు, వారిని కలెక్టరు రికమెండ్ చేస్తారా అంటే అదిలేదు, సరాసరి గండిపేట నుంచి తీసుకువచ్చి
12-20 p.m. వేస్తున్నారు, ఈ రకంగా తమ పార్టీవారిని యింపోజ్ చేసి ఫుడ్ కమిటీస్ పెట్టడం వల్ల ఫలితం లేకుండా పోయింది. వారుకూడా ఒక బెడదగా తయారు అయినారు. సివిల్ సప్లయిస్ వారి బెడద వుంది, డిస్ట్రిబ్యూషన్ చేసేవారి బెడద వుంది, సివిల్ సప్లయిస్‌వారు తీసుకునేది తీసుకుంటున్నారు మా వాటా ఏమైంది అని మూడవ వారుగా వీరు తయారు అయినారు. సివిల్ సప్లయిస్‌కు సంబంధించి చిన్న విషయం వ్రాస్తావిస్తాను. 180 కోట్లు సబ్సిడీకి పోయింది గాక ఎంత వేస్టు అవుతుందో చెబుతాను. Take over of the d'stribution of ric; by Essential Commodities Corporation from the Food Corporotion of India resulted in employement of private partie; on commission basis Now the Departmental supervision in'roduced resulted in unavoidable expenditure of Rs. 160 lakhs for one year. సంవత్సరానికి 160లక్షల రూపాయలు అవసరంగా వేస్టు చేశారని ఆడిటు రిపోర్టులో కనబడుతున్నది. అలాగే

Consequent on the implementation of the scheme, etc. to-day the subsidy is amount to Rs. 232 crores for the implementation of the schemes. The accounts of the two Corporations have not been audited-Essential Commodities Corporation since its inspection-and that instructions of Government on the accounting procedure were awaited, how to maintain accounts-procedre was not laid down by the Government. Therefore, accounts are not properly maintained and audit did not also take place. Such a huge amount is allotted to, this. Department. This is the state of affairs with regard to the Civil Supplies, Madam. With regard to Co-operation

the Minister has been boosting very much that elections have been conducted very fairly. At the very outset, I will place a few documents before the house. In a village where the voters according to the voters' list published during the last Mandal Elections was only 944 voters, the co-operative voters are 1685 in the same segment in the same village. This is the state of affairs కోఆపరేటివ్ లన్ను అనేవి ఫేయిర్‌గా జరుగకపోగా అసలు ఎన్నికలు అంటనే, ప్రజాస్వామ్యం అంటనే నమ్మకం లేకుండా చేశారు. కోఆపరేటివ్ మూవ్‌మెంటును నాశనం చేయడమేగాకుండా ప్రజాస్వామ్యము మీద ప్రజలకు నమ్మకం సన్నగిల్లేట్లు చేశాయి యీ ఎన్నికలు. ఇక ముందు అయినా కేవలము ఏకపక్షంగా నడచుకోకూడదు. ప్రభుత్వానికి ఆదుర్దా వాటిని అన్నింటిని పట్టుకోవాలని కలిగింది - హిరణ్యాక్షుడిలాగా అన్ని పట్టుకోవాలని - అన్ని పట్టుకుంటే న్యాయం జరుగుతుందనుకుంటే పొరపాటు. కాని ఆ వుద్దేశము ప్రభుత్వానికి వచ్చింది. పక్షపాతంగా గాకుండా న్యాయంగా నడుచుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ దృష్టితో గాకుండా ఫేయిర్‌గా రైతులకు అందుబాటులో వుండేట్లు కోఆపరేటివ్స్‌ను వుపయోగించాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఫిషరీస్ చాలా డెవలప్ కావలసిన పొటెన్షియల్ మన ఆంధ్రదేశంలో వుంది 1000 కిలో మీటర్ల సీ కోస్టు మనకు వుంది. గత ప్రభుత్వాలు తగినంత డెవలప్ చేయలేదని నా అభిప్రాయం. ఫుడ్ మెటీరియల్‌కు మన రాష్ట్రములోనే గాకుండా యితర రాష్ట్రాలలో కూడ డిమాండు వుంది. ఫిషరీస్‌ను పెంచడానికి వీలుంది. కాని దానికి కేవలం బడ్జెటులో 16 కోట్లు యిచ్చారు. మెరైన్ ఫిషరీస్, బ్లాకిష్, యిన్‌ల్యాండ్ ఫిషరీస్. యీ మూడు రకాలు డెవలప్ చేయవలసిన అవసరం వుంది. వాటికి అవసరం వుంటే, సెంట్రల్లీ స్పాన్సర్డు స్కీమ్సు ద్వారా వివిధ రకాల నిధులు యిస్తున్నారు. వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకుంటూ మన వాటాను కూడ కరక్టుగా పెడితే ఫిషరీస్ డెవలప్ చేయడానికి వీలుంటుంది. ఫిషరీస్ ద్వారా ఎక్కువ సంపదను పెంచడానికి వీలుంటుంది. దాని మీద ప్రభుత్వం కాన్‌సెంట్రేట్ చేయాలి. కేవలం ఫిషర్‌మెన్ లైవ్లీహుడ్ అనేది కాదు. ఫిషర్‌మెన్‌కే కన్‌ఫైన్ కాకూడదు. అది ఫుడ్ మెటీరియల్, ఆదాయం యిచ్చే మెటీరియల్‌గా పరిగణించి తగిన గ్రాంట్సు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. దానికి ఎన్ సి డి సి. వారు కావలసినంత నిధిని సప్లయి చేయడానికి వుంది. స్టేటు గవర్నమెంటు యిచ్చేది యిస్తే యీ డిపార్టుమెంటు విస్తృతంగా డెవలప్ అవుతుంది.

ఇకపోతే వెల్ ప్రొసెస్డు, వెల్ ఎస్టాబ్లిష్డ్, వెల్ అడ్వాన్స్‌డ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ డిపార్టుమెంటును నడపడానికి యీ ప్రభుత్వం వుంది. అస్తవ్యస్తంగా కార్యక్రమాలు, నిర్ణయాలు తీసుకోవడం వల్ల, పక్షపాతంగా [illegible] వల్ల సరైన ఫలితం లేకుండా రాష్ట్రము అనవసరంగా నష్టానికి గురి కావలసి వుంటుంది. ముఖ్యంగా అగ్రికల్చర్ మినిష్టరు గారు రైతులకష్టాలు చాలా

ఎంతూజ్యాస్టిక్‌గా వున్నారు. వారు ఎంతూజ్యాస్టిక్ కార్యక్రమాలను చేపడుతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :— అధ్యక్షా, నేను ఆరు డిమాండ్ల మీద క్లుప్తంగా మాట్లాడుతాను. ముఖ్యంగా మన రాష్ట్రానికి వచ్చే ఆదాయములో 47 పర్సంటు వ్యవసాయము నుండి వస్తున్నది. మన రాష్ట్రమే కాదు, భారత దేశమే వ్యవసాయ దేశము. నూటికి 80 మంది గ్రామీణ ప్రాంతాలలో వుంటారు. కాని వ్యవసాయములోనే యీ దేశము గతము కంటే యీనాడు ఎన్నడూ లేనంత సంక్షోభములో పడింది. దానిలో భాగంగానే మన రాష్ట్రము కూడ గత మూడు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టికి గురి అయి తీవ్ర సంక్షోభములో వుంది. మంత్రిగారు యీ వర్తమాన సంవత్సరానికి వివిధ పద్దుల క్రింద కేటాయించిన వివరాల్లోకి నేను పోవడం లేదు. ముఖ్యంగా సంక్షోభ పరిస్థితులకు వాతావరణం తోడు అయింది. ధరలకు సంబంధించినంత వరకు, పారిశ్రామిక వస్తువుల ధరలు రైతులకు లభ్యం అయ్యే వాటితో పోల్చుకుంటే రాను రాను ఎంత అధ్వాన్న పరిస్థితికి దిగజారి పోతున్నదో తెలుస్తుంది. ధరల విషయంలో కేంద్రప్రభుత్వము యొక్క విధానము తప్పులతడకతో సంక్షోభములో పడిన విధానముగా వుంది. కాని రాష్ట్ర స్థాయిలో కూడ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడములో విఫలం అవుతున్నది. 1971-72 ప్రారంభ సంవత్సరముగా తీసుకుంటే - 1984-85 వ సంవత్సరానికి, 18 సంవత్సరాలలో వ్యవసాయ ఉత్పత్తులు — నా లెక్కలు కావు — కేంద్ర ప్రభుత్వం యిచ్చినటువంటి సి.ఎ.సి.పి. లెక్కల ప్రకారము — వ్యవసాయ ఉత్పత్తుల ధరలు 288.6 పర్సంటు వుంటే రైతులు కొనుగోలు చేస్తే వస్తువుల ధరలు 324.2 పర్సంటు ఇది సి. ఎ. సి. పి. లెక్కల ప్రకారము. అందువల్ల అది ఒక భాగము. రైతులు ఎంత సంక్షోభములో కూరుకుపోతున్నారనే దానికి ఉదాహరణ. గత రెండు సంవత్సరాలుగా వారికి వచ్చే ధరలు తగ్గి పోయినవి. ధాన్యం ధరలు నిర్ణయం చేసే విషయములో గౌరవ సభ్యులు చెప్పిన దానిని కాంట్రాడిక్ట్ చేయను. కాని కేంద్ర ప్రభుత్వం తన వాటాగా వివిధ రాష్ట్రాల నుండి సేకరిస్తున్నది. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయించే
2-30 p.m. బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. ఆ కమీషనులో ఎవరు ఉన్నారు, ఎవరు చేసారు అని చూస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సభ్యుడికి తప్పకుండా కల్పించవలసిన అవసరం ఉంది. ఈవేళ వ్యవసాయోత్పత్తుల కమిషను నిర్ణయించే ధరలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. వారు చెప్పిన కొన్ని లెక్కలు నేను చెబుతాను. గత 6, 7 సంవత్సరాల క్రితం జరిగిన ఒక సంఘటన ఉదాహరణగా చెబుతాను చదువుకున్న వారు ఎందుకు పనికిరాని నేను చెప్పడం లేదు. వారికి ప్రాక్టికల్ అనుభవం తక్కువ. ఈ పంటలు దెబ్బ తిన్నప్పుడు రెమిషను ఇవ్వడం కోసం ఒక అధికారిని హైదరాబాద్ నుంచి పంపించారు. ఒక రకమైన పంట బాగా పోయింది కాని ముందు పాలు పోసు కున్నది, కోతకు వచ్చింది. ఇంకో రకమైన పంట బాగా పండుతుంది, ఇట్లు

అది ఇంకా పాలు పోసుకోవడం జరుగలేదు. అది పంట పోయింది, ఇది పంట ఎక్కువ వస్తుందని చెబితే అది ఎట్లాగ అవుతుంది, దానిలో పాలు ఉన్నాయి, దీనిలో పాలు లేవు, ఇది పంట పోయింది, పంట బాగా లేదని అన్నారు. ఇది ఆరు మాసాల పంట కనుక ఆలస్యంగా పాలు పోసుకుంటుంది, మంచి పంట పండుతుంది, ఇది ముందుగా వచ్చే పంట, స్వల్ప కాలపు పంట పండుతుంది, పాలు పోసుకోవడమే ప్రామాణికం కాదని చెప్పడం జరిగింది. అటువంటి బాపతు, పుస్తకాలలో చదువుతున్నటువంటి బాపతు, వాస్తవానికి విరుద్ధంగా ఆలోచించే బాపతు ఈ వ్యవసాయోత్పత్తుల మీషనులో ఉన్నారు. వారికి ఎటువంటి అనుభవం లేదు. గత సంవత్సరం మనకు క్వింటాలు ధాన్యం ధర 145 రూ.లు నిర్ణయం చేసారు. ఆందోళన చేయగా 4 రూ.లు పెంచారు. పారిశ్రామిక వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. కేంద్రం ప్రభుత్వం ఎరువుల ధరలు పెంచుతూ వచ్చింది. అట్లాగే పెస్టిసైడ్స్ ధరలు విపరీతంగా పెరిగాయి. క్వింటాలు ధాన్యం ధరలు 165 రూ.లు నిర్ణయం చేయాలని చెబుతూ ఉంటే అది అంతా అరణ్యరోదనం అయింది. కేవలం 4 రూ.లు మాత్రమే పెంచారు. మన రాష్ట్రంలో మిర్చిని వ్యాపార పంటలలో చేర్చలేదు. గత 2 సంవత్సరాలుగా ఇదే శాసనసభలో మిర్చి ధర గురించి మొత్తుకోవడం జరుగుతున్నది. ఆనాడు క్వింటాలు 800 రూ.లకు కొనే దిక్కులేదు. ఈనాడు క్వింటాలు 1600 రూ.లు ఉంది. ఇది వ్యవసాయ శాఖ మంత్రిగారికి తెలుసో, లేదో నాకు తెలియదు. అట్లాగే పొగాకు పరిస్థితి ఉంది. ఇది ప్రభుత్వానికి విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతుంది. కేంద్ర ప్రభుత్వానికి చాలా ఆదాయం వస్తుంది. పుగాకు ఉత్పత్తిలో మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. కాని దాని ధర తక్కువగా ఉంటున్నది. ఆనాడు మార్కెటులో కొనే దిక్కు లేదు, ఈనాడు పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. దీనికి మార్కెట్ ఫెసిలిటీసు ఉన్నాయి కాని ఈ మార్కెటింగు ఫెసిలిటీసు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం—రెండూ వైఫల్యం చెందుతున్నాయని చెప్పడానికి నేను కొన్ని ఉదాహరణలు చెబుతాను. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా—ఇటువంటి సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు మార్కెట్లోకి రావు. ప్రత్తి కొనడానికి, ధాన్యం కొనడడానికి, పొగాకు కొనడానికి మార్కెట్లోకి రావు. వారు నిర్ణయించిన రేటు ప్రకారం కొనడానికి కూడా మార్కెట్లోకి రావు. మన దగ్గర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఉంది. ఈ సివిల్ సప్లయిస్ కార్పొరేషను కూడా మార్కెట్లోకి రాదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ వచ్చి రైతుల నుంచి నాణ్యత లేదని చెప్పి మంచి ప్రత్తిని కూడా కొనకుండా వారు ప్రయివేటు వ్యాపారస్థుల దగ్గర కొంటున్నారు. వ్యవసాయోత్పత్తుల చూపించే సవతితల్లి ప్రేమ ఎంత ఎక్కువగా ఉందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి రైతులకు అందజేసే సహాయంలో భాగంగా ఒక బస్తాకు 10 రూపాయలు సబ్సిడీ.

ఇస్తామని ప్రకటించారు. ఈ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు గోడౌన్సు లేవనే పేరుతో మార్కెట్లోకి రాకుండా తనకు సప్లయి చేయవలసిన బియ్యం కోసం మిల్లర్సు నుంచి కొని వారికి బస్తాకు 10 రూపాయలు చొప్పున ఇస్తున్నారు. 180 కోట్ల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని చెబుతున్నారు ఇది రైతులకు చెందుతుందా, దళారీలకు చెందుతుందా అని అడుగుతున్నాను. గత సంవత్సరం నెల్లూరు జిల్లా అనావృష్టికి గురి అయింది. ఆ తరువాత అతివృష్టి వచ్చింది. అక్కడ ఐ.ఆర్.-8 ధాన్యం పండించారు. ఆ రైతులు ఆ ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొని వెళితే బస్తా 80 రూ. లకు కూడా కొనే దిక్కు లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర 145 రూ. లకు వదలిపెట్టండి. దానిలో కనీస ధర కూడా రాలేదు. అందువల్ల ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం–రెండూ వైఫల్యం చెందుతున్నాయి. తమ ప్రణాళికలలో, తమ బడ్జెటులలో నిధులు కేటాయించి మేము ఆదుకొంటున్నామని చెప్పే విషయాలలో–ప్రధానంగా రైతుకు కావలసిన మార్కెట్ విషయాలలో, రైతు ఉత్పత్తి చేసేటటువంటి పంటలను గిట్టుబాటు ధరలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందుతున్నాయి. అందువల్ల రైతులయొక్క రుణభారం విపరీతంగా పెరిగింది. కోట్లకొలది రుణభారం పెరిగింది. రైతు తిరిగి కోలుకోలేని అధ్వాన్న పరిస్థితికి దిగజార్చింది. ఇందులో ప్రధాన వాటా కేంద్ర ప్రభుత్వానిది అయితే రెండవ వాటా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. 1986-87లో ప్రభుత్వం చెప్పినటువంటి పంటల ఉత్పత్తులు ఎట్లాగ తగ్గాయో దాని వివరాలలోకి నేను పోవడం లేదు వారు చెప్పిన లెక్కల ప్రకారం 6 శాతం పారిశ్రామిక వస్తువుల ధరలు పెరిగితే 0.58 శాతం మాత్రమే రైతులు పండించే వాటికి పెరిగాయి. పప్పుధాన్యాల పరిస్థితి మరీ అధ్వాన్నం. 8 శాతం తగ్గిందని ఇప్పుడు చెబుతున్నారు. రైతుల చేతులనుంచి పోయిన తరువాత కిలో కందిపప్పు 10, 11 రు. లకు పెరిగింది. మార్కెటింగు విషయంలో ఇదే శాసనసభలో మనం చర్చించాము. ఏమి చర్చించాము ? రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడానికి కర్షక పరిషత్‌లను రాష్ట్ర స్థాయినుంచి మండల్ స్థాయివరకు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆనాడు మేము అనేక అనుమానాలు వెలిబుచ్చాము. ఇవి ఆచరణలోకి వస్తాయా, వస్తే ఎలాగ వస్తాయి. దానికి నిధులు ఎట్లాగ వస్తాయని అడిగితే కొన్ని లెక్కలు చెప్పారు. దాని పరిస్థితి ఎట్లాగ ఉంటుందో మరచిపోవడం జరిగింది కాని దానిని గురించి మళ్లీ పట్టించుకునే పరిస్థితి లేదు. దానిని ఏమి చేయబోతున్నారో, వారిని ఆదుకోవడానికి మీరు
12-40 p.m. ఏమి చేయబోతున్నారో ఎక్కడా చెప్పలేదు. వ్యవసాయాభివృద్ధి కోసం మంత్రిగారు కొన్ని సూచనలు చేశారు – మంచి విత్తనాలు, రసాయనిక ఎరువులు, వ్యవసాయానికి అవసరమైన పరపతి సౌకర్యాలు గురించి చెప్పారు – సంతోషం. వీటి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఎలా ఉన్నాయి పరిశీలించినప్పుడు–వ్యవసాయానికి అవసరమైన మంచి విత్తనాలవిషయంలో రాజేంద్రనగర్

లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు మంచి కృషి చేస్తున్నారు, సంతోషించ తగ్గదే. వారి కృషి బాగానే ఉంది. కాని రైతులు ప్రధానంగా ప్రయివేటు వ్యాపారుల మీదనే ఆధారపడుతున్నారు - ఇది వాస్తవం కాదా ? ఎక్కువ మంది ప్రయివేటు వ్యాపారుల మీద ఆధారపడుతున్నాము — వారు మంచి విత్తనాలు సప్లయ్ చేయరు. ఫూల్‌ప్రూఫ్ సీడ్ అన్నారు — వారు అలాంటిది సప్లయ్ చేయరు. ఎరువుల విషయం చాలా అధ్వాన్నంగా ఉంది. కల్తీ సంస్థలు చాలా ఉన్నాయి. గత సంవత్సరం ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం 7890 సేంపిల్స్ పరిశీలిస్తే 162 సేంపిల్స్ కల్తీ అని తేలింది. కేవలం 15 మంది మీద మాత్రమే కేసులు పెట్టారు. ఇది నా లెక్కలు కాదు — ప్రభుత్వం లెక్కలు. సస్యరక్షణకు సంబంధించిన పెస్టిసైడ్స్ లైసెన్సులు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉంది — నలుగురు కలిసి కంపెనీ పెడితే వెంటనే లైసెన్సు దొరుకుతుంది. ఉన్న సిబ్బంది పని విధానం సరిగ్గా లేదు. దొంగ పడ్డ ఆరు నెలలకు అన్నట్లు ఉంది. వ్యవసాయశాఖ సిబ్బంది కుంభకర్ణుడి నిద్రపోతున్నారు. సేంపిల్స్ తీసుకోడానికి గానీ, పరీక్ష చేయడానికి గానీ, కేసులు పెట్టడానికి గానీ వెంటనే చర్యలు తీసుకోవడం లేదు. పెస్టిసైడ్స్ విషయంలో 1986-87 లో 253 సేంపిల్స్ కల్తీ అని తేల్చారు - కేవలం 87 మంది మీద కేసులు బుక్ చేశారు. విత్తనాల విషయంలో ఆ పరిస్థితి ఉంది, ఎరువుల విషయంలో ఆ పరిస్థితి ఉంది. సస్యరక్షణకు వాడే పెస్టిసైడ్స్ విషయంలో కల్తీ అపారంగా ఉంది. మేము ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదు - మంత్రిగారు నా కల్చర్ వ్యవసాయం అన్న వారు — వారు పది రోజులకు ఒకసారి ఇన్స్‌పెక్షన్ చేసి చర్యలు తీసుకుంటే గానీ లాభం లేదు. విత్తనాలకు సంబంధించి ప్రధానంగా మీరు ఇంకా విస్తృతం చేయమని, ఎరువుల విషయంలో జాగ్రత్తలు తీసుకోమని మనవి చేస్తున్నాను. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంది — ఇది మంచి కృషి చేస్తున్నది- దానికి ఎక్కువ నిధులు కేటాయించాలి. హోమ్ సైన్స్ ఫేకల్టీ ప్రారంభం చేశారు అది ఎక్కువ అర్బన్ ఏరియాకు ఉపయోగపడే విధంగా ఉంది తప్ప రూరల్ ప్రాంతానికి ఉపయోగించే విధంగా లేనందున సిలబస్‌ను అందుకు అనుగుణంగా మార్చాలి. మెట్ట ప్రాంతాలలో వాటర్ షెడ్స్ ఏర్పాటు చేశారు — బాగానే ఉంది. వాటర్ రిసర్చ్ విభాగం ఉంది — దానికి 75 శాతం కేంద్రప్రభుత్వం ఇస్తుంది, 25 శాతం రాష్ట్రప్రభుత్వం ఇస్తుంది. కోదాడలో నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఒకటి పెట్టారు. దీనిని పోకుండా చూడమని, యూనివర్శిటీతో సంప్రదించి చేయమని కోరుతున్నాను. హార్టికల్చర్ వ్యవసాయం ఉంది-ఇది విస్తృతం కావాలి. 1986-87 లో రూ. 910 లక్షలు కేటాయిస్తే 1987-88 కి రూ. 217 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇది సరైనది కాదు. మెట్ట ప్రాంతాలలో దీనిని విస్తృతపరచాలని, తెలంగాణాలో 9 జిల్లాలలో కేవలం 5 జిల్లాలలో కాక మిగతా 4 జిల్లాలలో కూడా తీసుకోవాలని, అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. గత సంవత్సరం 12 లక్షల మొక్కలు పెంచాలని అనుకొని 10 లక్షలు ఇచ్చారు-

లక్ష్యం నెరవేర లేదు. ఇది మెట్ట ప్రాంతాలలో ఉపయోగ పడేది కాబట్టి దీని విషయంలో ఆలోచించాలి. ఫిష్ సీడ్ విషయంలో — దీని ప్రోగ్రెస్ సరిగ్గా లేదు. గత సంవత్సరం 80 కోట్లు ఫిష్ సీడ్ ఉత్పత్తి చేయాలనుకుంటే కేవలం 23 కోట్లు మాత్రం ఉత్పత్తి చేశారు. ఈ సంవత్సరం 30 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నారు — ఇది చాలదు — 80 కోట్లు లక్ష్యంగా పెట్టుకోవాలి. దీని ఆదాయం బాగా ఉంటుంది — పల్లెలలో నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుంది. ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీలలో దొంగ సొసైటీలు ఉన్నాయి. అందువల్ల కార్డు సిస్టం పెట్టాలి. కోఆపరేటివ్ లోన్సు విషయంలో మంత్రి ఎన్నో కోట్లు ఇచ్చామన్నారు. 1986 లో ఖరీఫ్‌కు రూ. 190 కోట్లు ఇవ్వాలని నిర్ణయం చేశారు — ఇచ్చింది రూ 110 కోట్లు. రబీకి రూ. 60 కోట్లు ఇవ్వాలని అనుకొన్నారు రూ. 38 కోట్లు మాత్రమే ఇచ్చారు. దీనికి ప్రధాన కారణం దాదాపు రైతులు అందరూ ఋణపడి ఉన్నారు — కోపరేటివ్ రూల్స్ ప్రకారం ఇవ్వడానికి వీలులేదు అన్నారు. మన ప్రాంతంలో మెట్ట మీద ఆధారపడింది ఎక్కువ ఉంది. తరచుగా అతివృష్టికి, అనావృష్టికి గురయ్యే ప్రాంతాలు ఉన్నాయి. వాటికి పంటల భీమా పథకం పెట్టారు. భీమా పథకం విషయంలో కూడా ప్రభుత్వ వైఖరి సరిగ్గా లేదు. 1985–86 లో 1690 లక్షల రూపాయలు షేర్ క్యాపిటల్ కోసం కేటాయిస్తే, 1986–87 లో రూ. 1360 లక్షలు మాత్రం కేటాయించారు. 1987–88 లో 68.09 లక్షల రూపాయలు కేటాయించారు. ఇది సరిగ్గా లేదు. ఈ నష్టాన్ని సరిగ్గా అంచనా కట్టి రైతులకు న్యాయం చేయాలి — ఇప్పటి వైఖరి సరిగ్గా లేదు. వాణిజ్య పంటలలో మిర్చి ప్రధానమైనది — దానిని భీమా పథకంలో ఎందుకు చేర్చలేదు ? ఈ సంవత్సరం ఇచ్చిన 17 వందల మండలాలలో కొన్ని కోట్లు ఇచ్చామని చెప్పారు. నాకు తెలిసినంత వరకు మన రాష్ట్రంలో 220 మండలాలకు ఇచ్చారు — వీటిలో పంట దెబ్బతిన్న వాటికి ఇచ్చారు. కేవలం పశ్చిమ గోదావరి జిల్లాలో దెబ్బతిన్న వాటికి ఇచ్చారు. ఇతర ప్రాంతాలలో పప్పు ధాన్యాలు నష్ట పేమి అంచనా వేశారని అడుగుతున్నాను.

-50 p m ముఖ్యంగా వీనికి సంబంధించి, భూపంటల నష్టాన్ని గుర్తించే పద్ధతి మండల ప్రాతిపదిక సరిగా లేదు. అది గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. లేకపోతే మండలంలో ఒకచోట ఉండి యింకొకచోట లేని పరిస్థితి యేర్పడుతోంది. వర్షపాతం గురించి చెప్పినారు. ఇన్సూరెన్స్ విషయంలో మీరు కాని, కేంద్ర ప్రభుత్వం కాని సవతి తల్లి ప్రేమ ప్రదర్శించవద్దు. ఈ పంటల భీమా పథకానికి సంబంధించి సరియైన ప్రాధాన్యత యివ్వాలి. అందువల్లనే యీ కేటాయింపులు సరిగా లేవు. దీనితోపాటు మీరు యిచ్చేటటువంటి నష్ట పరిహారానికి సంబంధించి మీరు అనుసరించే నియమ నిబంధనలు మార్చవలసిన అవసరము ఉంది. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. ఇక మొత్తం ల్యాండ్ యెంత దెబ్బతిన్నది ఆ లెక్కలోనికి నేను వెళ్ళను. నా అనుభవం చెబుతున్నాను మా ఖమ్మం జిల్లాలో 15,000 హెక్టార్ల పొలం దెబ్బతిన్నది. యిసుక మేటలు వేసినాయి. కేంద్ర ప్రభుత్వం, సహకార సంఘాలు ద్వారా మీరు ఋణాలు యిస్తేనూ వాటూ

యిస్తామన్నారని ప్రభుత్వం చెప్పింది. అయితే యిసుక మేట వేసినవాటికి రూ. 2,000లు నుంచి రూ. 4,000లు దాకా యిస్తామని దానిలో సగం సబ్సిడీ యిస్తామని అన్నారు. మంత్రిగారు యెన్నికోట్లు రూపాయలు యిచ్చినారని అడుగుతున్నాను. మా జిల్లాలో 15,000 హెక్టారులు నష్టపడితే, 600 ఎకరాలకు మాత్రమే, యివ్వడం కారణం యేమిటంటే యీ సొసైటీస్‌కు ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకు కాని ఏ యితర బ్యాంకు కాని డబ్బు యివ్వడానికి ముందుకు రాలేదు. కారణం యిదివరకే అప్పులు ఉన్నాయనే దృష్టితో కొంతమందికి ఎకరం ఒక్కంటికి రూ. 2,000 లు రూ. 3,000లు పెట్టి బాగు చేయించుకుంటే తప్ప బాగు కాని పొలానికి పేరుకు మాత్రం రూ. 200, రూ. 300 లు చొప్పున యిచ్చినారు. ఇప్పటికీ ఆ జిల్లాలో పొలాలు యిసుక మేటలు వేసి ఉన్నాయి. వారు బాగుచేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మీరిచ్చే లెక్కలు సరిగా లేవు. ఇది కాకుండా మీరు అంకెలగారడీ చూపించకుండా వారికి సహాయం చేయడానికి ఆలోచించాలి. ఇక కోఆపరేటివ్స్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యను హర్షిస్తాము. ఈ వడ్డీల రద్దు చేయడం చిన్న, పెద్ద లేకుండా తీసుకున్న చర్యను హర్షిస్తాము కాని పల్లెటూర్లలో వారు అనుకుంటున్నది యేమిటంటే యెవరయితే ప్రభుత్వం దగ్గర అప్పులు చేస్తారో వారే ఎగకొడతారని, యిది వారికే ఉపయోగం వుంటుంది తప్ప సవ్యంగా చెల్లించే వారికి ఉపయోగం లేదని అంటున్నారు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మీరు ఫిబ్రవరి ఆఖరికి అప్పు చెల్లించమని అన్నారు. వారు వానలేదని, తుఫాను వచ్చి యే పంటలేదని గొడవ పెట్టినారు. అయినా యీ అప్పులు పేరుకొనిపోతాయని యింటిలో ఉన్న చెంబు, తపాల, గొడ్డు మున్నగునవి అమ్ముకుని తీర్చుకున్నారు. మా ఖమ్మం జిల్లాలో 90 పర్సెంటు వరకు వసూలు అయిందని చెప్పవచ్చును. కాని వారు తీసుకున్న డబ్బు ఫిబ్రవరి దాటిన తర్వాత జూన్‌లో కడితే వారిని బంగపెట్టి వసూలు చేసినారు. మా జిల్లాలో బెనామీ పేర్లతో కుటుంబంలోని అందరి పేర్లతో రూ. ఒకటిన్నర లక్షలు తీసుకుంటే రూ. 2 లక్షలు వడ్డీ పెరిగితే యిది అటువంటి వారికి లాభం కలిగింది. సన్నకారు రైతుకు లాభం కల్గలేదు. ఇది సరిగా లేదు. కాబట్టి దీనిని మార్చవలసిన అవసరం ఉందని సహకార శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికీ కూడా చెల్లించని వారు కొంతమంది ఉన్నారు. గత 2, 3 సంవత్సరములు యే పంటలు లేక యిబ్బంది పడినవారు ఉన్నారు. మీకు యీ విషయాన్ని గురించి రివ్యూ చేసిన అన్ని జిల్లా పరిషత్తుల రిపోర్టులు మీకు వచ్చి ఉంటాయి. పెద్ద వాన అంతటా కురిసినట్లు రిపోర్టు ఉంది. కాని మా జిల్లాలో విషయం తెలుసాను అక్కడ కేవలం నామ మాత్రంగా చినుకులు పడినాయి. సాగర్ నీరు రావడం లేదు. సాగర్ నీటి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. 510 అడుగులు మాత్రమే ఉంది. శ్రీశైలంనుంచి యిస్తే తప్ప మా జిల్లాకు నీరు రాని పరిస్థితి ఉంది. శ్రీశైలంనుంచి నీరు వస్తేనే కాని యే పంటలు పెట్టే అవకాశం లేదు. ఆలోచించి ఈ అప్పులను వసూలు చేసే నాటికి యీ విషయాన్ని [illegible]

వర్తింపచేయాలి. సన్నకారు రైతుకు యే సంవత్సరం కట్టే వారికి ఆ సంవత్సరం వడ్డీ రద్దుచేయాలి తప్ప లేకపోతే వారికి అన్యాయం అవుతుంది. ఇక యెన్నికలు జరిపించి అందరికీ అప్పులు యివ్వాలని చేసినారు. బాగానే ఉంది. ఈ ఎన్నికలు ఏ విధంగా జరిగినాయి అంటే ఒక ఊరిలో ఉన్నవారు రెండుచోట్ల వోటు వేసినారు. దీనికి పరిశీలన జరగలేదు. సహకార సంఘాలలో కేవలం ఓటు యందు నమ్మకం వున్నవారికి, పరపతి మీద నమ్మకం వున్నవారిని చేర్పించినామని అన్నారు. దానికి నేను చెప్పడం అనవసరం. అన్ని రకాల అవాంఛనీయ శక్తులు అందరూ యిందులో చేరి ఉన్నారు. సరియైన పరిశీలన జరగలేదు. ఇక ముందు అయినా జరగాలని మనవిచేస్తూ ముఖ్యంగా ఈ డిమాండు మీద చెప్పేదేమిటంటే మీరు అర్హులైన వారిని చేర్పించుకోండి, కాని వ్యవసాయ కార్మికులకు భూమి లేదని నిరాకరించే కంటే స్వంత పూచీకత్తుపైన మీరు అప్పులు యిచ్చే విషయాన్ని ఆలోచించాలని కోరుతూ నేను అడిగిన విషయాలకు మంత్రిగారు సమాధానం యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి యాదగిరిరెడ్డి (రామన్నపేట) :— అధ్యక్షా, మనము యీనాడు వ్యవసాయ డిమాండుపైన చర్చలు జరుపుతున్నాము. ఈ సందర్భములో వ్యవసాయమే ప్రధానం అని అనుకుంటున్నప్పుడు దీనికి సమయం మాత్రం చాలా తక్కువగా ఉంటుంది. ఇటువంటి ప్రధానమైన సమస్యకు రెండు రోజులుమాత్రమే కేటాయించడం విచారకరం. ఈ సంవత్సరము మనము రూ. 268 కోట్లు లోటు బడ్జెటులో ఉండి మనము వ్యవసాయం గురించి మాట్లాడుకోవడం జరుగుతోంది. ఇంత లోటు బడ్జెటు ఉండి కూడా రూ. 165 కోట్లు ఆర్. టి. సి., విద్యుచ్ఛక్తి సంబంధిత సంస్థలపైన టేక్సులు పెంచినా మనము యీ లోటు బడ్జెట్‌ను పూడ్చుకుంటూ ఉంటే 1987-88కి రూ. 1740 కోట్లు ఖర్చుచేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వ్యవసాయం, నీరు దీనిని ప్రధానంగా ఎంచుకొని 50 పర్సెంటు ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం ప్రకటించింది. కాని యిది ఆచరణలో మాత్రం అమలు జరగడం లేదు. వ్యవసాయానికి ప్రధానమైన సాధనం భూమి, నీరు. వ్యవసాయానికి ప్రాణప్రదమైనది నీరు. ఈ రెండూ పురస్కరించుకొని వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని రావాలి. ఈనాడు మన రాష్ట్రం కాని కేంద్రం కాని వ్యవసాయాన్ని గుర్తించడంలేదు. మన రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఒక ఆదర్శంగా తీసుకోవాలని వ్యవసాయశాఖా మంత్రిగారిని కోరుతున్నాను. వ్యవసాయ శాఖా మంత్రి గారు రైతు కుటుంబంలో పుట్టి రైతు కష్టనిష్టూరాలు తెలిసిన వారు. రైతుబిడ్డ వ్యవసాయశాఖా మంత్రి కావడం, వారి హయాంలో మన రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఒక ఆదర్శంగా గుర్తించాలని కోరుతూ యీనాడు అనేక పరిశ్రమల అభివృద్ధి కొరకు, పారిశ్రామికాభివృద్ధికారులకు రాష్ట్రప్రభుత్వాలు అనేక మినహాయింపులు యిస్తున్నారు వారికి ఆర్థికంగా, సాంఘికంగా రాజకీయంగా తోడ్పడుతున్నారు. అదే విధంగా యీ వ్యవసాయాన్ని గుర్తించి రైతులకు తోడ్పడాలని కోరుతున్నాను. సాగరు నుంచి నీరు రాకపోవడం వలన నారుమళ్ళు ఎండిపోతున్న వి

ని పన్ను వసూలు చేయడం విధానంలో ఎటువంటి మార్పు లేదు. రైతులు వ్యవసాయ భూములు కలిగి ఉంటారు. అట్లాంటి వ్యవసాయ భూములలో బావులు త్రవ్వించి విద్యుచ్ఛక్తి ద్వారా పంపుసెట్లు ఏర్పరచి ఆ రైతులకు మెట్ట సేద్యములో తోడ్పాటు ఇచ్చే విధంగా భూగర్భ జలాలు పైకి తీసి వారికి అందించినవాడే మన రాష్ట్రములో వ్యవసాయోత్పత్తులు పెరగడానికి అవకాశాలు మెండుగా మెరుగు అవుతాయి. అప్పుడే వ్యవసాయాభివృద్ధికి మంచి అవకాశాలుంటాయి. అటువంటి మార్పులు లేకుండా కేవలం వ్యవసాయం, వ్యవసాయం అని, వ్యవసాయ విప్లవం అని, ఆకుపచ్చని విప్లవం అని, హరిత విప్లవం అని నినాదాలు ఇచ్చినంత మాత్రాన లాభం లేదు. రైతు ఆర్థికంగా బాగుపడాలంటే సామాజిక పరంగా అతనిని అభివృద్ధిలోనికి తీసుకుని రావడానికి ప్రయత్నం చేయాలి. రైతు లేనిదే దేశము లేదు, రైతన్న దేశానికి వెన్నుముక, రాజనాలు పండించే రైతన్న అని మనం పొగిడితే ఏమీ ప్రయోజనం ఉండదు. యిప్పుడు రైతు పరిస్థితి ఏమిటంటే రాజనాలు పండించే రైతన్నకు భోజనానికి సున్న అనే పరిస్థితిలో ఉన్నాడు. కాని రైతును దేశానికి వెన్నుముక అని పొగడుతున్నాము. రైతులు పండించిన పంటలకు ఈనాడు మార్కెట్టులో గిట్టుబాటు ధర లేదు. రైతు ఈనాడు మోనాపలిస్టు కబంధ హస్తాలలో పడి నలిగిపోతున్నాడు. ఆరుగాములు పండించే రైతులకు మార్కెట్ లోకి పంటలు రాగానే ధరలు పడిపోతాయి. రైతు తను పండించే పంటలకు ధరలను నిర్ణయించే స్థితిలో లేడు. పారిశ్రామిక వేత్తలు తాను తయారు చేసిన సూది దగ్గర నుంచి దాని మీద మార్కెట్ ధర నిర్ణయిస్తాడు. ఎన్నో కష్టాలను భరించి, కరువులను, వరదలను తట్టుకుని దేశానికి ఆహారాన్ని అందించే రైతుకు తను పండించే పంటలకు మార్కెట్ ధర నిర్ణయించే హక్కు అధికారం ఈనాడు రైతుకు ఈ సమాజంలో లేదు. ఈ రైతన్నకు అట్లాంటి అవకాశాలు కల్పించాలని మీ ద్వారా శాఖామాత్యులను కోరుతున్నాను. కర్షక పరిషత్తు రైతాంగానికి అవకాశాలు కల్పిస్తుందని అంటున్నారు. బిల్లులో పరిశీలించినట్లయితే అట్లాంటి అవకాశాలు ఎక్కడా రైతులకు కన్పించడం లేదు. వ్యవసాయానికి ఈ సంవత్సరం రూ. 80,75,88,000 లు కేటాయించడం జరిగింది. వివిధ పద్దుల క్రింద చూసినట్లయితే ఈ సంవత్సరానికి పోయిన సంవత్సరానికి చూసినట్లయితే ఈ సంవత్సరము ఎక్కువ కేటాయింపులు జరిగినవి. పంటల పరిరక్షణ గురించి, భూసార పరిరక్షణ గురించి, నీటి పరిరక్షణ గురించి మూడు పద్దులకు 16,44,00,000 రూపాయలు కేటాయించారు. కాని ఇన్ని కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించినా రైతులకు సమయంలో సహాయకారిగా ఉండడం లేదు. ప్రకృతి మన రాష్ట్రములో రైతులకు అనుకూలముగా లేదు. ఏ యేటి కా యేడు ఋతుపవనాలు వ్యతిరేకంగా వస్తున్నాయే తప్ప అవి రైతాంగానికి అనుకూలంగా ఉపయోగపడడం లేదు. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరము చూస్తే రాయలసీమ, తెలంగాణా, కోస్తా ఆంధ్రలోను ఎక్కడ చూసినా పోయిన సంవత్సరము కన్నా ఈ సంవత్సరము వర్షము తక్కువగా పడినది. పోయిన సంవత్సరము మన రాష్ట్రములోని అనేక జిల్లాలలోను కరువు ప్రాంతాలుగా ప్రకటించుకున్నాము. ఈ ఏడాది అయినా వర్షపాతము బాగా ఉంటా అని చూస్తే ఈ సంవత్సరములో

ఈనాటివరకు అంటే జూలై 29 వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం చూస్తే వర్షము పోయిన సంవత్సరము కన్నా తక్కువ పడినది. పోయిన సంవత్సరము 114 మిల్లి మీటర్లు ఉంటే ఈ సంవత్సరము యింతవరకు వర్షపాతము తక్కువ స్థాయిలో పడినది. ఈ సంవత్సరము 1,29,66,000 టన్నుల నూనెగింజలు. ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు పండించడానికి ప్రభుత్వము నిర్ణయించింది. అదే విధంగా చెరకు విషయం చూసుకుంటే 1,20,00 000 టన్నులు 47,57,000 హెక్టార్ల భూమిలో పండించడానికి ఆ విధంగా అధిక దిగుబడి లక్ష్యంగా పెట్టుకున్నాము. భారతదేశములో అన్ని రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఆఖరికి పంజాబుతో పోల్చి చూసినా పంజాబుతో సరిసమానంగా అంతకన్నా మిన్నగా ఆహారధాన్యాలను పండిస్తున్నాము. రైతులు పండిస్తున్న పంటకు కేంద్ర ప్రభుత్వము గిట్టుబాటు దర యివ్వడం లేదు. రైతు ఎంతో శ్రమించి పండించే పంటకు తగిన గిట్టుబాటు ధర రావడంలేదు. రైతు పడిన శ్రమకు తగిన విలువ రావడం లేదు. నూనె గింజలు మనం అనేక రకాలు పండిస్తున్నాము. ఈ నూనె గింజలు పండించే దాంట్లో పప్పు ధాన్యాలు కంటె, ఆముదాలు, వేరుశనగ, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు పువ్వు మొదలగు అనేక నూనె గింజలు రైతాంగం పెద్ద యెత్తున పండిస్తున్నది వేరుశనగ 17 లక్షల హెక్టార్లలో రైతులు పండిస్తున్నారు. రైతు వేరుశనగ విత్తనాలు వేసినప్పుడు ఉన్నటువంటి ధర రూ. 400, 500 లు ఉంటే ఒది పంట చేతికి వచ్చి రైతు మార్కెట్‌కు వేరుశనగ
1-10 p.m. పట్టుకుని వెళ్ళితే 200, 250 రూపాయలు కన్నా ఎక్కువ దొరకడం లేదు. అదే విధంగా ఆముదాలు, నువ్వులు, ప్రొద్దుతిరుగుడు పువ్వు, అనుకూలమైన ధర రాకుండా మధ్యదళారీల చేరడం వలన రైతులు కృషించి పోవడం జరుగుతున్నది. అనావృష్టిని ఎదుర్కొనడానికి ప్రభుత్వము వాటర్ షెడ్స్ నిర్మాణం చేయడానికి 295 షెడ్డులు నిర్మించడం, 2 వేల హెక్టార్లలో ఒక వాటరు షెడ్డు క్రింద 22 వాటర్ షెడ్సు వివిధ పంటల అభివృద్ధికి, సామాజిక అడవుల అభివృద్ధికి గాను మన వ్యవసాయ శాఖ ఒక ప్లాను తయారు చేసింది. కాని ఇది వాస్తవంగా ఆ రకంగా జరుగుచున్నదా అంటే జరగడం లేదు. సామాజిక అడవుల పెంపకంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. చిన్న సన్నకారు రైతులకు ఫల వృక్షాల మొక్కలు, ఇతర రకాల మొక్కలు సప్లయి చేయటానికి ప్రభుత్వము ప్లాన్ వేస్తే, మధ్యదళారీలచేత, అధికారుల దుర్వినియోగం వల్ల, అవి సామాన్య రైతుకు అందకుండా, పెద్ద పెద్ద భూ కామందులకే దక్కుతున్నాయి. సామాన్య రైతులకు సరియైన సౌకర్యాలు ప్రభుత్వము నుండి అందడం లేదు. పద నూరు జిల్లాలలో మొక్కల పంపకము అమలు జరిపితే, ఆచరణలో అందవలసిన వారికి అందడం లేదు. చిన్న సన్నకారు రైతులకు, హరిజన, గిరిజనులకు, ఇతర రైతులకు అడవి ప్రాంతాలలో వున్న వారికి సవ్యంగా సప్లయి కావాలని మనవి చేస్తున్నాను.

మెట్ట ప్రాంతాలలో విత్తనాలు సప్లయి చేయడానికి 46 లక్షల 18 వేల మెట్రిక్ టన్నులు పంపకము చేయడానికి తలపెట్టగా, ఈ సంవత్సరం 55 లక్షల 720 మెట్రిక్ టన్నులు విత్తులు పంపిణీ చేయాలని ప్రభుత్వము నిర్ణయించా

చేసింది గాని ఆ నిర్ణయం అమలు కావడం లేదు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుగా, నూనె గింజలు పప్పు ధాన్యాలు వగయిరా మేలు రకపు విత్తనాలను మెట్ట ప్రాంతాలలో హరిజన, గిరిజన ఇతర రైతులకు సప్లయి చేయటానికి మే నెల మొదలుకొని జూన్ లోపల సప్లయి చేయాలని ప్రభుత్వము నిర్ణయిస్తే, అమలులో ఎలా వుందంటే, ఆగస్టు పూర్తి అయి, సెప్టెంబరు మొదటి వారం వరకు పంపకము చేస్తూనే వున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాకు ఇపుడే ఆర్డరు వచ్చింది, ఈ వాలే పూర్తి చేయాలి, సెప్టెంబరులో పూర్తి చేసి రిపోర్టు పంపాల్సి వుందని అంటున్నారు. అసలు ఈ యంత్రాంగములోనే వారి లోపంవల్ల, ఎరువులు, విత్తనాలు సకాలంలో సప్లయి కావడం లేదు. దానివల్ల రైతాంగం పెద్దగా నష్టపోతున్నది. రోహిణి, మృగశిర మాసాలలో రైతులందరూ భూమిని చదును చేసుకొని గ్రామాలల్లో సిద్ధంగా వుంటారు. ఆ సమయంలో విత్తనాలు సిద్ధంగా వుంచుకోవాలి ప్రకృతి మనకు భిన్నంగా వుంది కాబట్టి, భూమి పదును సరిగ్గా రావడం లేదు. మే-జూన్ మాసాలలో విత్తనాలు సవ్యంగా పంపిణీ జరిగేటట్లు చూడాలని, మధ్యదళారీలను రానీయకుండా చేయాలని సప్లయి సరిగ్గా జరగాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను, లకుల కొలది......

చైర్మన్ :—మీకు 15 నిముషాల టైం యివ్వడం జరిగింది. త్వరగా ముగించండి.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :—విత్తనాల ధృవీకరణ—, రసాయనిక ఎరువులను కృత్రిమ ఎరువులుగా మార్చడం గ్రామప్రాంతాల్లో విత్తనాలు-లోపభూయిష్టంగా సప్లయి చేయబడుచున్నాయి. వీటికి ముఖ్య కారకులు మధ్యదళారీలు. వీరి బెడదను నివారించాలి. వీరు తీవ్ర స్థాయిలో ఎరువులు, విత్తనాల కల్తీ వ్యవహారాలు సాగిస్తున్నారు. మన రాష్ట్రములో అనేక చోట్ల కేంద్రాలు పెట్టారు. అక్కడకు కల్తీ కేసులు వందల సంఖ్యలో వస్తున్నాయి. అధికారాలు దాడులు చేసినప్పుడు, 100-90-40 మంది దొరికినట్లు ఈ డిమాండులో చెప్పినట్లుగా, 90 మంది తప్పుడు ధృవీకరణ లేబుల్ వేసిన నేరస్తులు, రసాయనిక ఎరువులు కల్తీ చేసి అమ్ముతున్న వారు ముగ్గురు, 44 మంది మీద కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేస్తే, కొందరు రద్దు కావడం, కొందరిని నెరస్తులుగా చేయడం విచారకరంగా వుంది. నిన్నగాక మొన్న ప్రశ్నల సమయంలో గుంటూరు పట్టణంలో కృత్రిమ రసాయనిక ఎరువులు ఏ రకంగా అమ్ముతున్నారో ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. అందువల్ల ఇటువంటి విషయాలపైన ప్రభుత్వము శ్రద్ధ వహించి, నేరస్తులను పరిశీలించి సక్రమంగా శిక్షించాలి. కృత్రిమ ఎరువులను, కృత్రిమ పురుగు మందులను, రసాయనిక మందులను సృష్టించే మధ్యదళారులను కేసుల నుండి మినహాయించకుండా, వాళ్ళను కఠినంగా ప్రభుత్వము శిక్షించాలి. అప్పుడే కల్తీని అరికట్టడానికి వీలుంటుంది. సరియైన విధంగా సప్లయి అందరికీ వుండాలి.

వ్యవసాయ పరపతి రుణాలు 776 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం, వివిధ పద్దుల క్రింద కేటాయించారు. సంతోషము. రైతులు రుణ విముక్తులవుతారు. ఇంకా కొంత మంది గౌరవ సభ్యులు చెప్పారు. అపరాధ వడ్డీ పేరుతో నిజంగా సామాన్య రైతుకు అది చెందలేదు. రుణాలు ఇస్తున్నారు, తీసుకొంటున్నారు. బినామీ లోన్సు కొందరు లక్షలకు లక్షలు కాజేస్తున్నారు. అది సహకార సంఘ అధ్యక్షులకే వడ్డీ మాఫీ జరిగినది. కడసారి వచ్చిన ప్రతిఫలం కట్టే సామాన్య రైతుకు వడ్డి మాఫీ జరగలేదు. దీన్ని ప్రభుత్వము ఆలోచించాలి. పాస్మా క్రింద గిరిజనులకు హరిజనులకు, తదితర రైతులకు మినీ కిట్స్ ఇస్తున్నారు. నాణ్యమైన విత్తనాలు మేము కళ్ళారా చూచాము. అవి వేరుశెనగ విత్తనాలు. కల్తీ చేసే మధ్యదళారులలో కొందరు సర్పంచులు కూడా వున్నారు. వీరు గ్రామాల నుండి వచ్చి, పలుకుబడిని ఉపయోగించి, ఒక్కొక్కరు 5-10 సంతకాలు వివిధ రకాలు తీసుకొని మార్కెట్టులో కల్తీసరుకులు అమ్ముకోవడం జరుగుతున్నది మేలు రకం తీసుకొని వాళ్ల కుటుంబాలకు ఉపయోగించుకొని, కల్తీ చేసినవి మార్కెట్టులో అమ్ముతున్నారు. అయితే అందరు సర్పంచులు అలాగే చేస్తున్నారని నేను అనను. కొందరు సర్పంచులు నిజాయితీగా చేస్తున్నారు. మినీ కిట్స్‌పై సరియైన శ్రద్ధ తీసుకోవలెనని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

వరదవల్ల రైతాంగము తీవ్ర నష్టానికి గురయింది. అనేక నదులు వరదలతో ప్రవహించాయి. 1981 నుండి 1986 వరకు 241 సారులు తుపాను మన రాష్ట్రాన్ని నష్టానికి గురి చేసింది. అంటే సంవత్సరానికి రెండు సారులు ఈ వరద తాకిడి మన రాష్ట్రానికి తగిలింది. వంద సంవత్సరాలలో 186 సారులు కోస్తా ఆంధ్ర రాష్ట్రాన్ని నష్టపరచింది. 1986వ సంవత్సరంలో మెట్ట ప్రాంతాలు ఖమ్మం, వరంగల్, అదిలాబాదు, నిజామాబాదు జిల్లాలలో తీవ్రంగా గోదావరి నది వరద వల్ల నష్టము వాటిల్లినది. గోదావరి ఉప నదులు అయిన ఇంద్రావతి, శబరి, ప్రాణహిత, నదులలోని నీరు అరికట్టకపోవడంవల్ల, నీరు పొలాలలోకి ప్రవేశించి ఆ ప్రాంతాలకు నష్టము కలిగించింది. మొత్తం మీద చూస్తే, మన రాష్ట్రములో కొంత ప్రాంతము అనావృష్టిది అయితే మరి కొంత ప్రాంతము వరద తాకిడికి గురయ్యే ప్రాంతమయింది. దీన్ని గమనించాలని కోరుతున్నాను. ఈ జల దిగ్బంధన కార్యక్రమం ఆనకట్టలు విపరీతంగా వేసి వరదను అరికట్టకపోతే మన రాష్ట్రం తీవ్రమైన వరద భీభత్సానికి గురి కావడానికి అవకాశాలు ఉన్నాయి. ఇది వ్యవసాయంలో ప్రధాన భాగంగా తీసుకోవాలని మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారికి మనవి చేస్తూ అదే విధంగా నీరును బాగా సప్లయి చేసి వ్యవసాయ ఉత్పత్తికి తోడ్పడాలని మనవి చేస్తూ మా జిల్లాకి సంబంధించినటువంటి అది దీంట్లో ఉన్నది మనవిచేస్తూ ఉన్నాను మీ ద్వారా మంత్రిగారికి. రాష్ట్రంలో ఈ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం వివిధ వ్యవసాయ రుణాలు ఇస్తున్న కొంత తప్పుడు పద్ధతిలో పంపకం జరుగుతూ ఉన్నాయి. మధ్య దళారీల ద్వారా ప్రభుత్వ యంత్రాంగం లోపము వల్ల తప్పులు జరుగుతూ ఉన్నాయి. అందుకే

మా జిల్లా వరకు వచ్చినపుడు కేంద్రప్రభుత్వం ద్వారా నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి దేవరకొండ, నాంపల్లి, చింతపల్లి తాలూకాలు మొత్తం క్షామపీడిత ప్రాంతంగా కేంద్రప్రభుత్వం గుర్తించి డి. పి. ఎ. పి ప్రోగ్రాము క్రింద అనేక రకాలైనటువంటి భూసార సంరక్షణ, విత్తనాల సప్లయి అనేక వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాల క్రింద విడుదల అయినటువంటి లక్షలాది డబ్బును ఆ తా ఆ దేవరకొండ క్షామ పీడిత ప్రాంతానికి సక్రమంగా సప్లయి చేయకుండా ఆ నిధులు విడుదల కాకుండా మధ్య మధ్యను ఇతర ప్రాంతాలకు తరలించడం అది జిల్లా యంత్రాంగంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో జరుగుతున్నది. మొత్తం రాష్ట్రంలో జిల్లాలో రాయలసీమ కన్న మిన్నగా నల్గొండ జిల్లాలో మహబూబ్‌నగర్ కన్న క్షామపీడిత ప్రాంతంగా దేవరకొండను గుర్తించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రకటించడం జరిగింది. ఆ ప్రాంతాలకు ఆ దేవరకొండ పాత తాలూకాలో ఉన్న 200 గ్రామాలకు పాక్షికమైన విభజనం జరిగినది ఈ 200 గ్రామాలలో నివశిస్తున్న గిరిజనులు ఉన్నారు లంబాడీ తండాలు వందలాది మంది వారు. వాళ్లకు సరి అయిన వ్యవసాయ ఉపకరణాలు వ్యవసాయ భూసంరక్షణ నిధులు, విత్తనాలు ఇవి అన్ని కూడా వారికి సరిఅయిన విధంగా సప్లయి జరగాలని మీ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతూ మీరు ఈ సమయం నాకు ఇచ్చినందుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇది వ్యవసాయానికి సంబంధించినంతవరకు ఈ సమయం సరిపోదు అని మరొకసారి మీతో మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

**Chairman :—** The House is adjourned to meet at 8.30 a. m. to-morrow.

(The House then adjourned at 1-25 p. m. till 8-30 a.m. on Tuesday, the 11th August, 1987)